www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
శుక్రవారం 07 ఫిబ్రవరి 2025
సంపుటి :06 సంచిక : 250 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



## యూజిసి నిబంధనలు దేశ సంస్కృతిపై దాడి

- ఆర్ఎస్ఎస్ భావజాల జొప్పించే ప్రయత్నం
- డిఎంకె ఆందోళనలో రాహుల్ విమర్శలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి6( వెలుతురు):
యూజీసీ ముసాయిదా విద్యాపరమైన చర్య మాత్రమే కాదని, ఇది మన చరిత్ర, సంప్రదాయం,
2 లో..

## రెడ్లపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలు

- షోకాజ్ నోటీసు జారీ చేసిన పిసిసి



2 లో..

# స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా దూసుకెళ్లాలి

- బిసి కులగణన, ఎస్సీ వర్గీకరణలపై ప్రజలకు వివరించాలి
- విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాల్సిందే
- స్థానిక ఎన్నికల్లో ఏకగ్రీవాలపై దృష్టి సారించండి
- సమస్యలు ఉంటే నేరుగా నాతో చెప్పకోండి
- సిఎల్పి భేటీలో ఎమ్మెల్యేలకు సిఎం రేవంత్ దిశానిర్దేశం



హైదరాబాద్,ఫిబ్రవరి6( వెలుతురు):
స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కొత్త, పాత నేతలు సమన్వయంతో సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి దీపాదాస్ మున్షీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల్లో కొత్త పాత నేతలు సమన్వయంతో సాగితేనే స్థానిక సంస్థల్లో పాగా వేయగలమని సూచించారు. కామారెడ్డి డిక్లరేషన్ కు అనుగుణంగా బీసీ కులగణన చేపట్టామని, ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతా చేస్తున్నాయని, వాటిని తిప్పికొట్టేందుకు ఉత్తర తెలంగాణలో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేద్దామని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన ప్రాభవాన్ని నిలబెట్టుకోవాలని, ప్రతీ స్థాయిలో విజయాన్ని సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలకు స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు. అలాగే సమస్యలపై ఎమ్మెల్యేలు నేరుగా తనను కలుసుకోవచ్చని అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ఎంసీహెచ్ఆర్డీలో జరిగిన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం పార్టీ బలోపేతానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం ఎమ్మెల్యేలు పూర్తి స్థాయిలో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో కాంగ్రెస్ బలాన్ని పెంపొందించేందుకు గ్రామీణ ప్రాంతాల్లో అధిక సంఖ్యలో ఏకగ్రీవ విజయం సాధించే బాధ్యత ఎమ్మెల్యేలదేనని స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు నిదర్శనంగా అభివృద్ధి పనులను 2 లో..

## వలసదారులను తిప్పి పంపడం కొత్తేమీకాదు

- ఏళ్లుగా అక్రమ వసలదారులను పంపిచేస్తున్న అమెరికా
- ఇది మన దేశానికే కాదు..అన్ని దేశాలకు వర్తిస్తుంది
- రాజ్యసభలో విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రకటన
- వలసదారులకు బేడీలు వేశారని విపక్ష ఎంపిల ఆందోళన


2 లో..

## విసిల నియామకంలో యూజిసి పెత్తనం సరికాదు



- విద్యార్థుల ప్రయోజనాలకు ఇది విఘాతం
- కేంద్రమంత్రికి కెటిఆర్ వినతి పత్రం అందచేత
- ఎన్‌హెచ్ 365 పొడిగించాలని గడ్కరీకి కెటిఆర్ వినతి

(రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 6:
యూజీసీ నూతన మార్గదర్శకాలపై తమ అభిప్రాయాలను కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు నివేదించినట్లు మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు ఆయన దిల్లీలో మీడియాతో మాట్లాడారు. తమ అభిప్రాయాలను తెలియజేసేందుకు కేంద్ర మంత్రిని కలిసినట్లు చెప్పారు. 2 లో..

## కేంద్ర కేబినెట్ ముందుకు కొత్త ఆదాయచట్టం

- నేటి కేబినేట్ ఆమోదం అనంతరం పార్లమెంట్‌కు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి6( వెలుతురు):
ప్రస్తుత ఆదాయపు పన్ను చట్టం స్థానంలో త్వరలో కొత్త చట్టం రాబోతోంది. దీనికి సంబంధించిన బిల్లును వచ్చే వారం పార్లమెంట్‌లో కేంద్రం ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. పాత చట్టంతో పోలిస్తే ఇందులోని నిబంధనలు అందరికీ అర్థమయ్యేలా ఉండబోతున్నాయని ప్రభుత్వవర్గాలు చెబుతున్నాయి. ఈ బిల్లుపై శుక్రవారం కేబినెట్‌లో చర్చించి ఆమోద ముద్ర వేయనున్నారని సంబంధిత వర్గాలు 2 లో..


## అంబేడ్కర్‌ను ఏనాడూ గౌరవించని కాంగ్రెస్

- ఓట్ల కోసం జైభీమ్ నినాదాలు చేస్తోంది
- అంబేడ్కర్‌ను ఓడించేందుకు అనేక కుట్రలుచేసింది
- రాజ్యసభలో మరోమారు కాంగ్రెస్‌ను దునుమాడిని మోడీ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి6( వెలుతురు):
రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ పట్ల కాంగ్రెస్‌కు ఏనాడూ గౌరవం లేదని 2 లో..

## ఎన్నికల హామీలకు కట్టుబడి ఉన్నాం




- రానున్న రోజుల్లో విద్యుత్ ఛార్జీలు పెరగవద్దు
- సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాలను వేగవంతం చేయాలి
- జనంలోకి వెళ్లే పథకాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల
- మంత్రులకు సిఎం చంద్రబాబు సూచన


అమరావతి,ఫిబ్రవరి6( వెలుతురు):
ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో విద్యుత్ ఛార్జీలు పెరగటానికి వీల్లేదని సీఎం తేల్చి చెప్పారు. సమగ్ర పవర్ మేనేజ్‌మెంట్‌తో రానున్న రోజుల్లో విద్యుత్ ఛార్జీలు వీలైతే తగ్గాలే తప్ప పెరగటానికి వీల్లేదన్నారు. సూర్యఘర్, పీఎం కుసుమ్ 2 లో..

## కష్టాలు వచ్చినప్పుడే ధైర్యంగా ఉండాలి

- కావాలనే వైసీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు
- లిక్కర్ కేసులో మిథున్‌రెడ్డికి ఏం సంబంధం
- విలేకరుల సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్



అమరావతి,ఫిబ్రవరి6( వెలుతురు):
కష్టాలు అందరికీ వస్తాయి, కానీ కష్టాలు తట్టుకుంటేనే ఇంకా రెట్టింపు మంచి రోజులు వస్తాయని ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు. వైసీపీ రాజ్యసభ సభ్యులు పార్టీని వీడటం సహా.. పార్టీ నేతలు, కార్యకర్తలపై నమోదవుతున్న కేసులపైనా కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. తమ పార్టీ నేతలపై చంద్రబాబు 2 లో..



(మొదటి పేజీ తరువాయి..)

## యూజిసి నిబంధనలు దేశ సంస్కృతిపై దాడి

సంస్కృతి, భాషలపై దాడి చేసేందుకు ఆరెస్సెస్ చేస్తున్న ప్రయత్నం అని కాంగ్రెస్ ఎంపి, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఇదే విషయాన్ని తాను కొంతకాలంగా చెబుతున్నానని అన్నారు. ఈ దేశంలో ఒకే చరిత్ర, ఒకే సంప్రదాయం, ఒకే భాష విధించాలనే ఆలోచనతోనే వారు రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని అన్నారు. వివిధ రాష్ట్రాల విద్యా వ్యవస్థపై వారు చేస్తున్న ఈ ప్రయత్నం తమ ఎంజెడాను ముందుకుతీసుకెళ్లేందుకే అని రాహుల్ విమర్శించారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ప్రవేశపెట్టిన నూతన ముసాయిదా నిబంధనలు భాజపాయేతర రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో ముసాయిదాకు వ్యతిరేకంగా డీఎంకే విద్యార్థి విభాగం గురువారం దిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరసనలకు దిగింది. ఈ నిరసనలో డీఎంకే ఎంపీ కనిమొళి కరుణానిధితో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ పాల్గొన్నారు. యూజీసీ ప్రవేశపెట్టిన ముసాయిదాను తాము వ్యతిరేకిస్తున్నట్లు అఖిలేశ్ యాదవ్ తెలిపారు. ఈ నూతన విధానం యూనివర్సిటీలను పారిశ్రామికవేత్తలకు అప్పగించే కుట్రగా ఆయన పేర్కొన్నారు. ఈ విధానానికి తాము ఎప్పటికీ మద్దతు ఇవ్వబోమన్నారు. వర్సిటీలు, కళాశాలల్లో అధ్యాపకులు, బోధనా సిబ్బంది నియామకం, పదోన్నతి కనీస అర్హతలు, ఉన్నత విద్యలో ప్రమాణాల నిర్వహణకు మార్గదర్శకాలు-2025 పేరిట యూజీసీ ఇటీవల ఓ ముసాయిదాను విడుదల చేసింది. అందులోని పలు అంశాలు బాగా వివాదాస్పదమవుతున్నాయి. ఇప్పటివరకు విశ్వవిద్యాలయాల అధిపతులైన ఉపకులపతుల నియామకం రాష్ట్ర ప్రభుత్వ అధికార పరిధిలో ఉంది. నూతన ముసాయిదా ప్రకారం ఆ అధికారం ఛాన్సలర్లుగా ఉన్న గవర్నర్ల చేతుల్లోకి వెళ్తుంది. ఈ మార్పును భాజపాయేతర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా నిరసిస్తున్నాయి. తమిళనాడు, కేరళ వంటివి ఈ ముసాయిదాను వ్యతిరేకిస్తూ చట్టసభల్లో తీర్మానం కూడా చేశాయి.

## రెడ్లపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలు

హైదరాబాద్,ఫిబ్రవరి6( వెలుతురు):

రెడ్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు టీపీసీసీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఇటీవల వరంగల్ లో జరిగిన బిసి సభలో మల్లన్న మాట్లాడుతూ.. రెడ్లపై తీవ్ర పదజాలంతో దూషించారు. దీంతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితోపాటు పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, రెడ్డి సంఘాల నేతలు మల్లన్న ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని.. కాంగ్రెస్ పార్టీ, అతడిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేపై కూడా మల్లన్న ఘాటుగానే విమర్శలు చేశారు. ఈ క్రమంలో పీసీసీ క్రమశిక్షణ కమిటీ తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసులు ఇచ్చింది. వరంగల్ సభలో చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని క్రమశిక్షణ కమిటీ కోరింది. కులగణన నివేదికపై చేసిన వ్యాఖ్యలపై కూడా వివరణ కోరుతూ నోటీసులు జారీ చేసింది. తీన్మార్ మల్లన్న ఇటీవల తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా తన అభిప్రాయాలను పలు సందర్భాల్లో వెల్లడించారు. ప్రభుత్వ కులగణన సర్వేపై పెద్ద ఎత్తున విమర్శలు చేశారు. దీంతో పాటు కాంగ్రెస్ బీసీ ఎమ్మెల్యేలపై కూడా పలు రకాల వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ తాజాగా ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. అలాంటి వ్యాఖ్యలు పార్టీలో విభేదాలు తేవడంతోపాటు ఆందోళనలు కలిగిస్తాయని భావించి నిర్ణయం తీసుకుంది. అంతేకాదు మల్లన్నకు అధికారికంగా నోటీసులు జారీ చేయకముందే కాంగ్రెస్ పార్టీ నోటీసుల గురించి ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఏమైనా మీ సొంతమా, కాంగ్రెస్ పార్టీ బీసీలదంటూ వ్యాఖ్యానించారు. పార్టీ పేరుతో తనను బెదిరించాలని చూస్తే కుదరదని హెచ్చరించారు. ఈ క్రమంలో బీసీలకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని, ఈ అంశంపై ప్రశ్నించని ఎమ్మెల్యేల పని ప్రజలే చూసుకుంటారని మల్లన్న వ్యాఖ్యానించారు. షోకాజ్ నోటీసుల్లో ఆయన పార్టీ నియమాలు పాటించాల్సిన అవసరం ఉందని గుర్తు చేసింది. తన చర్యలు పార్టీకి నష్టం కలిగించకూడదని వివరణ ఇవ్వాలని కోరింది. మల్లన్నకు ఇచ్చిన ఈ నోటీసులు, పార్టీ విధానాల అనుసరణ, వ్యక్తిగత అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్నారు. ప్రభుత్వ కీలక విషయాలను పబ్లిక్‌గా మాట్లాడడం వంటి చర్యలను తప్పుగా ప్రస్తావించింది. ఈ క్రమంలో పార్టీ తక్షణం చర్య తీసుకొని, కార్యాచరణలపై సమీక్షను ప్రారంభించింది. మల్లన్న అయితే, తన అభిప్రాయాలను వ్యక్తం చేయడంలో తప్పు లేదని అంటున్నారు.

# వలసదారులను తిప్పి పంపడం కొత్తేమీకాదు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి6( వెలుతురు):

అమెరికా నుంచి అక్రమ వలసదారుల తరలింపు పక్రియ కొత్తదేమీ కాదని భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. అమెరికాలో ఏళ్ల నుంచి అక్రమ వలసదారుల తరలింపు పక్రియ జరుగుతూనే ఉంది. ఇది ఏ ఒక్క దేశానికి సంబంధించిన విధానం కాదు. అన్నిదేశాల అక్రమ వలసదారులను అమెరికా వెనక్కి పంపిస్తోంది. 2012లో ఈ సంఖ్య 530గా ఉండగా.. 2019లో 2వేలకు పైగా ఉంది. అక్రమ వలసలను అరికట్టేందుకు కఠినంగా వ్యవహరించాలి. తమ దేశస్థులు విదేశాల్లో చట్టవిరుద్ధంగా ఉంటే వారిని స్వదేశాలకు రప్పించడం ఆయా దేశాల బాధ్యత' అని జైశంకర్ వివరించారు. తాజాగా అమెరికా 104 మంది భారతీయులను స్వదేశానికి పంపించడంపై ఈ మేరకు కేంద్రమంత్రి రాజ్యసభలో ప్రకటన చేశారు. వలసదారులకు సంకెళ్లు వేసి పంపిస్తున్నారని విపక్షాలు చేస్తున్న విమర్శలపై స్పందిస్తూ.. డీపోర్టేషన్ సమయంలో వలసదారుల పట్ల దురుసుగా వ్యవహరించకుండా చూసేందుకు అమెరికాతో సంప్రదింపులు చేస్తున్నామన్నారు. అమెరికా నుంచి అక్రమ వలసదారులను స్వదేశాలకు పంపించే పక్రియను ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చూసుకుంటుంది. వలసదారులను ఎయిర్‌క్రాఫ్ట్‌లో తరలించే విధానాన్ని 2012 నుంచి అమలు చేస్తుండగా.. నిబంధనల ప్రకారం వారిని నిర్బంధిస్తారు. టాయిలెట్‌కు వెళ్లే సమయంలో అవసరమైతే వాటిని తొలగిస్తారు. సైనిక ఎయిర్‌క్రాఫ్ట్, చార్టర్డ్ విమానాలకూ ఇది వర్తిస్తుంది. ఇందులో ఎటువంటి మార్పు లేదు. అయితే, మహిళలు, చిన్నారులను నిర్బంధించలేదని ఐసీఈ అధికారులు మాకు సమాచారం ఇచ్చారని ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. ప్రయాణ సమయంలో వారికి అవసరమైన ఆహారం, అత్యవసర వైద్య సదుపాయాలు సమకూర్చినట్లు తెలిపారు. భారతీయులను అమెరికా వెనక్కి పంపించిన విధానాన్ని లేవనెత్తిన విపక్షాలు పార్లమెంటులో నిరసనలు చేపట్టాయి. దీనిపై చర్చ జరపాలని డిమాండ్ చేశాయి. అమెరికా ప్రభుత్వ యంత్రాంగంతో తీసుకుంటున్న దౌత్యచర్యల గురించి వివరించాలని కోరాయి. దీనిపై లోక్‌సభ స్పీకర్ స్పందిస్తూ.. ఈ అంశం విదేశాంగ మంత్రిత్వశాఖకు సంబంధించినదని, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే దృష్టి సారించిందన్నారు. ఇలా ఉభయసభలకు అంతరాయం కలుగుతోన్న క్రమంలోనే రాజ్యసభలో కేంద్ర మంత్రి దీనిపై ప్రకటన చేశారు. దీనికి ముందు జైశంకర్ ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. మరోవైపు, వలసదారుల భద్రత కోసం కేంద్రం కొత్త చట్టం తెచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. భారత్‌కు చెందిన 104 మంది అక్రమ వలసదారులు బుధవారం అమృత్‌సర్‌లో దిగారు. వారిని అమానవీయ పరిస్థితుల్లో తరలించారంటూ విపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రధానితో విదేశాంగ మంత్రి భేటీ అయ్యారు. ఇక ప్రతిపక్ష ఎంపీల నిరసనలతో ఉభయ సభల కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దిగువసభ మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా పడింది. ఈ అంశంపై మంత్రి పార్లమెంట్‌లో ప్రకటన చేయనున్నారు. అలాగే విదేశాల్లో ఉన్న భారత విద్యార్థుల సంక్షేమాన్ని ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని తెలిపారు. ప్రస్తుతం వలసదారులు వెనక్కి రావడంతో కేంద్రం వారి భద్రత కోసం ప్రత్యేక చట్టం తీసుకువచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. విదేశాల్లో ఉపాధి కోసం సురక్షితమైన, క్రమబద్ధమైన వలసలను ప్రోత్సహించేలా ఈ కొత్త చట్టంలో విధివిధానాలు ఉండనున్నట్లు సమాచారం. 'గతంలోనూ భారత వలసదారులను స్వదేశానికి తరలించారు. కానీ ఈవిధంగా మాత్రం జరగలేదని కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ అన్నారు. మన పౌరుల చేతికి బేడీలు వేయడం అవమానకరం' అని థరూర్ విమర్శలు చేశారు. భారత వలసదారులచేతులకు సంకెళ్లు.. కాళ్లకు గొలుసులు వేసి స్వదేశానికి పంపించినట్లు కొన్ని దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. దీంతో ఇదికాస్తా రాజకీయ వివాదానికి దారితీసింది. ఈనేపథ్యంలో కేంద్రం దీనిపై స్పందించింది. ఆ ఫొటోల్లో ఉన్నది భారతీయులు కారని స్పష్టంచేసింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి చెందిన పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ డిపార్ట్‌మెంట్ ఆ ఫొటోలపై నిజ నిర్ధరణ పక్రియ చేపట్టింది. అందులో అవి 'ఫేక్' అని తేలినట్లు పీఐబీ వెల్లడించింది.

# స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా దూసుకెళ్లాలి

(మొదటి పేజీ తరువాయి..)

వేగవంతం చేయాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం, ఆలయాల అభివృద్ధి, వివిధ నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయడం, నిధుల కేటాయింపు కోసం తక్షణమే సంబంధిత మంత్రులను కలవాలని సూచించారు. స్థానిక సంస్థల పదవుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. ఇది పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉండేలా, బీసీ వర్గాలకు న్యాయం జరిగేలా చూడాలని ఎమ్మెల్యేలను ఆదేశించారు. బీసీ నాయకత్వాన్ని ముందుకు తేవడానికి, వారికి అధికారంలో మద్దతుగా నిలిచేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని సీఎం పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల విజయమే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో మరింత దృఢంగా నిలిచేలా చేస్తుందని, అందుకే ప్రతి నియోజకవర్గం స్థాయిలో సమర్థవంతమైన ఎన్నికల ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రజలకు చేరువగా ఉంటూ ప్రభుత్వ పథకాలను గట్టిగా ప్రచారం చేయాలని ఎమ్మెల్యేలకు సూచించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పార్టీ విజయానికి శ్రమించాలని, ముఖ్యంగా గ్రామీణ స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. బీసీ కులగణను శాస్త్రీయంగా చేపట్టామని, దీనిపై ప్రతిపక్షాలు లేనిపోని అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని, ప్రతి ఎమ్మెల్యే నియోజకవర్గాల స్థాయిలోనే కౌంటర్ అటాక్ చేయాలని సూచించారు. అదే విధంగా ఎస్సీ వర్గకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, చెప్పామని, దానిని అమలు చేసి చూపామని అన్నారు. ఎస్సీ వర్గీకరణను వివరించేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని ఈ మేరకు సమావేశంలో నిర్ణయించారని సమాచారం. దీంతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపైనా చర్చ జరిగింది. ఎమ్మెల్యేలు ఏమైనా సమస్యలుంటే తన వద్దకు వచ్చి నేరుగా చెప్పుకోవచ్చని సీఎం చెప్పారు. ప్రభుత్వం అమలు చేసిన పథకాలను, గ్యారెంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలపై ప్రతిపక్షాలు లేని పోని అపోహలు సృష్టిస్తున్నాయని, అదే స్థాయిలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా కౌంటర్ ఇవ్వాలని సూచించినట్టు సమాచారం.

ఇదలావుంటే ఎంసీహెచ్‌ఆర్డీలో జరిగిన సీఎల్పీ సమావేశానికి బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన పదిమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దూరంగా ఉన్నారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకటరావు, గూడెం మహిపాల్ రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాశ్ గౌడ్, సంజయ కుమార్, కృష్ణమోహన్ రెడ్డి, అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి హాజరు కాలేదు. అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేయడం, కేసు సుప్రీంకోర్టులో ఉండటం.. టెక్నికల్ గా ఏ సమస్యా రాకుండా ముందు జాగ్రత్త చర్యలగా వీరు గైర్హాజరైనట్టు సమాచారం.స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దాదాపు ఐదున్నర గంటల పాటు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సీఎల్పీ సమావేశం జరిగింది. మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో జరిగిన సమావేశానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యనేతలు హాజరయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విసిల నియామకంలో యూజిసి పెత్తనం సరికాదు

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్ర వర్సిటీల్లో సెర్చ్ కమిటీల బాధ్యతను గవర్నర్‌కు అప్పగించేలా నిబంధనలు రూపొందించారన్నారు. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసేలా కొత్త మార్గదర్శకాలు తీసుకొచ్చారని పేర్కొన్నారు. 'నూతన నిబంధనల వల్ల ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థులకు నష్టం జరుగుతుంది. గవర్నర్ల ద్వారా వర్సిటీలను కేంద్రం అధీనంలోకి తీసుకోవాలనుకుంటున్నారు. యూజీసీ నిబంధనల అభ్యంతరాలపై 6 పేజీలతో నివేదిక ఇచ్చాం. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిర్ణయం తీసుకోవద్దని విన్నవించాం. మరోవైపు ఎన్‌హెచ్-365బి రహదారిని పొడిగించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కోరామని కేటీఆర్ తెలిపారు. కెటిఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ నేతల బృందం ఢిల్లీలో కేంద్రమంత్రులను కలిసింది. యూజీసీ ముసాయిదా నిబంధనలపై కేంద్రానికి బీఆర్ఎస్ నేతలు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు వినతిపత్రం సమర్పించింది. ఆ తర్వాత 365బీ జాతీయ రహదారిని సూర్యాపేట-సిరిసిల్ల రహదారిని కోరుట్ల వరకు విస్తరించాలంటూ నితిన్ గడ్కరీని కోరింది. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. యూజీసీ నిబంధనల పేరుతో రాష్ట్రాల హక్కులను హరిస్తున్నారని ఆరోపించారు. నూతన నిబంధనలతో విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు. మా అభిప్రాయాలు తెలియజేసేందుకు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసినట్లు తెలిపారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో వీసీల నియామకానికి సంబంధించిన సెర్చ్ కమిటీల బాధ్యతను రాష్ట్ర గవర్నర్ల ద్వారా కేంద్రం నియంత్రించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరూద్ధమన్నారు. సెర్చ్ కమిటీల బాధ్యతలను గవర్నర్‌కు అప్పగించేలా నిబంధనలు రూపొందించారన్నారు. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసేలా వ్యవహరిస్తూ.. కొత్త నిబంధనలు రూపొందించారని.. గవర్నర్ల ద్వారా వర్సిటీలను కేంద్రం తమ ఆధీనంలోకి తీసుకోవాలని అనుకుంటుందని ఆరోపించారు.

నూతన నిబంధనలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. యూజీసీ నిబంధనలపై అభ్యంతరాలను ఆరు పేజీలతో నివేదిక కేంద్రమంత్రికి ఇచ్చినట్లు వివరించారు. నిబంధనలను సవరించాలని మంత్రిని కోరామన్నారు. ఇలా సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిర్ణయం తీసుకోవద్దని చెప్పామన్నారు. అలాగే, జాతీయ రహదారి 365బీని పొడిగించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కోరామన్నారు. ఇక పార్టీ పిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు పడాల్సిందేనన్నారు. అనర్హత వేటు పిటిషన్లపై న్యాయవాదులతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు.


# అంబేడ్కర్‌ను ఏనాడూ గౌరవించని కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి..)

ప్రధాని మోడీ అన్నారు. ఓట్ల రాజకీయంకోసం ఇప్పుడు ఆయన పేరును వాడుకుంటోందని మండిపడ్డారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని మారోసారి టార్గెట్ చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పినదంతా.. కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించేదని అన్నారు.. బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ దుర్వినియోగం చేసిందని ఆరోపించారు, సామాజిక సంస్కర్త పట్ల ఆ పార్టీ దారుణంగా ప్రవర్తించిందన్నారు.. అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఎప్పుడూ గౌరవించలేదు.. అంబేద్కర్‌ను ఓడించేందుకు కుట్రలు చేసిందని విమర్శించారు.. కానీ, ఇప్పుడు ఓట్ల కోసం జై భీమ్ నినాదాలు చేస్తోంది.. కాంగ్రెస్ రంగులు మార్చే పార్టీ అని దుయ్యబట్టారు.. ఎస్సీ, ఎస్టీల ఆర్థిక వెనుకబాటు తనాన్ని అంబేద్కర్ తొలగించాలని అన్నారు.. కానీ, కాంగ్రెస్ ఆ పని చేయలేకపోయిందన్నారు.. కాంగ్రెస్ బీఆర్ అంబేద్కర్‌తో దారుణంగా వ్యవహరించింది? వారు ఆయనను వ్యతిరేకించారు.. బాబాసాహెబ్ చెప్పినదంతా కాంగ్రెస్‌ను వ్యతిరేకించేది అని ప్రధాని మోడీ అన్నారు. ప్రతిదానికీ డాక్యుమెంట్స్ ఎవిడెన్స్ ఉన్నాయి.. వాటిని ధృవీకరించవచ్చున్న ఆయన.. ఎన్నికల్లో బాబాసాహెబ్ ఓడిపోయేలా కాంగ్రెస్ ఎటువంటి రాయిని వదిలిపెట్టలేదన్నారు.. ఎందుకంటే వారు ఆయనను సహించలేక పోయారు. భారతరత్నకు ఆయన అర్హుడని భావించలేదు అంటూ ఫైర్ అయ్యారు.. సబ్ కా సాత్ కాంగ్రెస్‌కు సాధ్యం కాదు అని స్పష్టం చేశారు.. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనేది కాంగ్రెస్ పార్టీకి అర్థం కాని విషయం అని పేర్కొన్నారు.. కాంగ్రెస్ విషయానికొస్తే? వారు సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ ఆశించడం పెద్ద తప్పు? అది వారి ఆలోచనలకు అతీతమైనది.. వారి రోడ్ మ్యాప్ కు కూడా సరిపోదు.. ఎందుకంటే అది ఒక పెద్ద పార్టీ.. ఒక రాజవంశానికి అంకితం చేయబడింది కాబట్టి.. వారికి సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ సాధ్యం కాదు అని విమర్శించారు..మేం స్కిల్ డెవలప్‌మెంట్‌తో వెనుకబడి వర్గాల జీవితాలను మెరుగుపరిచే ప్రయత్నం చేస్తున్నాం.. విశ్వకర్మ యోజనతో చేతివృత్తులవారి అభివృద్ధికి చర్యలు తీసుకున్నాం అన్నారు మోడీ.. కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యం చేసిన పేదలను మేం గౌరవిస్తున్నాం.. పేదల అభివృద్ధే మా ప్రథమ ప్రాధాన్యం అని స్పష్టం చేశారు.. కేవలం అర్హులకే లబ్ది చేకూరేలా పథకాలను రూపొందించి అమలు చేస్తున్నాం.. పదేళ్లలో సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ మార్పును గమనిస్తున్నాం.. ఎస్సీ, ఎస్టీలను బలోపేతం చేస్తున్నాం.. ఓబీసీలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇవ్వలేదు.. మేం వచ్చాక ఓబీసీల డిమాండ్‌ను నెరవేర్చాం.. దేశంలో దివ్యాంగుల గురించి మిషన్ మోడ్‌లో పనిచేస్తున్నాం.. దివ్యాంగుల కోసం ఎన్నో రకాల పథకాలు చేపట్టాం.. ట్రాన్స్‌జండర్స్ గౌరవంతో బతికేలా చర్యలు తీసుకున్నాం అని ప్రధాని మోడీ వెల్లడించారు..

# కష్టాలు వచ్చినప్పుడే ధైర్యంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి..)



సర్కార్ తప్పుడు కేసులు పెడుతోందని ఆరోపించారు. అంతేకాదు.. లిక్కర్ విషయంలో మిథున్ రెడ్డి పేరును తీసుకురావడంపైనా ఆయన తీవ్రంగా స్పందించారు. లిక్కర్ కేసులో మిథున్ రెడ్డికి ఏం సంబంధం అని ప్రశ్నించారు. మిథున్ రెడ్డి తండ్రి ఏ శాఖ మంత్రి.. ఆయనకు మద్యానికి సంబంధం ఏంటి? అని ప్రశ్నించారు. ఎవరో ఒకరిని ఇరికించడం, కేసు పెట్టడం ద్వారా వైసీపీని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని జగన్ ఆరోపించారు. 'ఎవరైనా డబ్బులు ఎందుకు ఇస్తారు.. మద్యం రేట్లు మేము పెంచామా.. మద్యం బేసిక్ రేట్లు పెంచి.. సరఫరా తగ్గించినందుకు నాకు లంచాలు ఇస్తారా.. రేట్లు పెంచి సరఫరా పెంచిన చంద్రబాబుకు మామూళ్లు ఇస్తారా.. నాలాగా ఎందుకు చంద్రబాబు బటన్ నొక్కలేకపోతున్నారు.. నాకు డబ్బుపై వ్యామోహం లేదు.. అందుకే డీబీటీలో రెండున్నర లక్షల కోట్లు ఇచ్చాం.' అని వైఎస్ జగన్ తాను చేసిన పనులను చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో వైసీపీని వీడుతున్న రాజ్యసభ సభ్యుల అంశాన్ని జగన్ ప్రస్తావించారు. ముఖ్యంగా.. విజయసాయి రెడ్డి అంశాన్ని పేర్కొన్నారు. 'వైసీపీ నుంచి బయటకు వెళ్లే ప్రతి రాజ్యసభ సభ్యుడికి విశ్వసనీయత ఉండాలి. ప్రలోభాలకు లొంగో.. భయపడో లేక రాజీపడో అటు పోతే.. విశ్వసనీయత సంగతేంటి.. రాజకీయాల్లో కష్టాలు ఉంటాయి. ఐదేళ్లు కష్టపడితే మన టైమ్ వస్తుంది. విశ్వసనీయత ముఖ్యం. ఇది విజయసాయిరెడ్డికైనా మిగతా వారికైనా వర్తిస్తుంది.' అని జగన్ అన్నారు. ఇక అసెంబ్లీకి రావడంపైనా జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి వస్తే తమకు మాట్లాడే సమయం ఇస్తారా? అని జగన్ ప్రశ్నించారు. అసెంబ్లీలో సీఎంకు ఎంత సమయం ఇస్తారో తమకూ అంతే సమయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష హోదా ఇవ్వకపోతే అసెంబ్లీకి వెళ్లేది లేదని తేల్చి చెప్పారు జగన్. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తరువాత జగన్ అసెంబ్లీ ముఖం చేసింది లేదు. వైసీపీ తరఫున 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే గెలుపొందడం.. అసెంబ్లీలో అధికారపక్షాన్ని ఎదుర్కోలేమోననే భయంతో.. జగన్ అసెంబ్లీకి రావడం లేదు. అసెంబ్లీకి రాకుండా ఉండేందుకు.. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగు పెడతామంటూ మెలిక పెట్టి కూర్చున్నారు జగన్. వాస్తవానికి ఆయన పార్టీ గెలిచిన ఎమ్మెల్యేల లెక్క ప్రచారం అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా రాదు. అయినప్పటికీ తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని జగన్ కోరడం.. రాజకీయ విశ్లేషకులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

## కేంద్ర కేబినెట్ ముందుకు కొత్త ఆదాయచట్టం

తెలిపాయి. ఆరు దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం, 1961 స్థానంలో కొత్త బిల్లు తీసుకు రానున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల బ్జడెట్‌లో వెల్లడించిన సంగతి తెలిసిందే. కొత్త బిల్లులో ఆదాయపు పన్ను రేట్లు, శ్లాబులు, బ్జడెట్‌లో ప్రతిపాదించిన టీడీఎస్ నిబంధనలు సైతం పొందుపరచనున్నారు. ఈ బిల్లులో సుదీర్ఘ వాక్యాలు ఎక్కడా ఉండబోవని ఆర్థిక శాఖ కార్యదర్శి తుహిన్‌కాంత పాండే తెలిపారు. కొత్తగా ఎలాంటి పన్నులు గానీ, అదనపు భారాలు గానీ ఉండబోవన్నారు. కేవలం న్యాయ కోవిదులకే కాకుండా సామాన్యులు సైతం సులువుగా అర్థం చేసుకునే విధంగా ఉండాలన్న సంకల్పంతో ఈ బిల్లును రూపొందిచినట్లు తెలిపారు.

## ఎన్నికల హామీలకు కట్టుబడి ఉన్నాం

పథకాలను వేగవంతం చేసేలా కలెక్టర్లు, విద్యుత్ ఎస్ఈలకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. విద్యుత్ సంస్కరణల్లో భాగంగా 7.5 లక్షల ఉద్యోగాల హామీని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.కేబినెట్ భేటీ ముగిసిన తర్వాత ఆయన కొద్దిసేపు మంత్రులతో మాట్లాడారు. వచ్చే మూడు నెలలు జనంలోకి వెళ్లే పథకాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మంత్రులు కీలకంగా వ్యవహరించి ప్రచారం నిర్వహించాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తల్లికి వందనం పథకం అమలుపై మంత్రులతో చర్చించారు. ఏప్రిల్‌లో మత్స్యకార భరోసా ఇవ్వడంపై దృష్టి పెట్టాలని మంత్రులకు సూచించారు. అన్నదాత సుఖీభవకు సంబంధించి విధివిధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కేంద్రం ఇచ్చే రూ.6 వేలకు రాష్ట్రం మరో రూ.14 వేలు కలిపి ఇచ్చే అంశంపై దృష్టి పెట్టాలన్నారు. కేంద్రంతోపాటు మూడు విడతలుగా రాష్ట్రం ఆర్థిక సాయం ఇవ్వాలని యోచిస్తున్నట్లు తెలిపారు. బడులు తెరిచే నాటికి డీఎస్సీ పోస్టులు భర్తీ చేయాలని ఆదేశించారు. ఎన్ని పెట్టుబడులు అమల్లోకి వచ్చాయో ఎప్పటికప్పుడు పరిశీలించి అందుకు తగ్గట్టు ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలలు పునః ప్రారంభం అయ్యేలోగా డీఎస్సీ నియామకాలు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. నకిలీ రిజిస్ట్రేషన్లను అరికట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. శాఖల పరంగా మంత్రుల పనితీరు మెరుగుపడాలని సీఎం అన్నారు. అందరూ గేరు మార్చాలని సూచించారు. 'మొదటి ఆరు నెలలు మంత్రుల పనితీరును అంతగా పట్టించుకోలేదు. ఇకపై ఎవరినీ ఉపేక్షించను. నిరంతర పర్యవేక్షణ ఉంటుంది. ఆప్కోస్ ద్వారా కాకుండా ఔట్ సోర్సింగ్ సిబ్బందిని శాఖల వారీగా తీసుకోవచ్చు. వాట్సప్ గవరెన్స్‌కు మంచి స్పందన వస్తోంది. వివిధ పథకాల అమలు తీరుపై చేయిస్తోన్న సర్వేల్లో సానుకూల స్పందన వస్తోంది' అని అన్నారు. ఇకపై నాణ్యమైన, పోషక విలువలు కలిగి సన్న బియ్యంతో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై కేబినెట్‌లో చర్చ జరిగింది. మెనూలో చేసిన మార్పులపై సమావేశంలో లోకేశ్ వివరించారు. ప్రాంతాల వారీగా పిల్లలు ఇష్టపడి తినే విధంగా మెనూలో తీసుకొచ్చిన మార్పులను లోకేశ్ ప్రస్తావించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలుకు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సహకారాన్ని లోకేశ్ కోరారు. ఈ పథకం అమలుకు అవసరమైన నాణ్యమైన పోషకాలు కలిగిన సన్న బియ్యం పౌరసరఫరాల శాఖ వద్ద అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ తెలిపారు.

# ఆదివాసీ,గిరిజనుల సంక్షేమం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

## - సీఎం రేవంత్ రెడ్డి



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 6:**
ఎస్టీ నియోజక వర్గాల ఎమ్మెల్యే లతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ని గురువారం నాడు కలిసి,ఎస్టీ ఎమ్మెల్యేల సమావేశంలో తీసుకున్న ముఖ్యమైన నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి కి వివరించారు , గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి, విద్యా, ఆరోగ్య రంగాల్లో చేపట్టాల్సిన చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి సహకారం కోరినట్లుగా తెలిపారు, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సుముఖంగా స్పందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ గిరిజనుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా తనను కలిసిన ఆదివాసీ గిరిజన ఎమ్మెల్యేలతోసీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క తో పాటు పలువురు గిరిజన,ఆదివాసీ ఎ మ్మెల్యే లు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ లో సుప్రీం కోర్టు న్యాయవాది తో కేటీఆర్ భేటీ



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 6:**
ఢిల్లీలో గురువారం నాడు సుప్రీంకోర్టు న్యాయవాది తో 10 ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసు పై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం నిర్వహించారు, త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ఉప ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నాయని కేటీఆర్ తెలిపారు, అయితే సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం రాష్ట్ర శాసన సభ కార్యదర్శి కి నోటీసులు జారీ అయిన వెంటనే సచివాలయ కార్యదర్శి పార్టీ మారిన ఎమ్మెల్యే లకు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే, దీంతో రాష్ట్రంలో ఉప ఎన్నికలు వస్తాయా లేదా అన్న దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. అయితే ఇపట్టికే రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఓ సందర్భంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉప ఎన్నికలు వచ్చే అవకాశం లేదని అన్నారు, నోటీసులు రొటీన్ గా ఇచ్చే విధంగా ఇవ్వడం జరిగిందన్నారు, ఇది ఇలౌండగా పార్టీ మారిన ఎమ్మెల్యేలు సైతం రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణా రావు వెంట ఢిల్లీ కి వెళ్లారు.

# డంప్‌యార్డుతో ప్రజల ఆరోగ్యానికి చేటు

- అటవీ ప్రాంతాన్ని కాలుష్యం చేస్తే ఊరుకోం
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి హెచ్చరిక



**సంగారెడ్డి,ఫిబ్రవరి6( వెలుతురు):**
రాష్ట్ర ప్రభుత్వం ప్యారానగర్‌లో 150 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న డంప్ యార్డుని వ్యతిరేకిస్తున్నామని, డంప్ యార్డ్‌తో అక్కడ అడవి మొత్తం కాలుష్యం అవుతుందని ఎమ్మెల్యే సునీత లక్ష్మా రెడ్డి అన్నారు. డంప్ యార్డ్‌కు వ్యతిరేకంగా కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. నల్లవల్లి, ప్యారానగర్ ప్రాంతంలో మంచి పంటలు పండే భూములు ఉన్నాయి. పోలీసుల పహారాలో డంప్ యార్డ్ నిర్మాణం చేస్తున్నారని మండిపడ్డారు. మరో లగచర్ల మాదిరిగా ఇక్కడ పోలీసుల ఒత్తిళ్లు ఉన్నాయి. పచ్చటి అటవీ ప్రాంతాన్ని నాశనం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకుందని మండిపడ్డారు. నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ మాదిరిగా నల్లవల్లి ప్రాంత వాసులకు అనారోగ్య సమస్యలు వస్తాయి. కోర్టు నుంచి ఆదేశాలు ఉన్నా.. అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. రాత్రికి రాత్రి పనులు చేస్తున్నారు. కోర్టు ఆర్డర్ ఉన్నా లెక్కచేయటం లేదన్నారు. అటవీ ప్రాంతంలో రాత్రి సమయాల్లో వందల సంఖ్యలో చెత్త లారీలు వస్తాయి. దానివల్ల ప్రమాదాలు జరుగుతాయి. 150 ఎకరాల్లో డంప్‌కి బదులుగా ఏదైనా పరిశ్రమ పెడితే మేము అభినందిస్తా మన్నారు. నిరసన కార్యక్రమంలో అరెస్ట్ చేసిన రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులను అరెస్ట్ చేయడమే ప్రజా ప్రభుత్వమా? అని నిలదీశారు. డంప్ యార్డుని వెంటనే ఆపాలి. రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలన్నారు. రైతులకు మద్దతు ఇవ్వడానికి వెళ్తే నన్ను కూడా అరెస్ట్ చేశారు. పోలీస్ నిర్బంధాల మధ్య యార్డ్ నిర్మాణం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటవీ అధికారులు యార్డ్ నిర్మాణానికి ఏ విధంగా అనుమతులు ఇచ్చారని ప్రశ్నించారు? రైతులకు రోడ్స్ వేస్తాం అంటే అనుమతులు ఇవ్వలేదు. డంప్ యార్డుకు ఏ విధంగా అనుమతులు ఇస్తారు. వెంటనే అనుమతులు రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# బీసీ కులగణన సర్వే చారిత్రాత్మకం



- కాంగ్రెస్ హైకమాండుకు మంత్రి కొండా సురేఖ లేఖ
- సీఎం, పీసీసీ చీఫ్ నేతృత్వంలో సర్వే విజయవంతం
- జాతీయ నేతల సహకారం మరువలేనిదని సురేఖ వ్యాఖ్యలు

**హైదరాబాద్, వెలుతురు ఫిబ్రవరి 06:**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగా చేపట్టిన బీసీ కులగణన సర్వే చారిత్రాత్మకం అని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఒక బీసీ బిడ్డగా తాను ఈ వ్యాఖ్యలు చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ మేరకు ఆమె గురువారం కాంగ్రెసు హైకమాండు లేఖలు రాశారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, ఎల్ఓపీ రాహుల్ గాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి(సంస్థాగత) కేసీ వేణుగోపాల్, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీలకు వేర్వేరుగా లేఖలు రాశారు. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో రాష్ట్రంలో బీసీ కులగణన కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగా చేపట్టిందని వివరించారు. ఇందుకోసం రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జీ దీపాదాస్ మున్షీ, క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా శ్రమించారని చెప్పారు. ఈ సర్వే ద్వారా రాష్ట్రంలోని బీసీలకు మరింత న్యాయం జరుగుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి డిక్లరేషన్ లో పేర్కొన్న మేరకు ఈ హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని పునరుద్ఘాటించారు. బలహీన వర్గాలకు న్యాయం జరగాలని చిత్తశుద్ధితో, శాస్త్రీయ పద్ధతిలో సర్వే చేశామన్నారు. స్వాతంత్రం వచ్చిన ఇన్నేళ్లకి కులాల లెక్కకు ఒక రూపం దొరికిందని అభిప్రాయపడ్డారు. రానున్న రోజుల్లో బీసీలకు మరిన్ని ప్రభుత్వ ఫలాలు అందుతాయని ఆమె చెప్పారు.

# ఉప్పల లింగస్వామి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

## పుట్టినరోజు కానుకగా అంబులెన్స్ ఉచిత సేవలు అందించడం సంతోషం : ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**వెలుతురు, హైదరాబాద్, ఫిబ్రవరి 6:**
సంస్థాన్ నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉప్పల లింగస్వామికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి



రాజగోపాల్ రెడ్డి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు, గురువారం నాడు మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నివాసంలో లింగ స్వామి జన్మ దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు,అనంతరం ఎమ్మెల్యే కేక్ కట్ చేసి లింగ స్వామి కి తినిపించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూప్రజలకుఅందుబాటులో ఉంటూ ప్రతినిత్యం ప్రజల సేవ కోసం పని చేసే వ్యక్తి లింగ స్వామి అని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆయన పుట్టినరోజు కానుకగా ప్రజలకు ఉచిత వైద్యం అందించినందుకు అలాగే గ్రామానికి అంబులెన్స్ ని బహుమతిగా ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తెలిపారు, అలాగే ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు వట్టికోటి శేఖర్ పాల్గొన్నారు,



# విలాస జీవితం కోసం నకిలీ దందా

- నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తూ పట్టుబడ్డ యువకులు

**హైదరాబాద్,ఫిబ్రవరి6( వెలుతురు):**
విలాసవంతమైన జీవితాలకు అలవాటుపడ్డ పలువురు యువకులు నకిలీ విద్యార్హత పత్రాలను సృష్టిస్తూ అమాయకులను మోసాగిస్తున్నారని సౌత్ ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ స్వామి తెలిపారు. శాలిబండ ప్రాంత వాసి అబ్దుల్ ఖదిర్ (47) చిన్నచిన్న ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడని గురువారం మీడియాతో చెప్పారు. ప్రైవేట్ కంపెనీల్లో సంపాదిస్తున్న నెలవారీ వేతనంతో విలాసవంతమైన జీవితం గడపలేకున్నాడన్నారు. నగరంలో ఉద్యోగ రీత్యా, విదేశాలకు వెళ్లాలనుకునే నిరుద్యోగులకు నకిలీ విద్యార్హత పత్రాలను అంటగట్టి సులువుగా డబ్బులు సంపాదించాలని పథకం వేశాడు.




ఇందుకోసం అతని స్నేహితుడైన మహమ్మద్ షకీల్ (37)కు తన ప్లాన్ వివరించి డబ్బులు సంపాదించడానికి సులువైన మార్గమని సూచించాడు. కాన్పూర్ నివాసి సంజయ్ శర్మ అలియాస్ సాహిల్ శర్మతో నిందితులు సంప్రదింపులు జరిపారు. హైదరాబాద్ నగరంలో నిందితులు అమాయకులను గుర్తిస్తూ వారికి దేశంలోని విశ్వవిద్యాలయాల ధ్రువీకరణ పత్రాలు అందిస్తామని చెప్పి, భాదితుల అవసరాల మేరకు నగదును డిమాండ్ చేసే వారు. బాధితుల నుండి నగదు తీసుకున్న నిందితులు సాహిల్ శర్మకు వివరాలు అందించేవారు. సాహిల్ శర్మ బాధితుల వివరాలతో నకిలీ విద్యార్హత పత్రాలను తయారు చేసి వాటిని అబ్దుల్ ఖదిర్‌కు కొరియర్‌లో పంపేవాడు. వాటిని నిందితులు అమాయకులకు అంటగట్టేవారు. నిందితుల గురించి.. నకిలీ విద్యార్హత పత్రాల తయారీ గురించి విశ్వసనీయ సమాచారం అందుకున్న సౌత్ ఈస్ట్ టాస్క్ ఫోర్స్ పోలీసులు డబీర్ పుర పోలీసులతో కలసి బుధవారం చంచల్‌గూడ న్యూ రోడ్‌లోని డైమండ్ హోటల్‌లో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితులపై హైదరాబాద్‌లోని కంచన్ బాగ్, చంద్రయణ గుట్ట, హుస్సేని ఆలం పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయని తెలిపారు. నిందితుల వద్ద నుండి కాకతీయ విశ్వవిద్యాలయనికి చెందిన నకిలీ సర్టిఫికెట్లు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ఎనిమిది నకిలీ సర్టిఫికెట్లు, నేషనల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ / సీనియర్ సెకండరీ ఎడ్యుకేషన్ కు చెందిన (10) నకిలీ సర్టిఫికెట్లు,న్యూఢిల్లీ, అన్నామలై విశ్వవిద్యాలయం నకిలీ సర్టిఫికెట్లతోపాటు ఓ ద్విచక్ర వాహనం, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని అదనపు డీసీపీ స్వామి తెలిపారు.నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిస్తున్నామని వెల్లడించారు. ఈ సమావేశంలో మలక్ పేట్ ఏసీపీ శ్యాంసుందర్‌తోపాటు ఇన్స్పెక్టర్ నాను నాయక్, ఎస్ఐ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలతో ఆకర్శితులవుతున్నారు

- కాంగ్రెస్‌లో చేరిన ఆదిలాబాద్ నేతలకు సీతక్క ఆహ్వానం

**హైదరాబాద్,ఫిబ్రవరి6( వెలుతురు):**
తెలంగాణ రాజకీయాలు క్రమంగా వేడెక్కుతున్నాయి. బిసి కులగణనపై బిఆర్ఎస్ విమర్శలను అధికార పార్టీ నేతలు తిప్పికొడుతున్నారు. ఈ క్రమంలోనే మంత్రి సీతక్క తాజాగా బీఆర్ఎస్ పార్టీ విమర్శలు చేయడం అనవసరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు ఆకర్షితులై, పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని ఆమె పేర్కొన్నారు. గాంధీ భవన్లో జరిగిన కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ 'సంక్షేమ కార్యక్రమాలు, కులగణన, ÷ూఅ వర్గీకరణ వంటి అంశాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారాయన్నారు. ఈ కారణంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని ఆమె తెలిపారు. దీంతోపాటు ఉచిత బస్ సేవ, రేషన్ కార్డు, కులగణన, ÷ూఅ వర్గీకరణ సహా అనేక కార్యక్రమాలు



చేపట్టినందుకు బీఆర్ఎస్ పార్టీ ప్రతి దానికి ఉల్టా ప్రచారం చేస్తోందని సీతక్క విమర్శించారు. అసలు దేశంలో ఏ రాష్ట్రం కులగణన చేయలేదన్నారు. కానీ మన రాష్ట్రంలో కులగణన చేసి, దాని ఫలితాలను ప్రజలకు చూపించాం. బీఆర్ఎస్ చేయని పనులు మేము చేసినందున, వారు మాపై విమర్శలు చేయడం అనవసరమని వ్యాఖ్యానించారు. ఇంటి ఇంటికి తిరిగి సిబ్బంది పకడ్బందీగా సర్వే చేశారు. ఈ సర్వేలో కొన్ని అంశాలు తక్కువగా ఉన్నాయని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ కామెంట్స్ చేస్తున్నాయి. కానీ బీఆర్ఎస్ పార్టీ గతంలో సర్వే చేసి వివరాలు పూర్తిగా బయట పెట్టలేదని మంత్రి అన్నారు. ప్రజల సంక్షేమం కోసం మేము చేస్తున్న పనులు, కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయి. అందుకే ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నారని సీతక్క తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం మేము చేస్తున్న కార్యక్రమాలు, బీఆర్ఎస్ పార్టీకి ఇబ్బందిగా మారుతున్నాయని, అందుకే ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని సీతక్క అన్నారు.

# ఒడిదుడుకులను ఎదుర్కొన్న సూచీలు


- భారీ నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై,ఫిబ్రవరి6( వెలుతురు):**
దేశీయ స్టాక్ మార్కెట్ భారీ నష్టాలతో ముగిసింది. అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు ఉన్నప్పటికీ.. శుక్రవారం ఆర్బీఐ పాలసీ వెలువడనుంది. దీంతో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం నుంచి కూడా సూచీలు ఒడిదుడుకులు ఎదుర్కొంటూనే ఉంది. చివరికి నష్టాలతో ముగిసింది. సెన్సెక్స్ 213 పాయింట్లు నష్టపోయి 78, 058 దగ్గర ముగియగా.. నిఫ్టీ 92 పాయింట్లు నష్టపోయి 23, 603 దగ్గర ముగిసింది. ఇక రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే 87.57 దగ్గర సరికొత్త కనిష్ట స్థాయిలో ముగిసింది. నిఫ్టీలో భారత్ ఎలక్ట్రానిక్స్, భారతీ ఎయిర్‌టెల్, టైటాన్ కంపెనీ, ఎన్‌టీపీసీ అత్యధికంగా నష్టపోగా.. సిఎ÷–లా, అదానీ పోర్ట్స్, ఇన్ఫోసిస్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, టాటా కన్స్యూమర్ లాభపడ్డాయి. రంగాలలో ఫార్మా, ఐటీ, ప్రైవేట్ బ్యాంక్ మినహా మిగతా అన్ని రంగాల సూచీలు ఆటో, ఎఫ్ఎంసిజి, రియాల్టీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్ 1–2 శాతం మధ్య పడిపోయాయి. మెటల్, పీఎస్‌యు బ్యాంక్, ఎనర్జీ, మీడియా, ఆయిల్ అండ్ గ్యాస్ 0.4–0.8 శాతం క్షీణించాయి.

# నకిలీ ఐడి కార్డుతో సచివాలయ ప్రవేశానికి యత్నం

- అడ్డుకుని అరెస్ట్ చేసిన భద్రతా సిబ్బంది

**హైదరాబాద్,ఫిబ్రవరి6( వెలుతురు):**



తెలంగాణ సచివాలయంలోకి నకిలీ తహసీల్దార్ వెళ్లేందుకు ప్రయత్నించిన ఘటన కలకలం రేపింది. తిప్పర్తి తహసీల్దార్ అని చెప్పి అంజయ్య అనే వ్యక్తి నకిలీ ఐడీ కార్డుతో సచివాలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా.. భద్రతా సిబ్బందికి అనుమానం వచ్చి అడ్డుకున్నారు. తిప్పర్తి ఎంఆర్‌వో కార్యాలయానికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవడంతో అంజయ్య నకిలీ తహసీల్దార్ అని తేలింది. ఎస్‌టీఎఫ్ ఎస్సై ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సైఫాబాద్ పోలీసులు అంజయ్యను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అంజయ్య వచ్చిన వాహనంపై కూడా తహసీల్దార్, ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అని స్టిక్కర్ ఉండటంతో పోలీసులు కంగుతిన్నారు.

# హాస్టళ్లలో రాత్రి బసతో వెన్నుతట్టిన కలెక్టర్

**యాదాద్రి భువనగిరి,ఫిబ్రవరి6( వెలుతురు):**
జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థులందరూ ఉత్తీర్ణులు కావాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రయత్నాలు మొదలు పెట్టారు. వసతి గృహాల్లో బస, విద్యార్థుల ఇంటి తలుపు తట్టే కార్యక్రమాలను చేపట్టారు. సంస్థాన్ నారాయణపురంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో రాత్రి బస చేసిన కలెక్టర్.. తెల్లవారుజామున 5 గంటలకే కంకణాలగూడెం వెళ్లి పదో తరగతి విద్యార్థి ఇంటి తలుపు తట్టారు. జిల్లాలోని 86 గ్రామాల్లో జిల్లా కలెక్టర్ ఆదేశంతో ఇదే రోజున ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అ గ్రేడ్‌లో ఉన్న 800 మంది విద్యార్థుల ఇంటి తలుపు తట్టి వారిలో ప్రేరణ కలిగించే కార్యక్రమం చేపట్టారు

## సంపాదకీయం..

# రాజకీయాల్లో కూడా మాదిగలకు రిజర్వేషన్లు దక్కాలి !

ఎస్సీ వర్గీకరణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశానికి, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందనడంలో సందేహం లేదు. ఇదో చారిత్రక నిర్ణయంగానే చూడాలి. అయితే కేవలం ఉద్యోగాల్లో మాత్రమే గాకుండా ప్రథమంగా రాజకీయ రిజర్వేషన్లు దక్కాలి. అది కూడా ఎల్లకాలం ఒకే కుటుంబానికి ఎస్సీ రిజర్వేషన్లు దక్కరాదు. అంతేగాకుండా ఒకే కుటుంబం రిజర్వేషన్లు తన్నుకుపోవడం కూడా సరికాదు. నిజానికి నిజమైన ఉద్యమం ఇక్కడే మొదలు కావాలి. మందకృష్ణ వీలయితే రాజకీయ ఉద్యమం మొదలు పెట్టాలి. రాజకీయ పదవుల్లో రిజర్వేషన్లు రావాలన్న నినాదం ఎత్తుకోవాలి. తెలంగాణలో తీసుకుంటే కాకాగా పేరున్న వెంకటస్వామి కుటుంబమే మూడు రాజకీయ పదవులు పొందింది. ఇదో రకంగా రిజర్వేషన్లను అపహాస్యంచేయడమే. ఇది ఒకక ఎస్సీల్లోనే కాదు..అన్ని స్థానాల్లో కుటుంబానికి ఒక్కటే సీటు అన్న నినాదం రావాలి. నినాదం కాస్తా రాజ్యాంగ నిర్ణయం కావాలి. కేంద్రంలోసోనియా కుటుంబంలో మూడు పదవులు అంటే ముగ్గురు ఎంపిలుగా ఉన్నారు. తెలంగాణలోనే కెసిఆర్ కుటుంలో నలుగురై దుగురు, చంద్రబాబు కుటుంబంలో నలుగురైదుగురు ఉంటున్నారు. ఓవైసీ కుటుంబంలో ఇద్దరు అన్నదమ్ముల్లో ఇద్దరికిద్దరు జీవితాంతం ఎంపిగా, ఎమ్మెల్యేగా ఉంటున్నారు. ఇలాంటి వాటిపై ఆంక్షలు ఉండాలి. ఒకే కుటుంబ మూలాలు ఉన్న వారికి ఒక్కటే సీటు అన్న రాజ్యాంగ నిర్ణయం రావాలి. ఒక్కరు రెండు పర్యాయాలకు మించి రాజకీయ పదవులు పొందకుండా చూడాలి. ఎస్సీవర్గీకరణ నేపథ్యంలో ప్రజలంతా ఇలాంటి పోరాటాలు చేయాలి. వేల ఏళ్లుగా  షెడ్యూల్డ్ కులాలు అట్టడుగు స్థాయిలో ఉంటున్నారు. వీరంతా వేల సంవత్సరాలనుంచి సామాజిక హక్కులు దక్కకుండా అస్పృశ్యత, అంటరాని తనాన్ని అనుభవించారు.వారికి రాజకీయంగా కూడా పదవులు గట్టిగా దక్కడం లేదు. దక్కినా బిచ్చం మాదిరిగా వేస్తున్నారు. రిజర్వేషన్లు ఉండబట్టి వీరంతా అక్కడక్కడా కొంత ప్రాతినిధ్యం పొందుతున్నారు. రాజ్యాంగంలో15 శాతం రిజర్వేషన్లు కల్పించారు. అయితే ఈ రిజజర్వేషన్లు కూడా కొందరికే దక్కుతు న్నాయి. ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ కారణంగా కొంత మెరుగు పడవచ్చు. మాదిగ ఉపకులాల్లో మరీ అధ్వాన్నంగా ఉన్న వారెందరో ఉన్నారు. షెడ్యూల్డ్ కులాల్లో (ఎస్సి)59 ఉపకులాలు ఉన్నాయని లెక్కలు చెబుతున్నాయి. అయితే ఇందులో ప్రధానంగా ఉన్న కులాలు మాదిగ, మాలలు. ఇందులోనూ మాలలే ఎక్కువ శాతం రిజర్వేషన్లు అనుభవిస్తున్నారు. జనాభాపరంగా అత్యధికంగా ఉన్నప్పటికీ సామాజికంగా బాగా వెనుకబడ్డ కులం మాదిగ వర్గం మాత్రమే. మాదిగ కులంలోనూ ఇంకా అట్టడుగు స్థాయికి చెందిన దక్కలి వంటి వారు ఉన్నారు. మెజారిటీ జనాభా గల మాదిగ కులానికి రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లలో తగిన వాటా దక్కకపోవడమే కారణంగానే మందకృష్ణ ఉద్యమించాల్సి వచ్చింది. కానీ రాజకీయాలు పెత్తందార్లు, ఉన్నత వర్గాల చేతుల్లో ఉన్న కారణంగా మాదిగల రిజర్వేషన్ పోరాటం మూడు దశాబ్దాలుగా కొనసాగింది. వీరి మధ్య అసమానతల నేపథ్యంలో మాల, మాదిగల మధ్య వైరుధ్యం పెరిగింది.  అందుకే తమజాతికి న్యాయం జరగాలన్న పట్టుదలతో మంద కృష్ణమాదిగ నేతృత్వంలో 1994న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పడింది. దీని ఆధ్వర్యంలో ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణ ఉద్యమం మొదలైంది. దీంతో అనాటి ఉమ్మడి ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1996లో వర్గీకరణ అంశంపై జస్టిస్ పి.రామచంద్ర రాజు కమిషన్ నియమించారు. ఈ కమిషన్ షెడ్యూల్డ్ కులాల్ని వెనకబాటుతనం ఆధారంగా ఎ, బి, సి, డిలుగా వర్గీకరణ చేయాలనీ సిఫార్సు చేసింది. ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణను విద్య, ఉద్యోగాల్లో వర్తింప చేయాలని సూచించింది. ఈ కమిషన్ నివేదిక మేరకు 2000 నుంచి అమలు పరిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సి ఉప వర్గీకరణను సుప్రీంకోర్టులో సవాల్ చేయడంతో 2004లో కొట్టివేశారు. దీంతో మాదిగ ఉప కులాలు నిరసన వ్యక్తం చేసి, వర్గీకరణ చట్టబద్ధతకై కేంద్రంపై ఒత్తిడి తెచ్చారు. ఈ నేపథ్యంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం 2007లో ఉషా మెహ్రా కమిషన్‌ను నియమించినది. ఈ కమిషన్ కూడా రిజర్వేషన్ల వర్గీకరణ అవసరమని నొక్కి చెప్పింది. కానీ ప్రభుత్వాలు ఓట్ల రాజకీయం కోసం ఇన్నాళ్లు దాటవేశారు. అయినా చివరకు పోరాటానికి గుర్తింపు దక్కింది. సుప్రీంకోర్టు కూడా ఈ విషయంలో వాస్తవాలు గుర్తించి వర్గీకరణకు ఆమోదం ఇచ్చింది. సుప్రీం కోర్టు తీర్పులో ఎస్సి కులాల్లో ఎక్కువ, తక్కువలున్నాయని దేశం గుర్తించింది. సామాజిక, ఆర్థిక స్థితిగతుల గణాంకాలు సేకరించి, వాటి ఆధారంగా ఉపవర్గీకరణ చేయాలనీ స్పష్టం చేసింది. మాదిగలు కన్నా తక్కువ సంఖ్యా బలం ఉన్న మాలల ఇంతకాలం రిజర్వేషన్‌లను అనుభవించారు. ఎస్సి వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును అధ్యయనం చేసిన తెలంగాణ ప్రభుత్వం , తీర్పును అమలు చేసేందుకు అసెంబ్లీ వేదికగా చర్చించి ఆమోదించడం శుభపరిణామం. ఈ క్రమంలో వీరికి రాజకీయంగా కూడా రిజర్వేషన్లు దక్కాల్సి ఉన్నాయి. దేశంలోని అన్ని రాష్ట్రాలు తెలంగాణను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాల్సి ఉంది. కేంద్రం కూడా రాజకీయ రిజర్వేషన్లలో వీరి వాటాను గుర్తించి రాజ్యాంగ సవరణలు చేస్తే మరీమంచిది. పనిలో పనిగా రాజకీయ రిజర్వేషన్లలో మార్పులు తీసుకుని రావాల్సిన ఆగత్యం గుర్తించాలి. ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణతోనే దళితుల్లో సామాజిక న్యాయం సాధ్యం కాదు. దీన్ని క్షేత్రస్థాయిలో సమర్ధవంతంగా ముందుకు తీసుకెళ్లాలి. అన్ని రంగాలలో వీరిని ముందుకు తీసుకువెళ్లాలి. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన ఎస్సి వర్గీకరణను విద్య, ఉద్యోగాలతో పాటు రాజకీయాల్లో కూడా వీరికి ప్రాధాన్యం దక్కేలా చేయాలి. ప్రభుత్వ పథకాలలో,కార్పొరేషన్ లోన్లలో కూడా ప్రాధాన్యం ఇవ్వాలి. జనాభా దామాషా, వెనుకబాటు ఆధారంగా జరుగుతున్న ఈ ఎస్సి వర్గీకరణను రాజకీయాల్లో కూడా దక్కినప్పుడే సంపూర్ణంగా న్యాయం చేకూరగలదు.

# కల్లలవుతున్న యువత డాలర్ కలలు

- ఉపాధి, ఉద్యోగాల వేటలో మోసపోతున్న నేటితరం
- కేంద్రం అసమర్థ విధానాలే దీనికి కారణం




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి6( వెలుతురు):** యువత డాలర్ కలలు కల్లలవుతున్నాయి. అమెరికా వెళ్లి నాలుగు రాళ్లు సంపాదించుకోవాలనుకున్న వారి ఆశలు గల్లంతవుతున్నాయి. దేశంలో ఉద్యోగాలు దొరక్క, ఉపాధి దక్కక విధిలేని పరిస్థితుల్లో లక్షలాది మంది ఉద్యోగాలు, ఉపాధి వెతుక్కుంటూ అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, దుబాయ్, గల్ఫ్ దేశాలకు వెళుతున్నారు. కొందరు ఏజెంట్ల చేతిలో మోసపోతున్నారు. అమెరికా లాంటి దేశాల్లో ట్రంప్ లాంటి వారు రావడంతో తట్టుబుట్టా సర్దుకోకుండానే తిరుగు టపా కట్టాల్సి వస్తోంది. ఇలాంటి ఘటనలు కేంద్ర ప్రభుత్వానికి సిగ్గుచేటు. దేశంలో వనరులు ఉన్నా, చేసుకునేందుకు పనివున్నా, అవకాశాలు కల్పించకపోవడం వల్లనే ఈ దర్గతిఏర్పడుతోంది. దీనిపై పార్లమెంటు చర్చించాలి.  తాజాగా మరోమారు అమెరికా కలలు కంటూ.. తమ కుటుంబాలకు మంచి జీవితం ఇద్దామనుకొని అక్కడికి వెళ్లిన వారి ఆశలు అడియాశలు లయ్యాయి. భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిపోయింది. ఈక్రమంలో వారి దీనగాథలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయులను అగ్రరాజ్యం ప్రత్యేక విమానంలో వెనక్కి పంపించింది. మొత్తంగా 104 మంది ఆ విమానంలో స్వదేశానికి చేరుకున్నారు. అక్రమమార్గంలో విదేశాలకు వెళ్లొద్దని కోరుతున్నా ఆవేదన వ్యక్తంచేశారు. భారత్‌కు చెందిన 104 మంది అక్రమ వలసదారులతో అమెరికా నుంచి బయలుదేరిన సైనిక విమానం బుధవారం అమృత్‌సర్‌కు చేరుకున్న సంగతి తెలిసిందే. ఇందులో అమెరికా వెనక్కి పంపిన వారిలో 33 మంది చొప్పున హరియాణా, గుజరాత్‌ల నుంచి, 30 మంది పంజాబ్ నుంచి, ముగ్గురేసి చొప్పున మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్‌ల నుంచి, ఇద్దరు చండీగఢ్ నుంచి ఉన్నారు. అమృత్‌సర్‌కు తీసుకొచ్చిన వారిలో 19 మంది మహిళలు, 13 మంది మైనర్లు ఉన్నారు. అమృత్‌సర్‌కు చేరుకున్న అక్రమ వలసదారులను పోలీసులు తనిఖీ చేసి, వారి వివరాలను పరిశీలించాక ఇళ్లకు పంపారు .దీంతో అమెరికాలో వర్క్ వీసా ఇప్పిస్తానని నమ్మబలికిన ఏజెంట్‌కు రూ.42 లక్షలు ఇచ్చి హర్విందర్ సింగ్ దారుణంగా మోసపోయాడు. ఆయనది పంజాబ్‌లోని హోషియాపుర్‌కు చెందిన తహ్లీ గ్రామం. తర్వాత వీసా రాలేదని చెప్పడంతో దిల్లీ నుంచి ఖతర్.. అక్కడి నుంచి బ్రెజిల్ వెళ్లి నానాయాతన పడుతూ అమెరికా వెళ్లాడు. ఇప్పుడు ట్రంప్ ఎఫెక్ట్‌తో ఉన్న డబ్బు పోయి, ఎక్కడ మొదలు పెట్టాడో అక్కడికే వచ్చి నిల్చున్నారు. దారాపుర్ గ్రామానికి చెందిన సుఖ్‌పాల్ సింగ్ కూడా ఇలాంటి దుస్థితినే ఎదుర్కొన్నారు. 15 గంటల పాటు సముద్ర ప్రయాణం చేసి, దాదాపు 45 కి.మీ. పర్వతమార్గంలో ముందుకెళ్లారు. 'ఎవరైనా గాయపడితే.. వారి పరిస్థితి అంతే. మిగిలేది మరణమే. దారివెంట ఎన్నో మృతదేహాలను చూశాం. ఇక కొద్దిసేపట్లో మెక్సికో సరిహద్దు దాటి అమెరికాలో అడుగుపెడతామనగా జలంధర్‌కు చెందిన ఓ వ్యక్తి అరెస్టు కావడంతో మా ప్రయణం అంతా వృథా అయింది. దాంతో మమ్మల్ని 14 రోజులపాటు చీకటి గదుల్లో బంధించారు. సూర్యుడు జాడే లేకుండా పోయింది. అక్కడ వేలాది మంది పంజాబీ కుటుంబాలకు చెందిన యువకులు, పిల్లలు కనిపించారు. అందరిదీ ఒక్కటే దుస్థితి. ఇలాంటి దుస్తితి ఎందుకన్నదే ప్రశ్న. మనదేశంలోనే మనం పనిచేసుకునే అవకాశాలు పెరగాలి. అప్పుడే దేశ ఆర్థిక పరిస్థితి కూడా పెరగగలదని ప్రభుత్వం గుర్తించాలి.

# ప్రతీకారేచ్ఛలో మావోయిస్టులు

- సామాన్య గిరిజనులపై దాడులు
- ఇన్‌ఫార్మర్ నెపంతో వరుసగా హత్యలు



**రాయపూర్,ఫిబ్రవరి6( వెలుతురు):** గత కొన్ని నెలలుగా తగులుతున్న ఎదురు దెబ్బలకు మావోయిస్టులు పూర్తిగా ఆత్మరక్షణలో పడిపోయారా అన్న అనుమానం కలుగుతోంది. తమ అనుపానాలు పోలీసులకు ఎలా చేరుతున్నాయన్న కక్షలో అనుమానం ఉన్న వారిని మట్టుపెడుతున్నారు. ఇది వారిలో ఫ్రస్టేషన్‌కు కారణంగా చెప్పుకోవాలి. ఒక విధంగా చెప్పాలంటే ఏం చేయాలో అర్థంకాని స్థితిలోకి వెళ్లిపోయారు. ఈ క్రమంలో గత కొన్ని నెలలుగా సామాన్యులపై కసి తీర్చుకుంటున్నారు. వరుస ఎన్ కౌంటర్లలో మావోయిస్టులు పదుల సంఖ్యలో మృతి చెందుతున్నారు. దీనికి దళాల సమాచారం పోలీస్‌లకు లీక్ కావడమే కారణమని మావోయిస్టులు భావిస్తున్నారు. అందుకే ఇలా ఊళ్లపై పడి హత్యలకు పాల్పడుతున్నారు. ఈ భయంతోనైనా ప్రజలు తమ సమాచారాన్ని పోలీసులకు ఇవ్వకుండా ఉంటారని అనుకుంటున్నారు. మావోయిస్టుల ఇన్‌ఫర్మేషన్ పోలీసులకు అందిస్తున్నారని అనుమానిస్తున్నారు. అందుకే అనుమానం ఉన్న వారందర్నీ కాల్చి చంపుతు న్నారు. తాజాగా మావోయిస్టులు మరోసారి ఇన్‌ఫార్మర్ నెపంతో ఇద్దరు గిరిజనులను హతమార్చారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని టార్రెమ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దుర్ఘటన జరిగింది. తమ వారిని చంపేందుకు వీళ్లు సహకరిస్తున్నారని మావోయిస్టులు ఈ హత్యలకు తెగపడ్డారు. తలాబ్ పారా బుద్గి ప్రాంతంలో నివాసముండే కరమ్ రాజు (32), మద్వి మున్నా (27) అనే ఇద్దరు గిరిజనులను హత్య చేశారు. వీళ్లే తమ పార్టీకి చెందిన నేతలు ఉండే ప్రాంతాల సమాచారాన్ని పోలీసులకు అందిస్తున్నారనే నెపంతో ఈ దురాఘతానికి పాల్పడ్డారు.  మద్వి మున్నా, కరమ్ రాజు ఇళ్లలోకి అర్ధరాత్రి చొరబడి మావోయిస్టులు పదునైన ఆయుద్దాలతో అతి కిరతకంగా గొంతు కోసి హత్య చేశారు. కుటుంబం సభ్యుల ముందే మావోయిస్టులు ఈ దారుణానికి పాల్పడ్డారు. తమ వారికి ఏ పాపం తెలియదు వదిలి పెట్టాలని వేడుకున్నా విడిచిపెట్టలేదు. వారు కాళ్లావేళ్ల పడినా కనికరించలేదు. రెండు హత్యలు చేసిన తర్వాత మావోయిస్టులు స్పాట్‌లో లేఖలు విడిచి పెట్టి వెళ్లారు. ఈ ఘటనతో బీజాపూర్ ఏజెన్సీ ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. గిరిజనుల హత్యను పోలీసులు కూడా ధృవీకరించారు. ఘటనపై టార్రెమ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రెండు రోజుల వ్యవధిలోనే మావోయిస్టులు పోలీస్ ఇన్ ఫార్మర్ నెపంతో ముగ్గురిని హత్య చేశారు. ఆదివారం తెల్లవారు జామున మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా బహదూర్ ఘాట్ తాలుకలో మాజీ ఎంపిటీసీ మాడవ్వి (45) ని ఇలానే దారుణంగా హత్య చేశారు మావోయిస్టులు. పోలీస్ ఇన్ ఫార్మర్‌గా మారి దళాల సమాచారాన్ని పోలీస్‌కు అందిస్తున్నారని నెపంతో మాడవ్వి చితకబాది హత్య చేశారు. వరుస ఘటనలతో ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర దండకారణ్యంలో గిరిజన గూడేలు భయంతో వణికి పోతున్నాయి.

# ఏప్రిల్ 30న చార్‌ధామ్ యాత్ర ప్రారంభం

- భక్తుల రిజిస్ట్రేషన్‌పై అధికారుల సమీక్ష



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి6( వెలుతురు):** ఈ సంవత్సరం చార్‌ధామ్ యాత్ర ఏప్రిల్ 30న అక్షయ తృతీయ పండుగ నాడు ప్రారంభమవుతుంది. గంగోత్రి, యమునోత్రి ధామ్ తలుపులు తెరవడంతో యాత్ర ప్రారంభం అవుతుంది. బద్రీనాథ్ ఆలయ తలుపులు మే 4న తెరుచుకుంటాయి. కేదార్‌నాథ్ ధామ్ తెరిచే తేదీని మహాశివరాత్రి పండుగనాడు నిర్ణయిస్తారు. ఈ మేరకు గర్హ్వాల్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే అధ్యక్షతన జరిగిన యాత్ర నిర్వహణ కమిటీ సమావేశం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఏప్రిల్‌లో ఉత్తరాఖండ్‌లో ప్రారంభమయ్యే చార్‌ధామ్ యాత్ర సందర్భంగా భక్తుల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌తో పాటు, ఇంటర్నెట్‌ను ఉపయోగించలేని యాత్రికులు ఎటువంటి సమస్యను ఎదుర్కోకుండా ఉండటానికి ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్  కూడా చేయబడుతుంది. చార్‌ధామ్ యాత్ర మార్గాల్లోని అన్ని పనులు ఏప్రిల్ 15 నాటికి పూర్తయ్యేలా చూడాలని పాండే ప్రజా పనుల శాఖను ఆదేశించారు. ఈసారి యాత్ర మార్గంలో ప్రతి పది కిలోమీటర్లకు చీతా పోలీస్ లేదా హిల్ పెట్రోలింగ్ యూనిట్ బృందాన్ని మోహరించాలని కూడా సమావేశంలో నిర్ణయించారు. ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గర్హ్వాల్ డివిజన్ రాజీవ్ స్వరూప్ కూడా సమావేశానికి హాజరయ్యారు. చార్‌ధామ్ యాత్ర కోసం దాదాపు రెండు వేల బస్సులను సిద్ధం చేశారు. చార్‌ధామ్ యాత్రకు వెళ్లే భక్తులకు యాత్ర ట్రస్ట్ గొప్ప శుభవార్త ప్రకటించింది. చార్‌ధామ్ యాత్రకు సంబంధించి యాత్ర ట్రాన్సిట్ క్యాంప్ ప్రాంగణంలో గర్హ్వాల్ డివిజన్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే అధ్యక్షతన జరిగిన సమావేశంలో యాత్ర పరిపాలన గత తప్పుల నుండి నేర్చుకుని, ఈసారి ప్రయాణీకుల నమోదు విధానాన్ని మార్చాలని నిర్ణయించిందని అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే భక్తులు ఈ ఇబ్బంది నుండి ఉపశమనం పొందేలా భక్తుల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌తో పాటు 40 శాతం ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్లు కూడా చేయాలని సమావేశంలో నిర్ణయించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే యాత్రికులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ఇబ్బంది పడకుండా ఉండటానికి 40 శాతం రిజిస్ట్రేషన్లు ఆఫ్‌లైన్‌లో జరుగుతాయని పాండే చెప్పారు. గతసారి, ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ ఎంపిక అందుబాటులో లేకపోవడం వల్ల యాత్రికులు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే యాత్రికులు చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నారని ఆయన అన్నారు. హిమాలయ దేవాలయాలకు సాంప్రదాయ ప్రయాణ క్రమాన్ని రిజిస్ట్రేషన్ తర్వాత యాత్రికులకు ఇచ్చిన స్లాట్‌లలో జాగ్రత్తగా చూసుకోవాలని కూడా సమావేశంలో నిర్ణయించారు.

# ప్రభుత్వ స్థలాలు కబ్జా

- స్థానికుల ఫిర్యాదుతో అక్రమ కట్టడాలను కూల్చివేసిన అధికారులు




**హైదరాబాద్,ఫిబ్రవరి6( వెలుతురు):** నగరంలో భూములకు బాగా డిమాండ్ ఉండటంతో ఖాళీ స్థలం కనిపిస్తే చాలా కబ్జాదారులు అక్కడ వాలిపోయి కబ్జాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలోనే సుమారు రూ. 300 కోట్ల విలువచేసే ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు కొంతమంది ప్రభుత్వ సూచిక బోర్డు ఉన్నా దానిని తొలగించి ఆ స్థలంలో షెడ్లు, టెంట్లు వేసి ప్రైవేట్ సైన్యాన్ని కాపలాపెట్టారు. సమాచారం అందుకున్న రెవెన్యూ అధికారులు కూల్చివేతలు చేపట్టారు. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 10 తట్టిఖానాలో జలమండలి కార్యాలయం పక్కనే ప్రభుత్వానికి చెందిన మూడెకరాల స్థలం ఉంది. గత ఏడాది డిసెంబర్‌లో కొంతమంది ఈ స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించగా రెవెన్యూ సిబ్బంది అడ్డుకుంది. కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే కొన్నిరోజులు స్తబ్దుగా ఉన్న కబ్జాదారులు మళ్లీ స్థలంలో షెడ్లు, రెండు టెంట్లు వేసి ప్రైవేటు సైన్యాన్ని కాపలాగా పెట్టారు. ప్రభుత్వ సూచిక బోర్డులను తొలగించారు. సమాచారం అందుకున్న షేక్‌పేట తహసీల్దార్ అనితారెడ్డి సిబ్బందితో వెళ్లి షెడ్లను, టెంట్లను తొలగించి ప్రభుత్వ బోర్డులను ఏర్పాటు చేశారు.

# మాదిగవిద్యార్థి,ఉద్యోగ,విద్యావంతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటే ఉంటారు

## - డాక్టర్ పిడమర్తి రవి

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 6:**



మాదిగ విద్యార్థి ,ఉద్యోగులకు మోసం చేయడానికి కృష్ణ మాదిగ ఉండగా,మాదిగ విద్యార్థి ,ఉద్యోగులు మాత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటే ఉన్నారని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. గురు వారం ఉస్మానియా యూనివర్సిటీ న్యూ సెమినార్ హాల్లో జరిగిన బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సభకు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులు మేధావులు ఉద్యోగులు అంతా ఎస్సీ వర్గీకరణ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపి తొమ్మిది శాతం రిజర్వేషన్ కల్పించినందుకు చాలా ఆనందంగా ఉన్నారని, మాదిగ జాతి మొత్తం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ఉన్నారని అన్నారు. మూడు దశాబ్దాలకు పైగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తగిన ఫలితం దక్కిన సందర్భంగా మాదిగ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు ,ఇక భవిష్యత్తులో విద్యార్థులకు విద్యా ఉద్యోగ రంగాలలో అనేక అవకాశాలు వస్తాయని ఆశ భవంతో ఉన్నారని అన్నారు అన్ని జిల్లాల నియోజకవర్గ కేంద్రాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదా సభలో నీ నిర్వహిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మూడు దశాబ్దాలకు పైగా ఉన్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి మద్దతు ప్రకటించి ఎస్సీ వర్గీకరణను తెలంగాణ రాష్ట్రంలో అమలుపరిచిన కాంగ్రెస్ పార్టీకి ఉస్మానియా యూనివర్సిటీ మరియు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల విద్యార్థులు ధన్యవాదాలు తెలుపుతున్నారని అన్నారు. కృష్ణ మాదిగ మాదిగలకు రిజర్వేషన్లు దక్కకుండా కుట్ర చేస్తున్నారని మూడు దశాబ్దాల ఉద్యమంలో ఏ రోజు 11% రిజర్వేషన్ అనే అడగలేదని 9% రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన తర్వాత 11% అనడం బిజెపి పార్టీ కోసమేనని అన్నారు. బిజెపి పార్టీని తెలంగాణ రాష్ట్రంలో బలోపేతం చేయాలంటే మాదిగలకు దక్కిన వర్గీకరణ ఫలాలను తిరిగి దక్కకుండా చేయడం కోసం మరో కుట్ర జరుగుతుందని అందుకు నాయకత్వం కృష్ణ మాదిగ వహిస్తున్నారని అన్నారు కృష్ణ మాదిగ కు మాదిగల వర్గీకరణ రిజర్వేషన్ల పట్ల సానుకూలంగా లేరని మాదిగలకు రిజర్వేషన్ ఫలాలు అందకపోవటం వల్లనే మాదిగలంతా తన వెంట ఉంటారని భావించి 11 శాతం రిజర్వేషన్ కావాలని ఉన్న రే రిజర్వేషన్ తొలగించే కుట్ర చేస్తున్నారని అన్నారు. శరగన రాష్ట్రగతంగా రేపటి నుంచి ఉమ్మడి పరి జిల్లాలో 119 నియోజకవర్గ కేంద్రాలలో మాదిగ జేఏసీ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞత సభలు నిర్వహిస్తామని అన్నారు. బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనేక అస్తిత్వ ఉద్యమాలలో పిడమర్తి రవి పాత్ర వెలకట్టలేనిదని అన్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో విద్యార్థి జేఏసీ చైర్మన్గా ఉండే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారని తెలంగాణ రాష్ట్ర ఉద్యమం సుమారుగా ఐదు దశాబ్దాలుగా పైగానే జరిగిందని అలాంటి ఉద్యమాన్ని విజయతీరాలకు తీర్చిన ఘనత విద్యార్థి జేఏసీ చైర్మన్ గా పని చేసిన ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పీడమర్తి రవి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడం అదే ఉద్యమ స్ఫూర్తితో మూడు దశాబ్దాలకు పైగా జరిగిన మాదిగ వర్గీకరణ ఉద్యమంలో మరో కొత్త ఆలోచనతో తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కావాలి అని 2014 నుంచి సుమారు 11 సంవత్సరాలుగా తన జాతి కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప నాయకుడు పీడమర్తి రవి ఆధ్వర్యంలోనే తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు తొమ్మిది శాతం రిజర్వేషన్ రావడానికి స్వాగతిస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో కర్ణాటక ,పంజాబ్ రాష్ట్రాల వలె ఎస్సీ రిజర్వేషన్ల శాతం తెలంగాణ రాష్ట్రంలో పెరిగితే మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి వచ్చిన మాదిగ జాతి ఆణిముత్యం డాక్టర్ పిడమర్తి అని అన్నారు. పిడమర్తి రవి భవిష్యత్తులో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కోసం అనేక ఉద్యమాల్లో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ మీసాల మల్లేశం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ నరసింహ మాదిగ, మాదిగ విద్యార్థి చేసి చైర్మన్ డాక్టర్ రామగల సుందర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ బొమ్మెర స్టాలిన్, బిఎస్ఎఫ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మొగిలిగిద్ద ప్రసాద్, స్పోర్ట్స్ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షులు చాగంటి రాజేష్, మాదిగ చేసి గ్రేటర్ హైదరాబాద్ యూత్ అధ్యక్షులు చిరుమర్తి రాజు,బిఎస్ఎఫ్ ఉస్మానియా యూనివర్సిటీ ఇన్చార్జి కల్వకుర్తి శ్రీశైలం, ఉస్మానియా యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్ శివ, మాదిగ రాజకీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఒక్కలగడ్డ చంద్రశేఖర్, మాదిగ జేఏసీ గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జెర్రిపోతుల సాయన్న,రాష్ట్ర నాయకులు ఆరె కంటి శ్రీకాంత్, రింగు రాంబాబు, జోగు గణేష్ , జోగు నరేందర్, వేల్పుకొండ రామకృష్ణ,మీసాల మహేష్, శంకర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

### అధ్యక్ష అభ్యర్థి చంద్ర రెడ్డి విజ్ఞప్తి..





**కూకట్ పల్లి ఫిబ్రవరి 6 వెలుతురు:** కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలో నేడు ( శుక్రవారం) జరిగే సంక్షేమ సంఘం ఎన్నికల్లో బస్తీకి చెందిన ఇంటి యజమానులందరూ ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి అధ్యక్షుడిగా మరోమారు గెలిపించాలని ఊట్ల చంద్రారెడ్డి బస్తీ వాసులకు విజ్ఞప్తి చేశారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని ప్రతి ఒక్కరు తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. బస్తీలోని రోడ్ నెంబర్ 9 లో గల శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో పోలింగ్ జరుగుతుందన్నారు. స్టీరింగ్ కమిటీ సభ్యులు ఇచ్చిన ఐడి కార్డుతో పాటుగా ప్రభుత్వ గుర్తింపు కార్డు (ఆధార్ , డ్రైవింగ్ లైసెన్స్ ,ఓటర్ ఐడి )ఏదైనా ఒకటి వెంట తీసుకుని వచ్చి ఓటును వినియోగించుకోవాలని చంద్రారెడ్డి సూచించారు. ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో అధ్యక్షుడిగా మరోమారు గెలిపించాలని బస్తి వాసులకు చంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## నాణ్యత తో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలి

### -కార్పొరేటర్ కళ్లెం



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 6:**
హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి డివిజన్ లోని ఇన్ఫర్మేషన్ కాలనీలో జరుగుతున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను గురువారం నాడు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఈ పరిశీలనలో ఏఈ హేము నాయక్ ,కాలనీవాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ను కలిసిన ఈశా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జగ్గీ వాసుదేవ్

(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 6:**



ఈశా ఫౌండేషన్ (Isha Foundation) వ్యవస్థాపకులు సద్గురు జగ్గీ వాసుదేవ్ (Jaggi Vasudev) గురువారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. జూబ్లీహిల్స్ ముఖ్యమంత్రి నివాసం లో కలిసిన జగ్గీ వాసుదేవ్ ఈ సందర్భంగా ఈశా ఫౌండేషన్ కొనసాగిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాల గురించి ముఖ్య మంత్రి కి వివరించారు. అలాగే ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రత్యేక సహకారాలను అందించానున్నట్లుగా సీఎం తెలిపారు.

## తెలంగాణ హెల్త్ ఎడ్యుకేషన్ మరియు మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ యొక్క డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరించిన వైద్య, ఆరోగ్య & కుటుంబ సంక్షేమ శాఖ మాత్యులు దామోదర రాజనర్సింహ



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 06:**
తెలంగాణ హెల్త్ ఎడ్యుకేషన్ & మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ యొక్క డైరీ & క్యాలెండర్ ను వైద్య , ఆరోగ్య & కుటుంబ సంక్షేమ శాఖ మాత్యులు దామోదర రాజనర్సింహ గారి చేతుల మీదుగా గురువారం రోజున వారి క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ఈ డైరీ ఆరోగ్య సిబ్బందికి , చాలా ఉపయుక్తంగా ఉందని ఈ డైరీలో ఆరోగ్య కార్యక్రమాలపై సమగ్ర సమాచారాన్ని పొందుపరిచారని ఈ డైరీ ని ప్రతి ఒక్కరూ ఉపయోగించాలని కోరారు . ఈ డైరీలో వైద్య ఆరోగ్యశాఖ సంబంధించి గవర్నమెంట్ ఆర్డర్స్, క్లినికల్ ఎస్టాబ్లిష్ యాక్ట్ గురించి మరియు పిసి& PNDT యాక్టు గురించి సమాచారాన్ని పొందుపరిచారు, రాష్ట్రంలోని హెల్త్ ఎడ్యుకేటర్స్ & మీడియా ఆఫీసర్స్ ప్రజలలో ఆరోగ్య కార్యక్రమాలపై విస్తృతమైన ప్రచారాన్ని, అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కొప్పు ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల రాములు, జనరల్ సెక్రెటరీ కిరణ్ రెడ్డి, కోశాధికారి తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు రామాంజనేయులు , జాయింట్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు ,శంకర్, రేష్మ , పూర్ణిమ ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా విద్యా సంవత్సరం పూర్తి కాకముందే పై తరగతుల పుస్తకలు మరియు స్కూల్ యూనిఫామ్ మరియు 60% ఫీజు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- **అనంతుల రామ్మూర్తి గౌడ్ బీసీ విద్యార్థి యువజన సంఘాల జేఏసీ చైర్మన్**

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 06:**



ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి 2023-2024 విద్యా సంవత్సరం పూర్తి కాకముందే చివరి పరీక్షలు పూర్తి కాకముందే ఫలితాలు రాకముందుకే రాబోవు తరగతుల కోసమని ఆ తరగతులకు సంబంధించిన పుస్తకాలు మరియు ఐఐటి బుక్స్ మరియు యూనిఫాం మరియు ఆ తరగతికి సంబంధించిన 60% ఫీజు ని ముందుగానే చెల్లించాలని విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులు గురిచేస్తూ ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలను మూసివేయాలని వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని మరియు ఇప్పుడు చదువుతున్న పాఠశాల విద్యార్థికి విద్యార్థులు తల్లిదండ్రులకు నచ్చకపోతే మరొక పాఠశాలకు పోయే అవకాశం లేకుండా ముందుగానే విద్యార్థులను బ్లాక్ చేస్తూ ఎటు పోకుండా విద్యార్థులని అదే పాఠశాలలో చదివే లాగా బ్లాక్మెయిల్ చేస్తూ ఇబ్బందుల గురి చేస్తున్నారని ఇటువంటి పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల తరపున విద్యార్థులు యువజన సంఘాల జేఏసీ చైర్మన్ అనంతల రామ్మూర్తి గౌడ్ అధికారులను మరియు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే ఎన్ని కమిటీలు వేసినా సాక్షాత్తు విద్యా శాఖ మంత్రి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నా కూడా కార్పొరేట్ ఫీజుల నియంత్రణ మాత్రం చేయడంలో ఈ ప్రభుత్వం కూడా విఫలమైందని ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసి విద్యార్థులకు విద్యార్థులకు తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకాన్ని కలిగించి మంచి ఉత్తీర్ణత శాతాన్ని పెంచి సరైన సదుపాయాలు కల్పించే విధంగా నడపాల్సిన ప్రభుత్వం సంక్షేమ గురుకుల మరియు మోడల్ స్కూల్లో తదితర పాఠశాలల్లో రోజుకు 20 మంది చొప్పున ఆహారం వికటించి సరైన సదుపాయాలు లేక మరియు నానా రకాల ఇబ్బందులతో విద్యార్థులు గురిపోయేలకు వేలాడుతూ హాస్పిటల్ లో పడి చనిపోతున్నారని అయినా కూడా నిమ్మకు నీరెత్తినట్లుగా కూడా ఈ ప్రభుత్వానికి లేదని ఇది విద్యార్థి వ్యతిరేక ప్రభుత్వంగా అభివర్ణిస్తున్నామని మరియు విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ఇప్పటివరకు మంజూరు చేయకుండా ఉన్నత చదువులు చదవకుండా విద్యార్థుల చదువులకు అడ్డుపడుతున్న ఈ ప్రభుత్వానికి రాబోవు స్థానిక సంస్థలలో సరైన బుద్ధి చెబుతారని రామ్మూర్తి గౌడ్ అన్నారు రాబోయే విద్యా సంవత్సరానికి గాను ఇప్పుడే పుస్తకాలని విక్రయిస్తూ మరియు స్కూల్ యూనిఫామ్ లని విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి వేముల రఘురాం గౌడ్ మరియు నరేందర్ విజయ్ శ్రీనాథ్ నరేష్ బద్రి పాల్గొన్నారు

## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయ అంతర్జాతీయ ప్రచార కమిటీ చైర్మన్‌గా దయాకర్ రాజు



**శంకర్‌పల్లి వెలుతురు ఫిబ్రవరి 6**
శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో వెలసిన 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయ ఆల్ ఇండియా ప్రచార కమిటీ చైర్మన్ పదవి నుండి అంతర్జాతీయ ప్రచార కమిటీ చైర్మన్ గా దయాకర్ రాజు స్వామిని నియమిస్తూ గురువారం ఆలయ గౌరవ అధ్యక్షులు సదానందం గౌడ్, చైర్మన్ గోపాల్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ చైర్మన్ దయాకర్ రాజు మాట్లాడుతూ పూర్వము ఉన్నటువంటి పురాతన ఆలయం ఉన్నప్పటి నుండి ఇప్పటి వరకు 14 సంవత్సరాలుగా ఆలయ రాష్ట్ర అధ్యక్షుడిగా, ఆల్ ఇండియా కమిటీ చైర్మన్ గా విధులు నిర్వహించానని తెలిపారు. నేను ఆలయానికి చేసిన సేవలకు గుర్తుగా అంతర్జాతీయ చైర్మన్ గా నియమించారని పేర్కొన్నారు. దేశంలోనే కాకుండా, విదేశాలలో కూడా మహిమగల ఆలయ విశేష చరిత్రను ప్రతి ఒక్కరికి వివరిస్తానని తెలియజేశారు. ఇప్పటికే ఆలయానికి వేలల్లో భక్తులు వస్తున్నారని చెప్పారు. రానున్న రోజులలో శివాలయానికి లక్షల్లో భక్తులు వస్తారని దయాకర్ రాజు ధీమా వ్యక్తం చేశారు. అంతర్జాతీయ చైర్మన్ గా నియమించినందుకు ఆలయ కమిటీ సభ్యులకు, గ్రామస్తులకు దయాకర్ రాజు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సాయి శివ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్ కూడలిలో మరణించిన భవన నిర్మాణ కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలి.

### - జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 06:**
భవన నిర్మాణ దారుని నిర్లక్ష్యం వల్ల ఎల్బీనగర్ కూడలి సమీపంలో పిల్లర్ల నిర్మాణంలో పనిచేస్తున్న ఘటనలో మట్టికూలీ ఒకే కుటుంబంలో ముగ్గురు చనిపోవడం చాలా బాధాకరమని వారి కుటుంబానికి బీసీ సంక్షేమ సంఘం తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ దీనికి కారకులైన కాంట్రాక్టర్ ఆ యొక్క నిర్మాణ ఓనర్ పై చర్యలు తీసుకోవాలని అన్నారు.ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృత్యువాత పడడం అందులో వీరు నిరుపేద కూలీలని రెక్కాడితే గానీ డొక్కాడని బతుకులు వారివని వారి ఒక్కో కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని చెల్లించాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు.

## హిమాయత్ నగర్‌లో సిసి రోడ్డు మరమత్తులు

- **కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్**

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 06:**
హిమాయత్ నగర్ స్ట్రీట్ నెంబర్ 1 వన్ లో నాళాలు ఉన్న చెట్లను చాలా కాలంగా కటింగ్ చేయకపోవడంతో స్థానికులు కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ గారికి దృష్టికి తీసుకురావడం జరిగింది, అలాగే స్ట్రీట్ నెంబర్ 1లో సిసి రోడ్డు ప్రపోజల్ గురించని చెప్పడం జరిగింది. హిమాయత్ నగర్ డివిజన్లో చాలా రోడ్లు ఇలానే కుంగిపోయి ఉన్నాయని సీట్ నెంబర్ 7లో కూడా కొత్త రోడ్ ప్రపోజల్ పెట్టాము దాని శాంక్షన్ చేయించాలి అని చెప్పడం జరిగింది, మేడం గారు స్పందించి జోనల్ కమిషనర్ రవి కిరణ్ గారికి చెప్పడం జరిగింది, రవి కిరణ్ వెంటనే ఆర్టికల్చర్ డిపార్ట్మెంట్ వాళ్లకి చెప్పి చెట్లను తీయాలని చెప్పడం జరిగింది అలాగే సిసి రోడ్డు తొందరగానే శాంక్షన్ చేస్తామని చెప్పడం జరిగింది. ఈఈ రమేష్, ఏఈ పవన్, వర్క్ ఇన్స్పెక్టర్ రాము, కాంగ్రెస్ లీడర్స్ బింద్రా జెస్వల్, అక్షత్ జస్వాల్, జి ఆర్ సందీప్, శేఖర్, హితేష్, శివ, జగదీష్, తదితరులు పాల్గొనడం జరిగింది



# దేశ చరిత్రలో లిఖించదగ్గది వర్గీకరణ అమలు

- మాదిగల ఆర్ధనాదలను ఆలకించిన 'ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి'
- ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి
- దేశంలోనే దమ్మున్న ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతారు
- దశాబ్దాల పోరాటాలను, మాదిగల కల నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సుప్రీం తీర్పు అమలుకు తనతో పాటు ఒత్తిడి పెంచిన వారికి ధన్యవాదాలు
- మాదిగ, మాదిగ ఉప కులాల పిల్లల భవిష్యత్ కు బంగారు బాటలు
- మాదిగలు ఎప్పుడూ అండగా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అండగా ఉంటారు
- యావత్ తెలంగాణ రాష్ట్ర మాదిగ సమాజం తరపున కృతజ్ఞతలు తెలిపిన మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత మోత్కుపల్లి నరసింహులు



**హైదరాబాద్, వెలుతురు ఫిబ్రవరి 06:** మాదిగల మూడు దశాబ్దాల పోరాటం ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో చర్చ ప్రవేశపెట్టి ఆమోదించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, మంత్రివర్గానికి యావత్ తెలంగాణ మాదిగ సమాజం తరుపున మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నేత మోత్కుపల్లి నరసింహులు కృతజ్ఞతలు తెలిపారు. తనతోపాటు 30 సంవత్సరాల నుండి అలుపెరగని పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ, మేధావులకు ఎస్సీ వర్గీకరణకు పోరాడిన అమరవీరులకు అందరికీ మాదిగ సమాజం రుణపడి ఉంటుందన్నారు. చరిత్రలో లిఖించదగ్గ వర్గీకరణ అమలు సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయడానికి తనతో పాటు ఒత్తిడి పెంచిన సాధించిన మందకృష్ణ మాదిగకి, ఎస్సీ వర్గీకరణకు సహకరించిన కమిషన్లకు, ఏక సభ్య కమిషన్ కు, మంత్రివర్గ ఉపసంఘానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకి, శాసన సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. దశాబ్దాల పోరాటాలను, మాదిగల ఆర్ధనాదలను ఆలకించిన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా చెప్పినట్లుగానే ఇచ్చిన మాటకు కట్టుబడి మాదిగల పక్షాన నిలబడి మన జీవిత స్వప్నాన్ని నెరవేరుస్తున్న శుభ సందర్భంగా తెలంగాణ నలు మూలల్లో ఉన్న తెలంగాణ మాదిగ, మాదిగ ఉప కులాల సమాజం మొత్తం రుణపడి ఉంటుందన్నారు. భవిష్యత్ తరాలకు ఈ ఫలాలు అంది విద్యా, ఉద్యోగ, రాజకీయ, పారిశ్రామిక ఆర్థిక అభివృద్ధి రంగాలలో ముందుండి సమాజంలో పోటీపడే విధంగా భవిష్యత్ తరాలకు అందించటానికి మాదిగలు ఎప్పుడూ అండగా రేవంత్ ప్రభుత్వానికి అండగా ఉంటారని మోత్కుపల్లి తెలియజేశారు.

# నులి పురుగుల నివారణ పై సమావేశం: అదనపు కలెక్టర్




**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 6:** నులిపురుగుల నిర్మూలన దినోత్సవంలో భాగంగా గురువారం హైదరాబాదు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి సమన్వయకమిటీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ ముకుంద రెడ్డి తో పాటు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి హైదరాబాదు డాక్టర్ జే, వెంకటి లు మాట్లాడుతూ నులిపురుగుల నిర్మూలన నిర్మూలన దినోత్సవంను ఈనెల 10 నాడు ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి మాత్రలుమింగించడం,అందుబాటులో లేని వారికి 17 నాడు మాప్ అప్ డే రోజున మాత్రలు తిరిగి మింగించే ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని సంబంధిత అధికారులు పాల్గొంటారు. అలాగే శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, ఇంటర్మీడియట్,రైల్వే, కాలేజీలు, బీసీ, ఎస్సీ,ఎస్ టి, సంక్షేమ శాఖ అధికారులు అన్ని వసతి గృహాలలో,ఈ కార్యక్రమాన్ని నూటికి నూరు శాతం ఒకటి నుంచి 19 సంవత్సరాల వయసుగల పిల్లలందరికీ మాత్రలువేయవలసిందిగా ఆదేశించ డమైనది. జిల్లా వైద్య మరియు శాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో గత సంవత్సరం నూరు శాతం పిల్లలకు మాత్రలు అన్ని శాఖల అధికారుల సహకారంతో సాధించినాము ఈ సంవత్సరం కూడా ఆల్బెండజోల్ 400 ఎంజీ మాత్రలను విధిగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, మదరసాలు, కాలేజీలలో మాత్రలను మింగించుటలో పాఠశాలల యాజమాన్యం విధిగా సహకరించాలని కోరినారు. ముఖ్యంగా అన్ని అంగన్వాడి,పట్టణ ప్రాథమిక కేంద్రాలలో, బస్తీ దావకానల యందు, నూటికి నూరు శాతం మాత్రలు వేయవలసిందిగా కోరారు,అదేవిధంగా ఒకటి నుండి రెండు సంవత్సరాల వరకు సగం మాత్ర, మూడు సంవత్సరాల వరకు ఒక మాత్ర, మూడు సంవత్సరాలు పైబడిన వారికి పూర్తి మాత్ర వేయవలసిందిగా కోరారు, జిల్లాలో 614 పాఠశాలల యందు 107515 మంది పిల్లలు ప్రభుత్వ ఏడేదు పాఠశాలల యందు 111/31260 మంది పిల్లలు ఉన్నారు జిల్లా యందు 3863 విద్యా కేంద్రాల యందు 1017239 మంది పిల్లలు ఉన్నారు,ఈ కార్యక్రమంలో రోహిణి జిల్లా విద్యాధికారిణి, డాక్టర్ పద్మజ చీఫ్ మెడికల్ ఆఫీసర్, శ్రీధర్ అడిషనల్ ఎస్పీ, బి డబ్ల్యు ఓ, డి ఐ ఈవో, ప్రభుత్వ యాజమాన్యాలు, ఎస్బిహెచ్వోలు, నరసింహ, అంజయ్య , డి ఎం హెచ్ వో ఆఫీస్ సిబ్బంది, సంబంధిత అధికారులు , పాల్గొన్నారు.



## రాష్ట్రంలో రెండో విడత సమగ్ర కులగణన సర్వే జరిపి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి



- కులాల వారీగా ఉన్న జనాభాను రాష్ట్ర ప్రజల ముందు ఉంచాలి.
- బీసీ సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్

**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు ఫిబ్రవరి 06:** బీ.సీ లను రాజకీయంగా ఎదగకుండా అణచివేయడానికి కుట్రలు జరుగుతున్నాయని గురువారం నాడు బిసి యువజన సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం సమగ్ర కులగణన సర్వే నిర్వహించి బీసీల వివరాలు తక్కువ చేసి చూపించడం బీ.సి లను అవమానించడమేనని అన్నారు. గత ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి అందులో బీసీ జనాభా 51% అని చెప్పి వారి యొక్క వివరాలు ప్రభుత్వ వెబ్సైట్లో పెట్టడం జరిగింది. ఆ సర్వే చేసి 11 సంవత్సరాలు అయినా ఆ శాతం, పెరగాలి తప్ప తక్కువ కావడం అనుమానాలను కలుగజేస్తుందన్నారు.బీసీ లెక్కలను తక్కువ చేసి అగ్ర కులాల జనాభా ను ఎక్కువ చేసి చూపించడం ఇది బీసీ లను అమనిచడమే. ఈ.డబ్ల్యు.ఎస్ రిజర్వేషన్ల ను కాపాడడం కోసం లేని అగ్రకులాల జనాభా ను చూపించడం పెద్ద కుట్ర బిసిలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించక తప్పదు.ఇకనైనా ప్రభుత్వం రెండో విడత సమగ్ర కులగణన జరిపి సర్వేలో పాల్గొన్న కులాల వారీగా జనాభాను ప్రకటించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరారు.

## బడుగులను అడుగు కు తొక్కడమే కాంగ్రెస్ లక్ష్యమా

- మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 6** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన అరచేతి లో వైకుంఠం ల వుంది, ఎందుకంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సర్వే లో కంటే బీసీ ల జనాభా తగ్గియడం అంటే రాజకీయ పదవుల కోసం అగ్ర కులాల సంఖ్య ను పెంచి.. కింది కులాల జనాభా తగ్గించడం మమ్మల్ని అవమానించడమే . 60%ఉండాల్సిన బీసీ ల ను 46%కు తగ్గియడం, ఇది ఒక బోగస్ సర్వే, ప్రజలను మబ్బే పెట్టె సర్వే,గ్రామాల వారీగా కులాల జనాభాను ప్రభుత్వం చెప్పాలి. అదేవిదంగా 11% రిజర్వేషన్ లు రావాల్సిన మాదిగలకు 9%ప్రతిపదించాడం కాంగ్రెస్ కుట్రల రాజకీయాలకు నిదర్శనం గా వుంది. ఇట్టి తల తోక లేని సర్వే ని అమలు చెయ్యొద్దు అని రామన్నపేట మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్ గారు పేర్కొన్నారు.

# ఘనంగా ఉప్పల జన్మదిన వేడుకలు

- సంస్థాన్ ప్రజల కోసం ఉచితంగా అంబులెన్స్ సేవలు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి
- జన్మదినం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహణ

**సంస్థాన్ నారాయణపురం వెలుతురు ఫిబ్రవరి 06:** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి జన్మదినం సందర్భంగా నారాయణపురం గ్రామ ప్రజలకు అత్యవసర సేవలు అందించడం కోసం తన పుట్టినరోజు సందర్భంగా అంబులెన్స్ వాహనాన్ని గ్రామ ప్రజలకు అందించారు. అదేవిధంగా నవీన్ హాస్పిటల్ హస్తినాపురం వారి సహకారంతో ఫ్రీ హెల్త్ క్యాంప్ నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లింగస్వామి మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలను పార్టీలుగా విభేదించి చూడకుండా గ్రామ అభివృద్ధే లక్ష్యంగా సేవలు చేస్తూ ముందుకు వెళుతున్నాను అని అన్నారు.గ్రామ ప్రజలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్న లింగస్వామికి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు , కార్యకర్తలు , అభిమానులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కుంకుడు పాముల వాసికి డాక్టరేట్



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 6** మండలంలోని కుంకుడు పాముల గ్రామానికి చెందిన నిమ్మ రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆంధ్ర యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు. డాక్టర్ ఎల్.కృష్ణకాంత్ రెడ్డి,డాక్టర్ హిమబిందు పర్యవేక్షణలో రసాయన శాస్త్రంలో టోటల్ సింతసిస్ ఆఫ్ లాక్టోన్ కంటైనింగ్ నేచురల్ ప్రొడక్ట్స్ సుమాల్యాక్టిన్ ఏ. పాండన్ గోలైడ్ 1 అండ్ విట్టరీలైడ్ ఏ అనే క్యాన్సర్ పరిశోధనకు గాను డాక్టరేట్ పట్టా లభించింది. నిమ్మ రెడ్డి రాజశేఖర్ రెడ్డి తల్లిదండ్రులు బాల్రెడ్డి లక్ష్మమ్మలు. ప్రస్తుతం ఆయన అరజెన్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ లో అసిస్టెంట్ సైంటిస్ట్ గా పని చేస్తున్నారు. డాక్టరేట్ ను సాధించిన రాజశేఖర్ రెడ్డిని కుంకుడు పాముల గ్రామస్తులు అభినందించారు.

# స్కూల్ బస్ కింద పడి ఎల్ కే జీ విద్యార్థిని దుర్మరణం



**వెలుతురు, హయత్ నగర్, ఫిబ్రవరి 6:** రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగిన ప్రమాద సంఘటనలో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థిని( ఎల్ కె జీ)అదే పాఠశాల బస్సు కింద పడి మృతి చెందిన సంఘటన జరగడంతో తీవ్ర విషాదం చోటుచేసుకుంది, ఈ సంఘటన వివరాల్లోకి వెళ్తే హయత్ నగర్ లోని శ్రీ చైతన్య స్కూల్ లో ఎల్ కె జీ చదువుతున్న నాలుగు సంవత్సరాల విద్యార్థిని స్కూల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా విద్యార్థిని బస్సు వెనుక చక్రాల కింద పడిపోవడంతో తీవ్రంగా గాయపడి చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది, ఈ సంఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. హయత్ నగర్ పోలీసులు స్కూల్ బస్సు ప్రమాద సంఘటన పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు,అలాగే విద్యార్థిని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# వైద్యారోగ్య శాఖ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- హెల్త్ ఎడ్యుకేషన్ & మీడియా ఆఫీసర్స్ వ్యాధుల, చికిత్స ల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంలో కీలక పాత్ర.
- హెల్త్ ఎడ్యుకేషన్ ద్వారా ప్రజలకు ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను బాధ్యతతో ముందుకు తీసుకెళ్లాలి .
- మీడియా ఆఫీసర్స్ ల క్యాలెండర్ ఆవిష్కరణలో మంత్రి దామోదర్ రాజనర్సింహ పిలుపు.



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 06:** తెలంగాణ హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర దైనందిని (డైరీ), క్యాలెండర్ లను రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాదులోని తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ...రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోవడంలో, వ్యాధుల, చికిత్సల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంలో మీడియా ఆఫీసర్ల పాత్ర ఎంతో ముఖ్యమైనదన్నారు. హెల్త్ ఎడ్యుకేషన్ ద్వారా ప్రజలకు వైద్య ఆరోగ్య శాఖ చేపట్టిన కార్యక్రమాలను బాధ్యతతో ముందుకు తీసుకెళ్లాలని మంత్రి పిలుపునిచ్చారు. తెలంగాణ హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కొప్పు ప్రసాద్, కిరణ్ రెడ్డి, కోశాధికారి తిరుపతిరెడ్డి, సహ అధ్యక్షులు జక్కుల రాములు, ఉపాధ్యక్షులు రామాంజనేయులు, కటకం శంకర్, శ్రీనివాస్, రేష్మ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఫీజ్ రియంబర్స్మెంట్ డబ్బులు విడుదల చేయాలి.

- టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి నగిరికంటి గణేష్



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 6** గత నాలుగు సంవత్సరాల నుంచి ఫీజ్ రియంబర్స్మెంట్ డబ్బులు అందక సామాన్య విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు వాళ్ళ మనోవేదనను ఎవరికి చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నారు. కొంతమంది విద్యార్థులకు ప్లేస్మెంట్లో ఉద్యోగాలు వచ్చిన ఫీజ్ రియంబర్మెంట్ డబ్బులు కాలేజీలకు అందక యాజమాన్యం వాళ్లను పూర్తి డబ్బులి చెల్లించమని లేని యెడల మీ సర్టిఫికెట్లు ఇవ్వమని ఇబ్బందుల పాలు చేస్తున్నారు . రాజకీయ కోణం కలిగిన విద్యాసంస్థల యజమాన్యం అధికారులతో ఒప్పందం కుదుర్చుకొని వాళ్లకు రావలసిన రియంబర్స్మెంట్ డబ్బులను విడుదల చేపించుకుంటున్నారు దయచేసి గత ప్రభుత్వంలో కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేసిన తప్పిదాలు, ఈ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఈ విషయంపై దృష్టి సారించి విద్యార్థులకు వాళ్ల తల్లిదండ్రులకు అండగా ఉంటారని మనస్ఫూర్తిగా కోరుకుంటూ. ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకువచ్చింది. ఇప్పుడు కూడా ఈ పథకంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులు విడుదల చేయాల్సిందిగా కోరుచున్నాను. టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి నగరికంటి గణేష్.

# మందకృష్ణ మాదిగను కలిసిన నోముల కుమార్

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 6**



మండలం నీర్నెముల గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త నోముల కుమార్ గురువారం హైదరాబాద్ లో మంద కృష్ణ మాదిగను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పద్మశ్రీ అవార్డు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ ఎబీసీడీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగకు అండగా ఉంటామని తెలిపారు.



జిల్లా గ్రామీణాభివృద్ధి అధ్వర్యంలో నల్గొండ లోని శివాజీ సెంటర్ టిటిడి కళ్యాణ మండపంలో జరిగిన మిని సరస్ ఫెయిర్ లో కర్ర సాము చేస్తున్న సిరి చందన

**నల్లగొండ జిల్లా వెలుతురు ఫిబ్రవరి 06:**




జిల్లా గ్రామీణాభివృద్ధి అధ్వర్యంలో నల్గొండ లోని శివాజీ సెంటర్ టిటిడి కళ్యాణ మండపంలో జరిగిన మిని సరస్ ఫెయిర్ లో జానపద గీతానికి నృత్యం చేస్తున్న శృతిజ్ఞ

**నల్లగొండ జిల్లా వెలుతురు ఫిబ్రవరి 06:**

## శ్రీ చైతన్య స్కూల్ ముందు ధర్నా



**వెలుతురు, హయత్ నగర్, ఫిబ్రవరి 6:**
హయత్ నగర్ లోని శ్రీ చైతన్య స్కూల్ ఎల్ కే జీ విద్యార్థిని అదే పాఠశాల బస్సు వెనుక చక్రాల కింద పడి మృతి చెందిన సంఘటన పై స్థానిక కార్పొరేటర్ కళ్ళెం నవ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో స్కూల్ ముందు ఆందోళన నిర్వహించారు, ఈ సంఘటన పై పోలీసులు విచారణ జరిపి బాధ్యులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, అలాగే శ్రీ చైతన్య స్కూల్ కు పర్మిషన్ లేకుండా నడుపుతున్నారని ఆరోపించారు, అలాగే స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా స్కూల్ విద్యార్థిని మృతి చెందిన విషయం తల్లి తండ్రులకు తెలియ కుండానే పోస్టుమార్టానికి తరలించారని ఆరోపించారు, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని లేని పక్షంలో పాఠశాల ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు, అలాగే పాఠశాల పై విద్యాధికారుల పర్యవేక్షణ లేకుండా పోయిందని నవ జవన్ రెడ్డి ఆరోపించారు.

## ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలి





**కొల్చారం వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 6**
మండల కేంద్రమైన కొల్చారం గ్రామాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కొల్చారం లోని వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల దుకాణాన్ని పరిశీలించారు. అందుబాటులో ఉన్న యూరియా స్టాక్ ను తనిఖీ చేశారు. అనంతరం స్థానికంగా గల కోతుల చెరువు సమీపంలోని ఓ రైతు వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి డిజిటల్ క్రాఫ్ట్ బుకింగ్ నమోదు విధానాన్ని తనిఖీ చేశారు. ఇప్పటివరకు ఎంత విస్తీర్ణం ఆన్లైన్లో నమోదు చేశారని మండల వ్యవసాయ అధికారి శ్వేతా కుమారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్వేతా కుమారి, సొసైటీ చైర్మన్ నాగూర్ మనోహర్, సీఈవో కృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 06:**
అపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు అన్నారు. కోహీర్ మండలం చింతల్ ఘాట్ గ్రామానికి చెందిన నవీన్ కు వైద్య చికిత్స కోసం హైదరాబాద్లోని నిమ్స్ హాస్పిటల్కు సిఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 2 లక్షల విలువైన ఎల్ఓసిని ఎమ్మెల్యే మాణిక్ రావు మంజూరు చేయించారు. ఈ మేరకు గురువారం బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ఓసి అనుమతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఎల్ఓసిని మంజూరు చేయించిన ఎమ్మెల్యే మాణిక్ రావు కు, మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు కి , గ్రామ పార్టీ అధ్యక్షులు సలమోన్ కి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కృష్ణవేణి పాఠశాల ముందు విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన

**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 06:**
తమ పిల్లలకు నాణ్యమైన విద్యను బోధించడం లేదని ఓ పాఠశాల ఆవరణలో తల్లిదండ్రులు ఆందోళన చేసిన సంఘటన సంగారెడ్డి జిల్లా లో చోటు చేసుకుంది. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని అల్లీపూర్ కృష్ణవేణి పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు విద్యను సరిగ్గా బోధించడం లేదని ఆందోళన చేశారు. పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు తాగు నీరు అందుబాటులో లేదని, వాష్ రూమ్ లను సరిగ్గా శుభ్రం చేయడం లేదని,






పలు క్లాస్ రూమ్ లలో కిటికీ తలుపులు ఊడిపోయిన అలాగే క్లాసులను నడుపుతున్నారని, ఇలా సరైన వసతులు కల్పించకుండా యాజమాన్యం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని వారు ఆరోపించారు. పదవ తరగతి విద్యార్థులకు పూర్తిస్థాయిలో బోధన సిబ్బంది ని నియమించకపోవడంతో విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్ చదవడానికి కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యాబోధన కొనసాగిస్తూ ఫీజులు మాత్రం దోచుకుంటున్నారని మండిపడ్డారు. పాఠశాలలో వాష్రూమ్స్, తాగునీరు సక్రమంగా లేకపోవడంతో విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికి పలు మార్లు పాఠశాల ప్రిన్సిపల్ తదితరులకు తెలిపినా ఎలాంటి ఫలితం లేకుండా పోయిందని వారు పేర్కొన్నారు.సంఘటన స్థలానికి ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు చేరుకొని పాఠశాల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లి తండ్రులకు అక్కడి పాఠశాల సిబ్బందికి మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. అనంతరం పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లితండ్రులకు పాఠశాల చైర్మన్ కు వారి సమస్య లు చెపుతామని, అయన వచ్చి వారి సమస్య లను పరిష్కరిస్తారని నచ్చ చెప్పడం తో గొడవ సద్దుమణిగింది.

## ప్రభుత్వం చిరుధాన్యాల పంటలకు సబ్సిడి కేటాయించి ధరలు పెంచాలి

- ఈశ్వరయ్య పటేల్, రైతు



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 06:**
25వ పాత పంటల జాతరలో భాగంగా ఈ రోజు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండలంలోని బిడకన్నె గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఉదయం 11.30ని.లకు గ్రామ పెద్దలు, స్కూల్ టీచర్లు, స్కూల్ పిల్లలు కలిసి ఊరేగింపుగా వచ్చి బండ్లకు పూజలు చేసి జాతరను ప్రారంభించినారు. జాతరలో భాగంగా ఆటపాటలతో, విత్తనాలతో అలంకరించిన బండ్ల ఊరేగింపును గ్రామంలోని వీధి వీధి యందు కొనసాగింది. ఈ జాతరలో గ్రామానికి చెందిన చిన్న, పెద్ద అందరు కలిసి జాతరలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వినయ్ కుమార్ డిడియస్ గారు మాట్లాడుతూ డిడియస్ సంఘాలు సురువై 40 సంవత్సరాలు అవుతుంది. గత 25 సంవత్సరాలుగా పాత పంటల జాతర చేస్తున్నాము. మన తిండి, మన ఆరోగ్యం, మన భూములు, మన పశువులు మంచిగా ఉండాలి అనే ఉద్దేశంతో ఈ జాతర్లు చేస్తున్నాము. 2023వ సంవత్సరంను చిరుధాన్యాల సంవత్సరాముగా ప్రభుత్వం ప్రకటించింది. మన భూముల్లో చిరుధాన్యాల పంటలైనటువంటి కొర్రలు, సజ్జలు, తైదలు, జొన్నలు, ఇటువంటివి పెట్టుకోవడం వల్ల బి.పి, షుగర్, గుండె జబ్బుల నుండి మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. సర్కార్ ఎరువులు వాడడం వలన భూములు బలం కోల్పోతున్నాయి. అందువల్ల మన భూముల్లో పెంట ఎరువులు, కషాయాలు వేసుకోని భూమిని, వాతావరణాన్ని కాపాడుకోవాలి అన్నారు. రమేష్, పంటల యాజమాన్య శాస్త్రవేత్త, డిడియస్ కెవికె మాట్లాడుతూ రైతులు ఏ విధంగా పంటలు పండించుకోవాలి అనేది డిడియస్ కెవికె శాస్త్రవేత్తలు ట్రైనింగ్ ఇస్తారు. మట్టి పరీక్షలు చేయించుకోవాలి. విత్తనాలు కాపాడుకోవాలి, పెంట ఎరువులు, సేంద్రీయ ఎరువులు వేసి పంటలు పండించాలి. పశువుల గురించి ట్రైనింగ్ కూడా ఇస్తాము, డిడియస్- కెవికె యందు పశువుల డాక్టర్ కూడా అందుబాటులో ఉంటారు అన్నారు. అనంతరం ఈశ్వరయ్య పటేల్ రైతు మాట్లాడుతూ చిరుధాన్యాలు తగ్గిపోతున్నాయి, పత్తి పంట ఎక్కువగా పెడుతున్నారు. చిరుధాన్యాలు పెడితే ధర తక్కువగా ఉన్నది. ప్రభుత్వం చిరుధాన్యాల పంటలకు సబ్సిడి కేటాయించాలి. చిరుధాన్యాల ధరలు పెంచాలి అన్నారు. చివరగా శాంతమ్మ, సంఘం మెంబర్ మాట్లాడుతూ బిడకన్నెలో కొత్త కోడండ్ల సంఘం నడిపిస్తున్నాము, మా ఊర్లో అన్ని రకాల పనులు నడిచినాయి. నడుస్తున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో జాతర కోఆర్డినేటర్లు వినయ్ కుమార్, మంజుల, గ్రామ సూపర్వైజర్ జనరల్ నర్సమ్మ, డిడియస్ సిబ్బంది విజయలక్ష్మి, పూలమ్మ, అనురాధ, అల్లోల్ నర్సమ్మ, చిన్న నర్సమ్మ, చంద్రమ్మ, శ్రీలయ, ప్రహ్లాద్, నర్సిములు, బాలయ్య, సంపత్, డిడియస్ కెవికె వంటల యాజమాన్య శాస్త్రవేత్త, రమేష్ మరియు స్కూల్ టీచర్లు, స్కూల్ పిల్లలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా నూతన అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ కి సన్మానం

**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 06 :**
శంకరంపేట్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా వోల్దాస్ మల్లేష్ గౌడ్ ను రాష్ట్ర నాయకత్వం నియమించగా జిల్లా పార్టీ కార్యాలయంలో పెద్ద శంకరంపేట బిజెపి మండల అధ్యక్షుడు కోణం విట్టల్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు బొకేలతో ఘనంగా సత్కరించారు.. అనంతరం పేట మండల అధ్యక్షుడు కోణం విట్టల్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ బిజెపి రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ప్రజా సమస్యలపై పోరాడటానికి మెదక్ జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీని అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యేలా పని చేస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు ఓబీసీ సెల్ అధ్యక్షులు బండల శ్రావణ్.. కృష్ణ తదితరులు పాల్గొన్నారు..



## రాష్ట్రస్థాయి మహిళా న్యాయవాదుల క్రీడా పోటీల్లో బెల్లంపల్లి న్యాయవాది ప్రథమ విజేతగా నల్లుల సంగీత న్యాయవాది

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06:**
ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ స్టేడియం లో ఫిబ్రవరి 1,2 తేదీల్లో జరిగిన మూడో రాష్ట్రస్థాయి మహిళా న్యాయవాదుల క్రీడా పోటీల్లో బెల్లంపల్లి న్యాయవాద సంఘానికి చెందిన మహిళా న్యాయవాది నల్లుల సంగీత పాల్గొన్నారు. రాష్ట్రంలో పలు జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో న్యాయవాదులు పోటీలో పాలుగొన్నారు. పోటాపోటీగా జరిగిన పోటీల్లో చెస్ లో మరియు పాటల పోటీలో ప్రథమ విజేతగా నల్లుల సంగీత నిలవటం జరిగింది మిగతా ఆటల్లో ద్వితీయ విజేతగా నిలవటం జరిగిందన్నారు. బెల్లంపల్లి న్యాయవాది నల్లుల సంగీత గెలుపు ఎంతో గర్వకారణం అని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిప్ప మనోహర్ జనరల్ సెక్రటరీ సంగతి రాజేష్ మిగతా బార్ సభ్యులు కొనియాడారు. నల్లుల సంగీత న్యాయవాది బెల్లంపల్లి కోర్ట్ లో జూనియర్ సివిల్ జడ్జి ముఖేష్ సమక్షంలో బార్ అసోసియేషన్ తరపున ఘనంగా సన్మానం జరిపించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిప్ప మనోహర్, జనరల్ సెక్రటరీ సంగతి రాజేష్, ఏజీపీ చొప్పదండి శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు ఎల్. రాము కే. బాలకృష్ణ న్యాయవాదులు ఏ. రాజన్న ఎస్. సాయి కుమార్ సందీప్, ఎండీ. జుబైర్ స్టాఫ్ రవూఫ్ లు పాల్గొన్నారు.



## నేటి లక్ష డప్పుల వేల గొంతుల ప్రదర్శన వాయిదా

- **జిల్లా ఉపాధ్యక్షుడు జైరాజ్ మాదిగ వెల్లడి...**



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 06:**
మహా జననేత మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శన సంస్కృతిక కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపి వేయడం జరిగిందని మహాజన సోషలిస్టు పార్టీ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు జైరాజ్ మాదిగ తెలిపారు. మందకృష్ణ మాదిగ రాబోయే రెండు మూడు రోజుల్లో మరో కార్యక్రమానికి పిలుపునివ్వబోతున్నారని దానికి మరిన్ని వేల డబ్బులను కొనుగోలు చేసి ప్రదర్శనకు సిద్ధంగా ఉండాలని వారు కోరారు. ఎస్సి వర్గీ కరణపై అసెంబ్లీ తీర్మానం చేసిన రాష్ట్ర ప్రభుత్వం మాదిగల జనాభా కంటే రిజర్వేషన్ తక్కువ కేటాయిం చారని జనాభా దామాషా ప్రకారం మాదిగలకు రావలసిన రిజర్వేషన్ సుమారుగా 10 నుంచి 11 శాతం రావాలి కానీ తెలంగాణలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 32 లక్షలకు పైగా ఉన్న మాదిగలకు తొమ్మిది శాతం కేటాయించటం బాధాకరమని మండిపడ్డారు.

## అంగన్వాడీ భవనాన్ని పంచాయతీ కార్యదర్శికి అప్పగించిన ఆర్ఐ యాదిలాల్



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 06:**
గత కొన్ని సంవత్సరాల క్రితం రాష్ట్ర ప్రభుత్వం నిధులతో నిర్మించిన అంగన్వాడీ భవనం పూర్తై వినియోగంలో లేకుండా నిరుపయోగంగా ఉంది. అదే అదనుగా తీసుకున్న పోకిరీలు, యువకులు ఇతర కార్యకలాపాలకు వాడుకుంటున్న విషయాన్ని శేకపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి మండల తహేసిల్దార్, శేకపూర్ గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారి రవీందర్ దృష్టికి తీసుకెళ్లారు. గురువారం నాడు గ్రామ ప్రత్యేక అధికారి రవీందర్ ఆదేశాల మేరకు మండల రెవెన్యూ ఇన్స్ పెక్టర్ యాదిలాల్, గ్రామీణ అసిస్టెంట్ సబ్ ఇన్స్ పెక్టర్ చౌరవతో గ్రామ పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్ పుణ్యమ్మ ల చేతులకు అంగన్వాడీ భవనం తాళం చెవులను అప్పగించారు. ఈ సందర్భంగా మండల రెవెన్యూ ఇన్స్ పెక్టర్ యాదిలాల్ మాట్లాడుతూ తహేసిల్దార్ రవీందర్ ఆదేశాల మేరకు గత కొద్ది సం రాల క్రితం నిర్మించి వినియోగంలో లేని భవనాన్ని పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి చేతుల్లో భవనం తాళం చెవిలను ఇవ్వడం జరిగిందని. ప్రభుత్వం ఆధీనంలో ఉన్న భవనంలో ఎవరు కూడా ఇక్కడ కార్యకలాపాలు సాగడనికి వీల్లేదని, ప్రభుత్వ ఆదేశాలను కాదని వస్తే చట్టరీత్య చర్యలు తప్పవని అన్నారు.

## మాణిక్ నివాసంలో శివ స్వాముల పడి పూజా కార్యక్రమం...





**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 06:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని శాంతినగర్ కాలనీ లో మాణిక్, కృష్ణ స్వాముల అధ్వర్యంలో శివ స్వాముల పన్నెండు మెట్ల పడి పూజ కార్యక్రమం శివ స్వాములు భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభంగా నిర్వహించారు. ముందుగా రుద్రా భిషేకం నిర్వహించి అనంతరం శివ స్వాములు పన్నెండు మెట్ల పూజ కార్యక్రమం నిర్వహించి భక్తి శ్రద్ధలతో భజన కార్య క్రమం లో నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమానికి శివ స్వాములు మదికుంట, సూరారం, సదాశివపేట, హొతి(కె), జహీరాబాద్ చుట్టు ప్రక్కల గ్రామ శివ స్వాములు పాల్గొని భక్తితో శ్రద్ధలతో భజన కార్యక్రమాలు నిర్వహించారు. శివ స్వాముల పడి పూజ్య కార్యక్రమానికి విచ్చేసిన భక్తులు శివ స్వాముల భజనలో నిమగ్నమయ్యారు. శాంతి నగర్ మాణిక్ స్వామి, కృష్ణ స్వాముల నివాసంమంత శివనామ స్మరణతో మారుమోగింది. పూజా కార్యక్రమం అనంతరం శివ స్వాములకు, భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మలు స్వామి, కన్న, రాజశేఖర్ స్వామి, రవి, హరికృష్ణ స్వామి, నరేష్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాల్లో వ్యక్తిత్వం ముఖ్యం

- **విజయసాయి రాజీనామాపై జగన్**

**అమరావతి,ఫిబ్రవరి6( వెలుతురు):**
వైకాపాను వీడిన రాజ్యసభ ఎంపీలపై ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ స్పందించారు. రాజకీయాల్లో వ్యక్తిత్వం, విశ్వాసం ముఖ్యమన్నారు. ప్రలోభాలకు లొంగో, భయపడో వ్యక్తిత్వం తగ్గించుకుంటే ఎలా.. అని ప్రశ్నించారు. విజయసాయిరెడ్డి సహా పార్టీ నుంచి వెళ్లిపోయిన అందరికీ ఇదే వర్తిస్తుందన్నారు. ఇంకా ఒకరో.. అరో వెళ్లిపోయేవాళ్లుంటే వాళ్లకైనా అంతేనని వ్యాఖ్యానించారు. వైకాపా నేడు ఉందంటే అది నాయకుల వల్ల కాదని చెప్పారు.

# వర్గీకరణను అడ్డుకుంటాం

- మాల, మాల ఉప కులాలు



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06:**
రాష్ట్ర ప్రభుత్వం తొందరపాటుతో చేపడుతున్న ఎస్సీల వర్గీకరణను బేషరతుగా అడ్డుకుంటామని, మాలలు, మాల ఉపకుల సంఘాల నాయకులు అన్నారు. గురువారం మంచిర్యాల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున నిరసన దీక్షను చేపట్టారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్గీకరణ కోసం అత్యవసరంగా అసెంబ్లీ ఏర్పాటు చేసి, చర్చించిన సందర్భంగా, వర్గీకరణను వ్యతిరేకిస్తున్నామని వారన్నారు, అన్నదమ్ముల్లా, కలిసి ఉన్న మాల, మాదిగలను విభజించి రాజకీయ పబ్బం గడుపుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు జ్ఞానోదయం కావాలని నిరసన దీక్ష చేపట్టామని అన్నారు.సుప్రీంకోర్టు వెల్వరించిన తీర్పులో భాగంగా ఇప్పటివరకు ఏ రాష్ట్రంలో వర్గీకరణ అమలు చేయలేదని, అలాంటిది తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు ఇంత తొందరపాటు నిర్ణయం తీసుకుంటున్నారో అర్థం కావడం లేదని, వర్గీకరణ నిర్ణయాన్ని పునరాలోచించకపోతే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మాలలు అందరూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తామని హెచ్చరించారు. గతంలో కాంగ్రెస్ పార్టీని మాలలే ముందుండి అత్యధిక మెజార్టీతో ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేశారని గుర్తు చేశారు. ఇటీవల చేపట్టిన కుల గణన తప్పుల తడకలా ఉందని, తిరిగి కుల గణన చేపట్టాలని, అప్పటివరకు వర్గీకరణ అంశాన్ని పక్కకు పెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గజెల్లీ లక్ష్మణ్, కుంభాల రాజేష్, భూపెల్లి మల్లయ్య, మాలెం చెన్నయ్య, ఆసాది మధు, బడుగు తిరుపతి, బడికెల సమ్మయ్య, మద్దెల గోపి, పైడిమల్ల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టును వాక్ అవుట్ చేసిన బార్ అసోసియేషన్ సభ్యులు

- **న్యాయవాదులపై దాడులు సిగ్గుచేటు బెల్లంపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు చిప్ప మనోహర్**



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06:**
మంగళవారం రోజున వరంగల్ జిల్లా హనుమకొండ బార్ అసోసియేషన్ సభ్యుడు గంధం శివా పైన హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ సీతారాం రెడ్డి బృందం దాడి చేసి బలవంతంగా పోలీసు వెహికల్ లో ట్రాఫిక్ స్టేషన్ తీసుకు వెళ్లడం జరిగింది. ఈ విషయంపై ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్, తెలంగాణ రాష్ట్రం పిలుపుమేరకు గురువారం రోజున కోర్టు విధులు బహిష్కరించాలని నిర్ణయించినారు. బెల్లంపల్లి బార్ అసోసియేషన్ విధులను బహిష్కరించామని చెప్పారు. బెల్లంపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు చిప్ప మనోహర్ మాట్లాడుతూ న్యాయవాదులపై దాడులు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఒక న్యాయవాదిపై పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దురుసుగా ప్రవర్తించడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా కోర్టును బహిష్కరించామన్నారు. వెంటనే న్యాయవాదిపై దాడి చేసిన పోలీసులను వెంటనే ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

# భరోసా సెంటర్ ద్వారా బాధిత మహిళలకు రక్షణ, భరోసా..

- **భరోసా సెంటర్ వార్షికోత్సవ సందర్భంగా బాధితులకు ఆర్థిక సహాయం**



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06:**
రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ లో బాధిత మహిళలు, బాలికలకు వైద్యం, కౌన్సిలింగ్, అన్ని రకాల సేవలు అందించడంతో పాటు వారికీ పోలీస్ అండగా ఉందనే మనోధైర్యం కల్పించడం కోసం ఏర్పాటు చేసిన భరోసా సెంటర్ ప్రారంభించి సంవత్సరా కాలం అవుతున్న సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అట్టి కార్యక్రమం కు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి హాజరై బాధితులతో మాట్లాడి వారికీ ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..భరోసా కేంద్రం ద్వారా బాధిత మహిళలు, బాలికలకు న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. భరోసా కేంద్రాలలో దేశంలోనే తెలంగాణ ముందంజలో ఉందని తెలిపారు. భరోసా సహాయ కేంద్రాలు సమగ్రమైన సహాయాన్ని అందించడానికి మరియు ఆపదకు లోనైన వారికి పోలీస్ స్టేషన్లకు, ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించడానికి ఏర్పాటు చేయబడ్డాయి. హింస మరియు లైంగిక వేధింపులకు గురైన పిల్లలు, స్త్రీలు మరల ఇటువంటి వాటి బారిన పడకుండా చూడడమే భరోసా సెంటర్ యొక్క ముఖ్య లక్ష్యం అన్నారు. లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళాల కు లేదా బాలికలకు సంబంధించిన కేసు పోలీస్ స్టేషన్ లో నమోదు కాబడిన సమయం నుండి బాధితులకు అండగా ఉంటూ వారి మానసిక పరిస్థితి గురించి తెలుసుకుంటూ వారికి భరోసా కల్పిస్తూ మరియు భరోసా సెంటర్ల గురించి అందరికీ అవగాహన కల్పిస్తున్న భరోసా సెంటర్ సిబ్బందిని సిపి అభినందించారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., ఏసీపీ జి. కృష్ణ, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, పెద్దపల్లి ఎస్ఐ లు లక్ష్మణ్ రావు, మల్లేష్ లు, భరోసా సెంటర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత మహిళలకు రక్షణ భరోసా

- **మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్.**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06:**
బాధిత మహిళలు, బాలికలకు వైద్యం,కౌన్సిలింగ్, అన్ని రకాల సేవలు అందించడంతో పాటు, వారికి పోలీస్ అండగా ఉందనే మనోధైర్యం కల్పించడం కోసం ఏర్పాటు చేసింది భరోసా కేంద్రమని, భరోసా కేంద్రాన్ని, ప్రారంభించి ఏడాది పూర్తి అయిన సందర్భంగా, గురువారం వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించామనీ, మంచిర్యాల డిసిపి భాస్కర్ అన్నారు. ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు, భరోసా కేంద్రం ద్వారా బాధిత మహిళలు, బాలికలకు న్యాయం జరిగేలా చూడడానికే, భరోసా కేంద్రాన్ని నిర్వహిస్తున్నామని, భరోసా కేంద్రాలలో దేశంలోనే తెలంగాణ ముందంజలో ఉందని అన్నారు. భరోసా సహాయ కేంద్రాలు, సమగ్రమైన సహాయాన్ని అందించడానికి, ఆపదకు లోనైన వారికి పోలీస్ స్టేషన్లకు, ఆసుపత్రులకు, దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించడానికి ఏర్పాటు చేయబడ్డాయని, హింస మరియు లైంగిక వేధింపులకు గురైన పిల్లలు, స్త్రీలు, మళ్లీ వాటి బారిన పడకుండా చూడడమే భరోసా కేంద్రం ముఖ్య ఉద్దేశం అన్నారు. లైంగిక వేధింపులకు గురైన బాధిత



మహిళలకు, బాలికలకు సంబంధించిన కేసు పోలీస్ స్టేషన్ లో నమోదు కాబడిన సమయం నుండి బాధితులకు అండగా ఉంటూ, వారి మానసిక పరిస్థితి తెలుసుకుంటూ, వారికి భరోసా కల్పిస్తూ, భరోసా కేంద్రం గురించి, అందరికీ అవగాహన కల్పిస్తున్న భరోసా కేంద్రం సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్,రూరల్ సీఐ అశోక్,మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, సీసీసీ నస్పూర్ ఎస్ఐ సుగునాకర్, మంచిర్యాల టౌన్ ఎస్ఐ వినీత,మంచిర్యాల జిల్లా షి టీమ్ ఎస్ఐ హైమ,షి టీమ్ సిబ్బంది,భరోసా సెంటర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరం పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

- **ముగ్గురు పేకాట రాయుళ్ళ అరెస్ట్**
- **13120/- రూపాయల నగదు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం**
- **ఐదుగురు జూదాగాళ్ల పరారీ**



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06:**
రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్ (ఐజి) ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు సీఐ రాజ్ కుమార్ , టాస్క్ ఫోర్స్ ఎస్ఐలు ఉపేందర్, లచ్చన్న, టాస్క్ ఫోర్సు సిబ్బంది కలిసి లక్షెట్టి పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోదెల గ్రామం పత్తి చేను ఏరియాలోని పోదలలో కొంతమంది జూదరులు రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై ఆకస్మిక దాడి నిర్వహించి పేకాట ఆడుతున్న ముగ్గురు పేకాట రాయుళ్ళని పట్టుకుని వారి వద్ద నుండి 13120/- రూపాయల నగదు, మూడు సెల్ ఫోన్లు ని స్వాధీనం చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం లక్షెట్టి పేట్ పోలీస్ వారికి అప్పగించడం జరిగిందన్నారు. నిందితుల వివరాలు 1) రావుల.రవి, 2) తనుగుల ప్రశాంత్, 3) ఎగ్గడి సత్తయ్య పరారిలో వున్నవారు 4). రావుల మహేష్, 5) బలరాం, 6) నల్లాపు తిరుపతి, 7) రమేష్, 8) కుమ్మరి మహేష్ వారారీ లో ఉన్న పేకాటరాయలను త్వరలోనే పట్టుకొని కోర్టులో ప్రవేశపెడతామన్నారు

# త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06:**
వేసవి కాలం సమీపిస్తున్నందున జిల్లాలో త్రాగునీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో నిరంతరంగా నీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారి, మిషన్ భగీరథ అధికారి లతో కలిసి ఎ.ఈ.లు, మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో వేసవిలో త్రాగునీటి సరఫరా నిర్వహణ చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలంలో జిల్లాలోని ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా నిరంతరాయంగా సరఫరా చేసే విధంగా కార్యచరణ రూపొందించి అమలు చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలోని మంచిర్యాల, నస్పూర్ మున్సిపాలిటీలలోని వార్డులకు అవసరమైన మేరకు త్రాగునీటిని అందించాలని, పైప్లైన్ల మరమ్మత్తులను గుర్తించి త్వరితగతిన పూర్తి చేసి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. మిషన్ భగీరథ కార్యక్రమంలో పైప్లైన్ల లీకేజీ కారణంగా కలుషిత నీరు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అనుమానిత నీటిని పరీక్షించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అమృత్ 2.0 పథకం క్రింద చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేసి వేసవి కాలంలో నీటిని అందించేందుకు సిద్ధం చేయాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, త్రాగునీటిని అందించే ఓవర్హెడ్ ట్యాంక్లను సమయానుసారంగా శుభ్రపరచాలని, మున్సిపల్ పరిధిలోని వార్డులలో ప్రతి ఇంటి నుండి ప్రతి రోజు తడి చెత్త, పొడి చెత్తలను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని తెలిపారు. గత 3-4 సంవత్సరాలుగా జిల్లాలో త్రాగునీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి పూర్తి వివరాలతో నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లితండ్రులను పట్టించుకోని పిల్లలపై వేటు...

**కుమారులు పట్టించుకోవడం లేదని సీపీకి పిర్యాదు చేసిన తల్లితండ్రులు**




**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06:**
రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయానికి పోతారం గ్రామం, ముత్తారం మండలం, పెద్దపల్లి జిల్లాకి చెందిన గుజ్జుల సాయిలు, గుజ్జుల చిలకమ్మా అను ఇద్దరు వచ్చి తమకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కలరు. అందులో పెద్దకొడుకు మల్లికార్జున్ ఆర్మీ లో ఉద్యోగం చేస్తున్నాడు. ఇతనిపై కి 2 ఎకరాల పొలం, చిన్న కొడుకు రమేష్ విద్యుత్ శాఖ లో లైన్ మెన్ గా పని చేస్తున్నాడు. ఇతని పేరు పై 1 1/2 ఎకరాలు భూమిని తల్లితండ్రులు రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. అట్టి పొలం కొనడానికి 10 లక్షల రూపాయలు అప్పు చేయడం జరిగింది అని ఇప్పుడు మేము అప్పు కట్టే పరిస్థితిలో లేము మరియు కుమారులు మా గురించి పట్టించుకోవడం లేదు. కనీసం నిత్య అవసరాల నిమిత్తం ఖర్చులు కూడా చూసుకోవడం లేదని సిపికి ఫిర్యాదు చేయగా వాళ్ళ సమస్య తెలుసుకొన్న సీపీ , వారి కుమారులని పిలిపించి సమస్య తెలుసుకొని తొందరగా వారి సమస్య చట్ట ప్రకారంగా పరిష్కరించేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినాడు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... వృధ్యాప్యంలో ఉన్న తల్లిదండ్రుల విషయంలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా పార్లమెంటు ఓ చట్టాన్ని రూపొందించింది అని వృద్ధ తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం, మెయింటెనన్స్ యాక్ట్ 2007 పేరుతో దీన్ని అమలులోకి తీసుకొచ్చారు. కేంద్రం రూపొందించిన చట్టానికి అనుగుణంగా వివిధ రాష్ట్రాల్లో నిబంధనలు రూపొందించారు అన్నారు.

# ఎఆర్ ఎస్ఐ ఆత్మహత్య

- **కుటుంబ కలహాలే కారణమని అనుమానం**

**ములుగు,ఫిబ్రవరి6( వెలుతురు):**
గోవిందరావుపేట మండలం ప్రసాలో నివాసం ఉంటున్న ఏఆర్ ఎస్ఐ సుర్ణపాక లక్ష్మీనర్సు (36) ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఎస్ఐ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జిల్లాలో గురువారం కలకలం సృష్టించింది. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలోని 15వ బెటాలియన్‌కు చెందిన లక్ష్మీనర్సు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బయ్యారం పోలీస్‌స్టేషన్‌లో ఏఆర్ ఎస్ఐగా పని చేస్తున్నారు. కుటుంబంతో ములుగు జిల్లా గోవిందరావుపేట పస్రాలో నివాసం ఉంటున్నారు. ఆయన స్వస్థలం కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు మండలం మాణిక్యారం. ఆయన నివాసంలో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. చుట్టుపక్కలవారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దాంతో పస్రా ఎస్ఐ కమలాకర్ సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం కోసం ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబ కలహాలతోనే ఆయన ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లుగా పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఇదిలా ఉండగా.. మృతుడి భార్య సునీత గోవిందరావుపేట మండలంలోనే ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నది. వీరిద్దరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే, భార్యాభర్తల మధ్య బుధవారం గొడవ జరిగిందని.. దాంతో భార్యను ఇంటి నుంచి ఎస్ఐ గెంటి వేశారని.. దాంతో ఆమె హన్మకొండలోని బంధువుల ఇంటికి పిల్లలతో కలిసి వెళ్లినట్లు సమాచారం. ఇందుకు సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# జగన్‌వి ఉత్తర కుమార ప్రగల్భాలు

- **30 ఏళ్లు అధికారం అంటూ పగటి కలలు**
- **మండిపడ్డ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది**

**కడప,ఫిబ్రవరి6( వెలుతురు):**
మళ్లీ అధికారంలోకి వస్తాం.. జగన్ 2.0 వేరుగా ఉంటుంది.. ఈసారి అధికారంలోకి వస్తే 30 ఏళ్లు మనదే పాలన ఉంటుందంటూ వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఎదురుదాడి చేశారు. వైఎస్ జగన్ ప్రతిపక్ష హోదా కోల్పోయారు. 30 ఏళ్ల నా పాలన, 175 /175 ఎమ్మెల్యే, 25/25 ఎంపీలు అనే వారు అంటూ ఎద్దేశా చేశారు.. ఇక, ఢిల్లీ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకోబోతోంది.. ఇక, ఏపీలో వికసిత భారత్ ద్వారా నీకు రాజకీయం లేకుండా చేస్తాం అంటూ హెచ్చరించారు.. నా వెంట్రుక కూడా పీకలేరు అనుకుంటున్నారు.. అయితే, అభివృద్ధి ద్వారా నీకు భవిష్యత్ లేకుండా చేస్తాం అన్నారు.. నేను బటన్ నొక్కా.. బటన్ నొక్కా అని చెబుతున్న జగన్.. బటన్ నొక్కి ప్రజలకు బటర్ మిల్క్ ఇచ్చాడు అంటూ సెటైర్లు వేశారు. ఇక, వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో గుండెపోటు అన్నారు.. వైఎస్ అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేయడానికి పోలీసులు వెళ్తే అడ్డుకున్నారు.. వైఎస్ జగన్ రెప్పకు దెబ్బతగిలితే అది హత్య, మీ చిన్నాను హత్య చేస్తే కనపడదా..? అంటూ నిలదీశారు ఆదినారాయణరెడ్డి.. జమ్మలమడుగులో మా గ్రామానికి చెందిన వ్యక్తి ఎదో చేస్తే అది నేను చేశాను అట? అసాంఘిక కార్యకలాపాలు చేయించే వ్యక్తిని చెప్పుతో కొడతా.. అంటూ హెచ్చరించారు.. నేనే పోలీసులులను అదేశించా? అసాంఘిక కార్యకలాపాలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరాను అన్నారు.. నా కార్యకర్తలకు ఉద్యోగాలు కోసం పోరాడుతున్నాను.. అంతే తప్ప నేను పరిశ్రమలకు పెట్టే వారికి వ్యతిరేకంగా పని చేయలేదని స్పష్టం చేశారు.. వాల్తేరు డివిజన్ కాదని, విశాఖ కు రైల్వే డివిజన్ ఇచ్చాం.. దవోస్ లో చర్చలు జరిగాయి.. 10 వేల కోట్లతో కడపకు స్టీల్ ఎ÷-లాంట్ రాబోతోంది.. జగన్ ను ఏకాకిని చేస్తాం అని ఆదినారాయణరెడ్డి అన్నారు. జలజీవన్ మిషన్ కు భారీగా నిదులు తెచ్చాం? జగన్ సార్ ది పెద్ద అంగడి, అవినాష్, పెద్దిరెడ్డి, విజయ సాయి రెడ్డి వీళ్లది సూపర్ మార్కెట్, మిగిన వైసీపీ వారిది చిల్లర అంగడి అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించిన జగన్

- **ఇరిగేషన్ డైరీ అవిష్కరణలో మంత్రి నిమ్మల**

**విజయవాడ,ఫిబ్రవరి6( వెలుతురు):**
ఏపీ ఇరిగేషన్ ఎన్జీవోస్ అసోసియేషన్ డైరీను మంత్రులు నిమ్మల రామానాయుడు, సత్య కుమార్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గత అయిదేళ్ళ పాలనలో ఇరిగేషన్ శాఖతో పాటు అన్ని వ్యవస్థలనూ వైసీపీ భ్రష్టుపట్టించిందని మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో ముఖ్యమంత్రి చేయని విధ్వంసం గత ఐదేళ్లలో జరిగిందన్నారు. డ్రెయిన్స్ , గేట్లు, షట్టర్లు, లాక్స్, రోప్స్ కు గ్రీజు వంటి కనీస మైంటనేన్స్ కూడా చేయలేదన్నారు. గత పాలనలో జరిగిన నష్టాలు పూడ్చడానికి మంత్రులు, ఉద్యోగులు డబుల్ వర్క్ చేయాల్సి వస్తోందని అన్నారు. ఈ క్రమంలోనే 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఒకటి రెండు సంవత్సరాల్లో హంద్రీనీవా, వెలిగొండ, చింతలపూడి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వంటి ప్రాధాన్యత ప్రాజెక్టులు పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చే శక్తి ఇరిగేషన్ శాఖకే ఉందని పేర్కొన్నారు.

# సరికొత్తగా పరీక్షాపే చర్చా కార్యక్రమం

- ఫిబ్రవరి 10న ఢిల్లీ భారత్ మండపం వేదిక
- ప్రధానితో పాటు దీపికా పదుకొనే జగ్గీవాసుదేవ్ తదితరుల రాక



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి6( వెలుతురు):**
విద్యార్థుల్లో పరీక్షలంటే భయాన్ని పోగొట్టేందుకు ప్రధానమంత్రి ఏటా 'పరీక్షా పే చర్చ' కార్యక్రమాన్ని నిర్వహిస్తోన్న మోడీ...ఈ ఏడాది కూడా ఫిబ్రవరి 10న దిల్లీలోని భారత్ మండపం టౌన్ హాల్‌లో ఏర్పాటుచేశారు. అయితే, ఎప్పటి మాదిరిగా కాకుండా ఈసారి 'పరీక్షా పే చర్చ 2025 ను కొత్త ఫార్మాట్‌లో సరికొత్తగా నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది ప్రధాని మోదీతో పాటు బాలీవుడ్ నటీనటులు, ఇతర రంగాల ప్రముఖులు కూడా ఇందులో పాల్గోనున్నట్లు అధికారులు వెల్లడించారు. సద్గురు జగ్గీ వాసుదేవ్, నటీనటులు దీపికా పదుకొణె , విక్రాంత్ మస్సే, భూమి పడ్నేకర్, దిగ్గజ బాక్సర్ మేరీ కోమ్, పారా అథ్లెట్ అవని లేఖరా, రచయిత రుజుతా దివేకర్, ఎడెల్‌వీస్ మ్యూచువల్ ఫండ్ సీఈఓ రాధికా గుప్తా, మానసిక నిపుణురాలు సోనాలీ సబర్వాల్, ఫుడ్ ఫార్మర్ రేవంత్ హిమత్‌సింగ్కా, టెక్నికల్ గురూజీ గౌరవ్ చౌధరీ వంటి ప్రముఖుల పాడ్‌కాస్ట్ ఎపిసోడ్స్‌ను ప్రదర్శించనున్నారు. వీరు తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకుని వారిలో స్ఫూర్తి నింపనున్నారు. పరీక్షా పే చర్చ కోసం గతేడాది డిసెంబర్ 14న రిజిస్ట్రేషన్లు ప్రారంభం కాగా... జనవరి 24 ఉదయం 10గంటల వరకు వరకు దేశవ్యాప్తంగా 9.72 లక్షల మంది విద్యార్థులు, 1.01లక్షల మంది టీచర్లు, 24,289 మంది తల్లిదండ్రులు రిజిస్టర్ అయినట్లు అధికారులు వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. ఈ ఈవెంట్‌లో పాల్గొనేందుకు 2500 మందిని ఎంపిక చేస్తారు. వారికి కేంద్ర విద్యాశాఖ నుంచి పీపీసీ కిట్‌లు అందిస్తారు. పరీక్షా పే చర్చలో పాల్గొనేవారిని ఎంపిక చేసేందుకు ఆన్‌లైన్ మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలతో ఓ పోటీ నిర్వహిస్తారు. ఎంపికైన విద్యార్థులు ప్రధానితో నేరుగా జరిగే చర్చా కార్యక్రమంలో పాల్గొంటారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు మోదీ సమాధానమిస్తారు. విద్యార్థులకు తగిన సూచనలు చేస్తారు.

# చాపకింద నీరులా డ్రగ్స్ అమ్మకాలు

- మాదాపూర్‌లో డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**హైదరాబాద్,ఫిబ్రవరి6( వెలుతురు):**
హైదరాబాద్ మహానగరంలో డ్రగ్స్ విక్రయం చాప కింద నీరులా విస్తరిస్తోంది. పోలీసులు సైతం ముమ్మర తనిఖీలు నిర్వహించానా.. ఈ డ్రగ్స్ విక్రయం మాత్రం ఆగడం లేదు. ప్రభుత్వం సైతం డ్రగ్స్ అంశంలో కఠిన వైఖరి అవలంబిస్తోంది. కానీ డ్రగ్స్ విక్రయాలు మాత్రం ఆగడం లేదు. మాదాపూర్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, వ్యాపారస్తులే లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తిని ఎస్ఓటీ పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి 11 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని మాదాపూర్ పోలీసులకు అప్పగించారు. మరోవైపు డ్రగ్ విక్రయిస్తున్న ఒలివర్ అలియాస్ జాన్సన్‌ను అరెస్ట్ చేశామని టాస్క్ ఫోర్స్ డీసీపీ సుధీంద్ర బుధవారం హైదరాబాద్‌లో వెల్లడించిన విషయం విదితమే. హైదరాబాద్‌లో డ్రగ్స్ సరఫరా చేయడానికి డ్రగ్ పెడర్లు వచ్చినట్లు తమకు సమాచారం అందిందని చెప్పారు. ఈ నేపథ్యంలో లంగర్ హౌస్ పోలీసులతో కలిసి నార్కోటిక్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించారన్నారు. దీంతో డ్రగ్స్ కేసులో ఆఫ్రికాకి చెందిన ముగ్గురు డ్రగ్స్ నిందితులను అరెస్ట్ చేశామని వివరించారు. 2009లో జాన్సన్ అలియాస్ జాన్.. బిజినెస్ వీసాపై ఇండియాకు వచ్చాడని.. అతడి వీసా గడువు 2013లో ముగిసిందని తెలిపారు. ఇండియా వచ్చిన అనంతరం అతడు డ్రగ్స్ సరఫరా చేస్తూ వస్తున్నాడని పేర్కొన్నారు. ఢిల్లీ నుండి బెంగళూరుకు బల్క్‌లో డ్రగ్స్ సప్లై చేసేవాడని చెప్పారు. నైజీరియన్స్‌తో పరిచయం చేసుకొని హైదరాబాద్, బెంగళూరుకు డ్రగ్స్ సప్లై చేస్తున్నాడని వివరించారు. వారి వద్ద నుంచి1300 గ్రాముల ఎండీఎంఏ, రూ. 1.60 కోట్లు డ్రగ్స్ సీజ్ చేశామన్నారు. అలాగే నిందితుడు ఒలివర్ అలియాస్ జాన్సన్‌ను కస్టడీలోకి తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇక రోమియో అనే పాత నేరస్తుడిని సైతం అరెస్ట్ చేశామన్నారు. వీసా గడువు ముగిసిన సెల్ వేస్టార్.. హైదరాబాద్‌లోనే ఉంటున్నారని డీసీపీ సుధీంద్ర వివరించారు.

# కులగణనను రీ సర్వే చేయాలి

- బిఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని డిమాండ్



**హైదరాబాద్,ఫిబ్రవరి6( వెలుతురు):**
ప్రభుత్వం కులగణనను రీ సర్వే చేయాలని, రెండోసారి సర్వే చేస్తే ప్రజల్లో ఎలాంటి అయోమయం ఉండదని బిఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సికింద్రాబాద్ పద్మారావునగర్‌లో గురువారం పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంతో తలసాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన సర్వే తప్పులతడకగా ఉందన్నారు. సర్వే లెక్కలలో ఎలాంటి స్పష్టత లేదన్నారు.ప్రజలలో అనేక అనుమానాలు ఉన్నాయని తెలిపారు.'2014లో కేసీఆర్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే కంటే 2024 లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన సర్వే లో 62 లక్షల మంది జనాభా తగ్గింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి ఎన్నికల లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. ఎస్సీ వర్గీకరణ విషయంలో ఉన్న అయోమయాన్ని తొలగించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. అని తలసాని అన్నారు.

# కులగణనపై విపక్షాల విమర్శలు తిప్పికొట్టాలి

- పీసీసీ కార్యవర్గం రూపకల్పనపై సలహాలు తీసుకున్నాం
- పార్టీ నిర్మాణం, పథకాల అమలుపై పరిపూర్ణంగా చర్చించాం
- ఈ నెలలోనే రెండు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తాం
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి




**హైదరాబాద్,ఫిబ్రవరి6( వెలుతురు):**
కులగణనపై విపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని వాటిని తిప్ఇకొట్టాలని కాంగ్రెస్ నిర్ణయించిందని పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఎమ్మెల్యేలకు సూచించామని అన్నారు. పీసీసీ కార్యవర్గం రూపకల్పనపై సలహాలు తీసుకున్నట్లు వెల్లడించారు. పార్టీ నిర్మాణం, పథకాల అమలుపై పరిపూర్ణంగా చర్చించాం. రాష్ట్ర ఆదాయం, అప్పులు, వ్యయంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించాం. ఫిబ్రవరిలో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తాం. బహిరంగ సభలకు అధిష్ఠానం నేతలను ఆహ్వానించేందుకే దిల్లీ వెళ్తున్నాం. ఎమ్మెల్యేలు డిన్నర్ సమావేశాలు నిర్వహించుకోవటం తప్పేమీ కాదని కూడా అన్నారు. సీఎల్పీ సమావేశం ముగిసిన అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ మీడియాతో మాట్లాడారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికలు, ఎస్సీ వర్గీకరణ, కులగణన సర్వే, బడ్జెట్ అంశాలపై ప్రధానంగా చర్చించామని తెలిపారు.'స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహం, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై చర్చించాం. సమావేశంలో ఎమ్మెల్యేలు కూడా వారి అభిప్రాయాలు చెప్పారు. పథకాలను ప్రజలకు వివరించాలని సీఎం సూచించారు. సుమారు మూడు గంటలకు పైగా సుదీర్ఘంగా జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలను చర్చించామని అన్నారు. ఈ క్రమంలో సమావేశంలో చర్చించిన అంశాల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. .స్వతంత్ర భారతదేశ చరిత్రలో మొదటిసారిగా కులగణన చేపట్టామని... రాహుల్ గాంధీ ఆశయం మేరకు పరిపూర్ణంగా సర్వే చేసి ఎవరు ఎంత సంఖ్యలో ఉన్నారో తేల్చామని అన్నారు. వాస్తవాలు తెలియక బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని అన్నారు. బీఆర్ఎస్ బీసీ సంఘాలను తప్పుదోవ పట్టిస్తోందని మండిపడ్డారు. చాలా అంశాలపై సీఎల్పీ సమావేశం జరిగిందని.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై డిప్యూటీ సీఎం భట్టి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని అన్నారు. సూర్యాపేటలో కులగణన జరిగిన తీరుపై బహిరంగ సభ నిర్వహించ నున్నామని.. ఈ సభకు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలను ఆహ్వానించటానికి ఢిల్లీ వెళ్తున్నామని అన్నారు. ఈ సమావేశం ద్వారా ఎమ్మెల్యేలకు ఉన్న అనుమానాలు నివృత్తి చేశామని అన్నారు. బీజేపీ పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకే కేటిఆర్ ఢిల్లీ వెళ్లారని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

# బిజెపి పాలన లో దళిత సంక్షేమానికి నిధుల కోత

- కుల దురంకార హత్యల పై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి.
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దళిత హక్కుల పోరాట సమితి మారుపాక అనిల్ కుమార్




**రాజన్న సిరిసిల్ల వెలుతురు ఫిబ్రవరి 06:**
కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత సంక్షేమానికి నిలుతుల కోత తో పాటు, దళితులపై దాదులు కొనసాగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం దళితుల రాజ్యాంగ హక్కుల ఉల్లంఘనపై దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నాయి అన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అన్నారు . దళిత హక్కుల పోరాట సమితి (%ఐఎూా%) రాజన్న సిరిసిల్ల జిల్లా సమావేశం మంద సుదర్శన్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశం కి డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాకార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు ముఖ్యఅతిథిగా హాజరై న్నారు. అనంతరం అనిల్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగ భద్రతలు, దళితుల భద్రత మరియు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు, వారి జనాభాకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు, ప్రమోషన్లలో రిజర్వేషన్లు మరియు అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమం. దీర్ఘకాలిక సామాజిక ఉద్యమం ద్వారా దళితులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కులను ఏర్పాటు చేయడమే లక్ష్యం కోసం దీర్ఘకాలిక ఉద్యమాల ద్వారా మాత్రమే సాధించుకోగలుగుతామని అన్నారు . దళిత కుటుంబాలు పరిమిత విద్య ద్వారా కొన్ని ఉద్యోగాలను పొందగలుగుతుండగా, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వం ప్రైవేటీకరించడం ద్వారా ఈ వాళ్లకు ఉపాధి అవకాశాలు లేకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రైవేటీకరణను నిలిపివేయాలి. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలి.సామాజికంగా గుర్తింపు లేని దళితులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించడమే సబ్‌ప్లాన్ ఉద్దేశం. అయితే ప్రభుత్వం ఈ నిధులను దళితుల ప్రత్యేక కార్యక్రమాలపై దృష్టి పెట్టకుండా సాధారణ కార్యక్రమాలకు మళ్లిస్తోంది. అసైన్డ్ భూములు కాంగ్రెస్ ప్రభుత్వాల్లో ఇచ్చినవేనని అన్నారు. 1977లో ప్రభుత్వం రూపొందించిన చట్టం ప్రకారం అసైన్డ్ భూములను విక్రయిం చడం, కొనుగోలు చేయడం, బ్యాంకులలో తనఖా పెట్టుకోవడానికి, బహుమతిగా ఇవ్వడానికి అవకాశం లేకపోవడంవలన పేదలు, అసైన్డ్ రైతులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు .ఈ అసైన్డ్ భూములపై దశాబ్దకాలంగా గా డి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తున్నరు చెప్పారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో సహా మిగతా పార్టీలు సైతం అసైన్డ్ భూములకు పూర్తిహక్కులు కల్పిస్తామని హామీ ఇచ్చాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన మేరకు బీసీ,ఎస్సీ, ఎస్టీ, పేద ఆసైన్డ్ రైతులకు మేలు జరిగేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం ఆయన కోరారు. గత ప్రభుత్వం లో దళితుల నుండి అభివృద్ధి పేరుతో లాగేసుకున్న భూమికి భూమి తిరిగి దళితులకి ప్రభుత్వ భూములను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కులాంతర వివాహితులకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నేటికీ 128 కులదురహంకారాత్యలు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో ఆర్ రవి సంధుల నరసన్న సవలపెల్లి మల్లేశం, బాబు కమలాకరు, శ్రీనివాస్, నరసన్న, నాగరాజు, లక్ష్మణ్ ఇతరులు పాల్గొన్నారు.

# నామినేషన్ వేసిన బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య..

- ఉద్యోగ, ఉపాధ్యాయల వ్యతిరేక ప్రభుత్వాలుగా బి ఆర్ ఎస్, కాంగ్రెస్ లు....
- జీతాలు తప్ప ఏ సౌకర్యాలు పొందలేని స్థితిలో ఉద్యోగ ఉపాధ్యా యులు.....
- ఎమ్మెల్సీ బిఆర్ఎస్, కాంగ్రెస్ లకు అవకాశం ఇచ్చారు, ఒక్కసారి బీజేపీ కి అవకాశం ఇవ్వండి...




**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 06:**
కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్ , మెదక్ టీచర్స్ ఎమ్మెల్సీబిజెపి అభ్యర్థి మల్క కొమరయ్య గురువారం రోజున కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి , జిల్లా కలెక్టర్ పమేల సత్పతి కి నామినేషన్ పత్రాలు సమర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య మాట్లాడుతూ గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక ప్రభుత్వాలుగా మారాయన్నారు . ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో రెండు ఎకరాల ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులు కేవలం జీతాలు పొందుతున్నారే తప్ప ఏ సౌకర్యాలు పొందడం లేదన్నారు. ముఖ్యంగా ఉద్యోగ విరమణ చెందుతున్న ఉపాధ్యాయులకు పెన్షన్, గ్రాట్యూటీ, జిపిఎఫ్, సరెండర్ లీవ్ డబ్బులు, పిఆర్ సి ఇచ్చే స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదన్నారు. బిఆర్ఎస్ , కాంగ్రెస్ ఎమ్మెల్సీలు ఏనాడు కూడా ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల కోసం కొట్లాడింది లేదు, శాసనమండలిలో మాట్లాడింది లేదన్నారు. ఆ రెండు పార్టీలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం ఇచ్చినందున జరగబోయే ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే గొంతుక నవుతానన్నారు. అనంతరం కరీంనగర్లోని ఎమ్మెల్సీ ఎన్నికల కార్యాలయంలో బిజెపి ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కరీంనగర్ బిజెపి టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, శాంతి కుమార్ , జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి లు మాట్లాడారు. జరగబోయే ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు చేపట్టాల్సిన కార్యక్రమాల పై తగిన సూచనలు చేస్తూ, దిశానిర్దేశం చేశారు. నామినేషన్ కార్యక్రమంలో మాజీ టీచర్స్ ఎమ్మెల్సీ జనార్దన్ రెడ్డి, తపస్ రాష్ట్ర అధ్యక్షులు హనుమంత రావు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, నిజామా బాద్ జిల్లా మాజీ అధ్యక్షులు బసవ లక్ష్మీ నరసయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శితాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, నాంపల్లి శ్రీనివాస్, నరహరి లక్ష్మారెడ్డి , దండు కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.


# సుపారీ గ్యాంగ్‌తో మమత హత్య

- కేసును ఛేదించిన పోలీసులు




**కరీంనగర్,ఫిబ్రవరి6( వెలుతురు):**
కరీంనగర్ జిల్లాలో జరిగిన మహిళ హత్య కేసును పోలీసులు ఛేదించారు. బెల్లంపల్లికి చెందిన మమతను జనవరి 27న హత్య చేసి కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కొండన్నపల్లి శివారులో పడేసిన విషయం తెలిసిందే. వివాహేతర సంబంధమే మమత హత్యకు కారణమని పోలీసులు నిర్ధరించారు. ఈ కేసుకు సంబంధించి ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.వివరాల్లోకి వెళ్తే.. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం కాసిపేటకు చెందిన మమత.. జనవరి 27న తన కుమారుడితో కలిసి బెల్లంపల్లి నుంచి కారులో బయలుదేరింది. ఆ తర్వాత కరీంగనర్ జిల్లా కొండనపల్లి శివారులో శవమై కనిపించింది. తల్లితో పాటు ఉన్న నాలుగేళ్ల బాలుడు ధ్రువ కనిపించకుండా పోయాడు. స్థానికంగా ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో నిందితులు పరారైన కారు నంబర్ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. చివరికి చెన్నైలోని ఒక లాడ్జిలో బాలుడు క్షేమంగా ఉన్నట్లు సమాచారం రావడంతో పోలీసులు అక్కడికి వెళ్లి సంరక్షణలోకి తీసుకున్నారు. బాలుడిని అతని నానమ్మకు అప్పగించారు. నిందితుల ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలుగా ఏర్పడి పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు. ప్రాథమిక దర్యాప్తులో లభించిన ఆధారాల ప్రకారం వివాహేతర సంబంధమే హత్యకు కారణమని నిర్ధరించారు. ఆ దిశగా దర్యాప్తు చేపట్టారు. మమత.. భర్తతో విడిపోయి సింగరేణి ఉద్యోగి భాస్కర్‌తో కలిసి ఉంటుందని గుర్తించారు. మమతకు భారీగా డబ్బు ఇస్తున్నాడని భాస్కర్ కుటుంబం తీవ్ర ఆగ్రహంతో ఉండేది. ఈ క్రమంలోనే భాస్కర్ కుటుంబ సభ్యులు రూ.5 లక్షలు సుపారీ ఇచ్చి మమతను హత్య చేయించినట్లు పోలీసులు తేల్చారు. భాస్కర్ సోదరి, ఆమె స్నేహితుడు రఘు, సుపారీ కిల్లర్ కల్యాణ్, భాస్కర్ తండ్రి, అక్క సమీప బంధువును అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# తలసేమియా బాధితుల కోసం 15న మ్యూజికల్ నైట్




**అమరావతి,ఫిబ్రవరి6( వెలుతురు):**
తలసేమియా బాధితుల సహాయం కోసం ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఈ నెల 15న విజయవాడలో మ్యూజికల్ నైట్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ ఆధ్వర్యంలో మ్యూజికల్ నైట్ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమాల వివరాలను నారా భువనేశ్వరి, తమన్ మీడియాకు వివరించారు. విజయవాడలో జరగనున్న మ్యూజికల్ నైట్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హాజరుకానున్నారు ఈ షో తాను చేయడం చాలా సంతోషంగా ఉందని మ్యూజిక్ డైరెక్టర్ తమన్ అన్నారు. నారా భువనేశ్వరి ఈ కార్యక్రమం చేయాలి అని తనను అడిగారని.. తలసేమియా భాదితులకు సహాయం కోసం అని చెప్పగానే తాను వెంటనే ఈ కార్యక్రమంకి వస్తా అని చెప్పానన్నారు. నారా భువనేశ్వరి తనపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద కార్యక్రమం తనకు అప్పగించారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రం కోసం పగలు రాత్రి పని చేస్తున్నారని, ఈ షో ద్వారా వచ్చే ప్రతి రూపాయి తలసేమియా భాదితులకు వెళ్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ ఆధ్వర్యంలో ఈనెల 15 న విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో యుఫోరియా మ్యూజికల్ నైట్ జరుగుతుందని నారా భువనేశ్వరి తెలిపారు. తలసేమియా బాధితుల సహాయార్థం ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేడుక నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ హాజరవుతున్నారని చెప్పారు. సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు అని ఎన్టీఆర్ నమ్మారని, ఎన్టీఆర్ స్ఫూర్తితో ఎన్టీఆర్ ట్రస్టు ఏర్పాటు జరిగిందని ఆమె అన్నారు. రక్తదానం చాలా మంది జీవితాలను నిలబెడుతుందని.. రక్తదానం కార్యక్రమాల్లో అందరూ పాల్గొనాలని ఆమె పిలుపిచ్చారు. తలసేమియా బాధితులు శ్వాస తీసుకోడానికి కూడా ఇబ్బంది పడతారని నారా భువనేశ్వరి అన్నారు. వారి కోసమే ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆమె మరొకసారి స్పష్టం చేశారు.

# ఏపీ ప్రబలుతున్న వింత వ్యాధి

**అమరావతి,ఫిబ్రవరి6( వెలుతురు):**
తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని కోళ్లలో ప్రస్తుతం ఒక వింత వ్యాధి వ్యాపిస్తోంది. దాదాపు 4 లక్షల కోళ్లు ప్రభావితమయ్యాయి. సమాచారం అందుకున్న పశువైద్య శాఖ అధికారులు కోళ్ల ఫారాలలో తనిఖీలు నిర్వహించారు. కోళ్ల నుండి రక్త నమూనాలను సేకరించి విజయవాడ, భోపాల్‌లోని పరీక్షా కేంద్రాలకు పంపారు. గత మూడు వారాల్లో, ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి ప్రాంతంలో తెలియని వైరస్ కారణంగా లక్షకు పైగా కోళ్లు చనిపోయాయి. మరణానికి ఖచ్చితమైన కారణం ఇంకా తెలియలేదు. అధికారులు ఇది వైరస్ అయి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. టీకాలు లేకపోవడం, సరైన నిర్వహణ లేకపోవడం వల్లే ఈ మరణాలు సంభవించి ఉండవచ్చని నివేదికలు సూచిస్తున్నాయి. గుడ్లు పెట్టిన నిమిషాల్లోనే కొన్ని కోళ్లు చనిపోయాయని రైతులు తెలిపారు. ఈ వైరస్ ఇతర కోళ్లలో వేగంగా వ్యాపించి, కోళ్ల పెంపకందారులకు పెద్ద నష్టాన్ని కలిగించింది. ఈ విషయంపై ఏలూరు జిల్లా డిప్యూటీ డైరెక్టర్ టి. గోవింద రాజు మాట్లాడుతూ, గత మూడు వారాలలో ఒకే ప్రాంతంలో 35,000 కోళ్లు చనిపోయాయన్నారు. చనిపోయిన కోళ్లను సురక్షితంగా పూడ్చిపెట్టడానికి పశువైద్య అధికారులను వెంటనే పంపించినట్లు తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లోని నివాసితులు కోళ్ల మాంసం తినకూడదని సూచించారు.

# నకిలీ యాప్స్‌తో మోసాలు

- ఖాతాదారులను హెచ్చరించిన ఎల్ఐసి




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి6( వెలుతురు):**
ఫేక్ యాప్స్‌తో అప్రమత్తంగా ఉండాలంటూ ప్రభుత్వరంగ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎల్ఐసి తన పాలసీదారులకు సూచించింది. తమ పేరు మీద నకిలీ యాప్స్ సర్క్యులేట్ అవుతున్నట్లు దృష్టికి రావడంతో తాజాగా పబ్లిక్ అడ్వైజరీని జారీ చేసింది. అలాంటి యాప్స్ వలలో పడొద్దని సూచించింది. 'ఎల్ఐసీ ఇండియా పేరు మీద కొన్ని నకిలీ మొబైల్ అప్లికేషన్లు చెలామణి అవుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. కాబట్టి పాలసీహోల్డర్లు, కస్టమర్లు అప్రమత్తంగా ఉండాలి. ఎల్ఐసీ ఇండియా అధికారిక వెబ్‌సైట్, ఎల్ఐసీ డిజిటల్ యాప్, ఎల్ఐసీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఇతరమార్గాల ద్వారా లావాదేవీలు జరపాలి' అని సూచించింది. ఇతర మార్గాల ద్వారా చేసే చెల్లింపులకు ఎల్ఐసీ బాధ్యత వహించబోదని స్పష్టంచేసింది. ఎల్ఐసీ అధికారిక యాప్‌ను గుర్తించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటే.. వెబ్‌సైట్‌లోకి వెళ్లి సంబంధిత లింక్‌పై క్లిక్ చేసి మీకు కావాల్సిన యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపింది. నకిలీ యాప్స్ అని గమనిస్తే ఫిర్యాదు చేయాలని సూచించింది.

# తెలంగాణలో పీఈ సెట్, ఎడ్ సెట్ షెడ్యూల్

- వివరాలు వెల్లడించిన ఉన్నత విద్యామండలి

**హైదరాబాద్,ఫిబ్రవరి6( వెలుతురు):**
తెలంగాణలో పీఈ సెట్, ఎడ్ సెట్ షెడ్యూల్‌ను ఉన్నత విద్యా మండలి ప్రకటించింది. మార్చి 12న పీఈ సెట్ నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. మార్చి 15 నుంచి మే 24 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అపరాధ రుసుంతో మే 30 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకొనేందుకు అవకాశం కల్పించినట్లు ఉన్నత విద్యా మండలి తెలిపింది. జూన్ 11 నుంచి 14 వరకు తెలంగాణ పీఈ సెట్ పరీక్షలు జరగనున్నాయి. తెలంగాణ ఎడ్‌సెట్ నోటిఫికేషన్‌ను కాకతీయ వర్సిటీ విడుదల చేసింది. మార్చి 10న ఎడ్‌సెట్ నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. మార్చి 12 నుంచి మే 13 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వర్సిటీ ప్రకటనలో పేర్కొంది. జూన్ 1న ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్షలు జరగనున్నాయి.

# గాజాను పూర్తిగా స్వాధీనం చేసుకుంటామనలేదు

- కేవలం నిర్మాణ పనులకు మాత్రమే చేస్తామన్నాం
- విమర్శల నేపథ్యంలో శ్వేతసౌదం వివరణ

**వాషింగ్టన్,ఫిబ్రవరి6( వెలుతురు):**
గాజాను స్వాధీనం చేసుకొని అభివృద్ధి చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం సర్వత్రా సంచలనం సృష్టించింది. దీనికితోడు అక్కడి పాలస్తీనా వాసులను శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలించేస్తామని బాంబు పేల్చారు. దీనిని పలు వర్గాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో అమెరికా నాలుక కరుచుకుంది. దీనిపై వివరణ ఇచ్చుకుంది. ముఖ్యంగా మిత్ర దేశాలైన సౌదీ, జోర్డాన్‌లు కూడా దీనిని వ్యతిరేకించాయి. దీంతో అమెరికా ప్రభుత్వం నష్టనివారణ చర్యలు చేపట్టింది. తాజాగా శ్వేతసౌధం ప్రతినిధి కారోలైన్ లెవెట్టి దీనిపై స్పందిస్తూ ట్రంప్ వ్యాఖ్యల అర్థాన్ని వివరించారు. తాత్కాలికంగా మాత్రమే వారిని ఇతర ప్రాంతాలకు మారుస్తామని చెప్పారు. 'ట్రంప్ దీనిని చాలా స్పష్టంగా చెప్పారు. పాలస్తీనా శరణార్థులకు ఈ ప్రాంతంలో మా మిత్రదేశాలైన ఈజిప్ట్, జోర్డాన్‌లు ఆశ్రయం ఇస్తాయని ఆశిస్తున్నాను. అప్పుడే వారి ఇళ్లను మేము పునర్‌నిర్మించగలం. ఈ విషయంలో ఇప్పటికే అధ్యక్షుడు ఓ స్పష్టతనిచ్చారు. వారిని




తాత్కాలికంగా మాత్రమే గాజా నుంచి బయటకు తరలిస్తారు. ఆ ప్రదేశం మొత్తం శిథిల భవనాలతో నిండిపోయింది. ప్రస్తుతం ఆ ప్రదేశం మనుషులకు నివాసయోగ్యం కాదు. ఇలాంటి పరిస్థితుల్లో వారిని అక్కడే ఉండాలనడం దారుణం. అదే సమయంలో అమెరికా దళాలు అక్కడికి వెళ్ల కూడదన్న దానికి ట్రంప్ కట్టుబడి లేరు. గాజా పునర్నిర్మాణంలో అమెరికా భాగం కావాలని బలంగా కోరుకుంటున్నారు. ఈ ప్రాంతంలో స్థిరత్వాన్ని కొనసాగించాలనుకొంటున్నారు. అలాగని అమెరికా ప్రజల సొమ్మును ఇక్కడ పెట్టుబడిగా పెడతారని అర్థం కాదు. ట్రంప్ ఈ ప్రపంచంలోనే అత్యుత్తమ డీల్ మేకర్. ఈ ప్రాంతంలోని మా భాగస్వాములతో ఆయన ఓ ఒప్పందం చేసుకొంటారు' అని ఆమె వెల్లడించారు. బందీలు మొత్తాన్ని విడిపించడానికి అమెరికా కట్టుబడి ఉందని ఆమె పునరుద్ఘాటించారు. గాజా నియంత్రణను మరోసారి హమాస్ చేతికి వెళ్లనీయమని తేల్చిచెప్పారు. గాజాలో పరిస్థితిపై చర్చించడానికి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మంగళవారం ట్రంప్‌తో భేటీ అయ్యారు. అనంతరం ఇద్దరూ శ్వేతసౌధంలో సంయుక్తంగా విలేకరులతో మాట్లాడారు. గాజాలో ఉన్న దాదాపు 20 లక్షల మంది పాలస్తీనావాసులంతా పశ్చిమాసియాలోని వేరే ఏదైనా ప్రాంతానికి వెళ్లి శాశ్వతంగా స్థిరపడితే గాజా ప్రాంతానికి అమెరికా బాధ్యత తీసుకుని, దాన్ని పునర్నిర్మించాలని భావిస్తున్నట్లు చెప్పారు.

# బిజెపి మైనార్టీ మోర్చ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు నిర్మల సీతారామన్, బండి సంజయ్ చిత్రపటాలకు పాలభిషేకం

- దేశంలోని అన్ని వర్గాలకు మేలు చేసే బడ్జెట్ ...
- 12 లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపు వేతన జీవులకు గొప్ప వరం...
- మైనారిటీ సంక్షేమం కోసం 3350 కోట్లు కేటాయించడం సంతోషకరం...
- బిజెపి మైనార్టీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్..

**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 06:**
కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి మైనార్టీ మోర్చా జిల్లా శాఖ అధ్యక్షులు ఎండి . సమీపర్వెజ్ ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్ తెలంగాణ చౌక్ లో ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు నిర్మల సీతారామన్, బండి సంజయ్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి హాజరైన మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ మాట్లాడుతూకేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా ఉందని, వికసి త్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయన్నారు. రూ. 12లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు గొప్ప శుభవార్త లాంటిదని,



ముఖ్యంగా వేతన జీవులకు గొప్ప వరం లాంటిదన్నారు. అలాగే క్యాన్సర్ వంటి ఇతర తీవ్రమైన వ్యాధులకు సంబంధించిన 36 రకాల మందులను ప్రాథమిక కస్టం డ్యూటీ నుంచి మినహాయించడంతో పాటు ఆరు లైఫ్ సేవింగ్ మెడిసిన్స్ పై కస్టం డ్యూటీ ని ఐదు శాతానికి తగ్గించడం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయడం అందుకు అవసరమైన మందులు చౌకగా ఉంటాయని మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటన చేయడం సంతోషకరమైన విషయమన్నారు. మొత్తం మీద మందుల జాబితాలో 36 రకాల ప్రాణాలు రక్షించే మందులు ఉండడం హెల్త్ సెక్టార్ ప్రజలకు ఊరటనిచ్చే విషయమన్నారు. బడ్జెట్లో రైతుల శ్రేయస్సు అభివృద్ధి కోసం ప్రయోజనం కలిగే కేటాయింపులు జరిగాయన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి మూడు లక్షల నుండి 5 లక్షల వరకు పెంపు, పప్పు ధాన్యాల ఉత్పత్తికి సమృద్ధి పథకం, పండ్లు కూరగాయల ఉత్పత్తికి కొత్త పథకం ప్రారంభం చేయడం , పీఎం దన్ ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించడం లాంటివి రైతాంగానికి ఎంతో తోడ్పాటు లభించేలా ఉన్నాయన్నారు. మొత్తం మీద బడ్జెట్ కేటాయింపులు అన్ని వర్గాలను పేద మధ్యతరగతి ప్రజలను సంతృప్తిపరిచే విధంగా ఉన్నాయని, అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించే, ముఖ్యంగా మైనారిటీ సంక్షేమం అభివృద్ధి కోసం 3350 కోట్లు కేటాయించడం సంతోషకరమని, చారిత్రకమైన బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ , ప్రధాని మోదీకి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బలబీర్ సింగ్, పార్లమెంట్ ఇంచార్జ్ మహమ్మద్ బషీరుద్దీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ తాజుద్దీన్, మొహమ్మద్ సిద్ధిక్, జిల్లా ప్రధాన కార్యదర్శులు సయ్యద్ సైజాద్, మొహమ్మద్ సమీ, సాబీర్,ఫసి, సైద్, బిజెపి రూరల్ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అఫ్రోజ్, రవీందర్ పాల్ సింగ్, రాజ్ పాల్ సింగ్, ఇందర్ జిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు..

# పెళ్లి వేడుకకు వేదికగా రాష్ట్రపతి భవన్

- సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ పూనమ్ గుప్తా వివాహం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి6( వెలుతురు):**
ఎప్పుడూ లేనివిధంగా..తొలిసారిగా రాష్ట్రపతి భవన్ పెళ్లి వేదిక కాబోతోంది. ఈ పెళ్లి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదంతో జరుగబోతోంది. మధ్యప్రదేశ్‌కు చెందిన సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ పూనమ్ గుప్తా వివాహం రాష్ట్రపతి భవన్‌లో జరగనుంది. అందుకు ఈనెల 12న ముహూర్తం కుదిరింది. ద్రౌపది ముర్ము ప్రత్యేకంగా ఈ అవకాశం ఇవ్వడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి. పూనమ్ గుప్తాకు జమ్ముకశ్మీర్‌లో సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్‌గా పనిచేస్తున్న అవ్నీష్ కుమార్‌తో వివాహం ఖరారైంది. ఫిబ్రవరి 12న వీరి వివాహం జరగనుంది. పెళ్లి ఆహ్వానం అందించే సమయంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వారి వివాహం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో వివాహం చేసుకోవాలని సూచించారట. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ వివాహాన్ని రాష్ట్రపతి భవన్‌లోని మదర్ థెరిస్సా క్రౌన్ కాంప్లెక్స్‌లో నిర్వహించుకోవాలని సూచించారు. ఈ అరుదైన అవకాశాన్ని పూనమ్ గుప్తా, అవ్నీష్ కుమార్, వారి కుటుంబ




సభ్యులు సంతోషంగా అంగీకరించారు. దీనితో దేశ చరిత్రలో మొదటి సారి రాష్ట్రపతి భవన్‌లో మోగనున్న పెళ్లి భాజా మోగనుంది.పూనమ్ గుప్తా ప్రస్తుతం రాష్ట్రపతి భవన్ భద్రత విభాగంలో పీఎస్ఓ హోదాలో పని చేస్తున్నారు. తన విధుల్లో అత్యంత క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేస్తున్న పూనమ్ గుప్తాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పలుమార్లు ప్రశంసించారు. గణతంత్ర దినోత్సవంలో సీఆర్పీఎఫ్ మహిళా దళానికి సారథ్యం వహించిన పూనమ్ గుప్తా రాష్ట్రపతి దృష్టిలో మరింత మంచి స్థానం సంపాదించారు. పూనమ్ గుప్తా విద్య, కెరీర్ ప్రయాణం చూస్తే.. ఆమె చిన్నతనం నుంచే ధైర్యవంతురాలు. నవోదయ విద్యాలయంలో చదివిన పూనమ్ గుప్తా గణితంలో గ్రాడ్యుయేషన్, ఆంగ్ల సాహిత్యంలో మాస్టర్స్ డిగ్రీ చేశారు. గ్వాలియర్‌లోని శివాజీ విశ్వవిద్యాలయంలో బీఈడీ పూర్తి చేశారు. 2018లో యూపీఎస్సీ సీఏపీఎఫ్ పరీక్షల్లో 81వ ర్యాంక్ సాధించి అసిస్టెంట్ కమాండెంట్‌గా చేరారు. మొత్తానికి రాష్ట్రపతి భవన్‌లో పెళ్లి చేసుకునే అరుదైన అవకాశం ఇప్పటి వరకు ఎవరికి కలగలేదు. ఇది పూనమ్ గుప్తా సేవల పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉన్న కృతజ్ఞతను స్పష్టంగా చూపిస్తోంది. ఈ వివాహం రాష్ట్రపతి భవన్‌కు మరింత ప్రత్యేకతను తీసుకరానుంది.

# ఇమ్మిగ్రేషన్ చట్టాలను అమలు చేస్తున్నాం

- వలసదారులను పంపివేతపై అమెరికా వివరణ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి6( వెలుతురు):**
తమదేశంలో అక్రమంగా ఉంటున్న భారత వలసదారులను వెనక్కి పంపడంపై అమెరికా స్పందించింది. తమ దేశం, ప్రజల భద్రత కోసం ఇమ్మిగ్రేషన్ చట్టాలను అమలు చేయడం అత్యంత ఆవశ్యకమని, అది తమ విధానమని పేర్కొంది. ఆ విమాన ప్రయాణం గురించి ఇంతకుమించి ఏం చెప్పలేమని వ్యాఖ్యానించింది. ఈ మేరకు భారత్‌లోని యూఎస్ దౌత్యకార్యాలయ ప్రతినిధి మాట్లాడారు. భారత్‌కు చెందిన 104 మంది అక్రమ వలసదారులతో అమెరికా నుంచి బయలుదేరిన సైనిక విమానం బుధవారం అమృత్‌సర్‌కు చేరుకున్న సంగతి తెలిసిందే. నిన్న మధ్యాహ్నం శ్రీ గురు రాందాస్ జీ అంతర్జాతీయ విమానాశ్రయంలో సీ-17 గ్లోబ్‌మాస్టర్ విమానం దిగింది. ఇందులో హరియాణా, గుజరాత్, పంజాబ్, మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్.. తదితర రాష్ట్రాలకు చెందినవారు ఉన్నారు. ఈ తరలింపు వేళ వలసదారులతో అమానవీయంగా ప్రవర్తించారని విపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. ఈ తరుణంలో విదేశాంగమంత్రి జై శంకర్ పార్లమెంట్‌లో ప్రకటన చేశారు. తరలింపు పక్రియ కొత్తదేమీ కాదని అన్నారు. 'అమెరికాలో ఏళ్ల నుంచి అక్రమ వలసదారుల తరలింపు పక్రియ జరుగుతూనే ఉంది. ఇది ఏ ఒక్క దేశానికి సంబంధించిన విధానం కాదు. అన్నిదేశాల అక్రమ వలసదారులను అమెరికా వెనక్కి పంపిస్తోంది. 2012లో ఈ సంఖ్య 530గా ఉండగా.. 2019లో 2వేలకు పైగా ఉంది. అక్రమ వలసలను అరికట్టేందుకు కఠినంగా వ్యవహరించాలి. తమ దేశస్థులు విదేశాల్లో చట్టవిరుద్ధంగా ఉంటే వారిని స్వదేశాలకు రప్పించడం ఆయా దేశాల బాధ్యత' అని జైశంకర్ స్పష్టం చేశారు.




# ఫైళ్ల క్లీయరెన్స్‌లో మంత్రి ఫరూఖ్ ఫస్ట్

- ఆరోస్థానంలో సిఎం చంద్రబాబు
- పదోస్థానంలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

**అమరావతి,ఫిబ్రవరి6( వెలుతురు):**
డిసెంబరు వరకు దస్త్రాల క్లియరెన్స్‌లో మంత్రుల పనితీరును ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రివర్గ సమావేశంలో వెల్లడించారు. తాను 6వ స్థానంలో ఉన్నట్టు సీఎం చెప్పారు. దస్త్రాలు వేగంగా క్లియర్ చేయాలని మంత్రులకు సూచించారు. దస్త్రాల క్లియరెన్స్‌లో మొదటి స్థానంలో ఎన్ఎండీ ఫరూఖ్ నిలిచారు. రెండో స్థానంలో కందుల దుర్గేశ్, మూడో స్థానంలో కొండపల్లి శ్రీనివాస్, నాలుగో స్థానంలో నాదెండ్ల మనోహర్, ఐదో స్థానంలో డోలా బాలవీరాంజనేయస్వామి, ఆరోస్థానంలో సీఎం చంద్రబాబు, ఏడో స్థానంలో సత్యకుమార్, ఎనిమిదో స్థానంలో నారా లోకేశ్, తొమ్మిదో స్థానంలో బీసీ జనార్ధన్‌రెడ్డి, పదో స్థానంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పదకొండో స్థానంలో సవిత, 12వ స్థానంలో కొల్లు రవీంద్ర 13 వస్థానంలో గొట్టిపాటి రవికుమార్, 14వ స్థానంలో నారాయణ, 15వ స్థానంలో టీజీ భరత్, 16వ స్థానంలో ఆనం రామనారాయణరెడ్డి, 17వ స్థానంలో అచ్చెన్నాయుడు, 18వ స్థానంలో రాంప్రసాద్‌రెడ్డి, 19వ స్థానంలో గుమ్మడి సంధ్యారాణి కొనసాగుతున్నారు. 20వ స్థానంలో వంగలపూడి అనిత, 21వ స్థానంలో అనగాని సత్యప్రసాద్, 22వ స్థానంలో నిమ్మల రామానాయుడు, 23వ స్థానంలో కొలుసు పార్థసారథి, 24వ స్థానంలో పయ్యావుల కేశవ్, చివరి స్థానంలో వాసంశెట్టి సుభాష్ ఉన్నారు.




# ఫిబ్రవరి 6న తెలుగు సినిమా దినోత్సవం

## ఏటా పండుగలా నిర్వహించాలని ఛాంబర్ నిర్ణయం

తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 6వ తేదీని తెలుగు సినిమా దినోత్సవంగా సెలబ్రేట్ చేయాలని, అలాగే ఛాంబర్ తరపున ఉత్తమ ప్రదర్శన కనబరిచిన చిత్రాలు, నటీనటులకు అవార్డులు, పద్మ ఇంకా ఇతర అవార్డులు పొందిన వారందరినీ సన్మానించాలనేలా కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. 'భక్త ప్రహ్లాద' విడుదలైన ఫిబ్రవరి 6ను తెలుగు సినిమా పుట్టిన రోజుగా ఇకపై గ్రాండ్‌గా సెలబ్రేట్ చేయనున్నట్లుగా తెలుపుతూ.. ఆ రోజున ప్రతి నటీనటుడి ఇంటిపైన, అలాగే రాష్ట్రంలోని థియేటర్లపైనా జెండా ఎగురవేయాలని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ పేర్కొంది. ఈ మేరకు తెలుగు సినిమా పుట్టినరోజుకు సంబంధించిన జెండా రూపకల్పన బాధ్యతను సీనియర్ సినీ రచయిత పరిచూరి గోపాలకృష్ణకు అప్పగించినట్లు ఫిల్మ్ ఛాంబర్ తెలిపింది. గురువారం తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రముఖులు పాల్గొని.. ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలిపారు. ఈ ఏడాది సింపుల్‌గా ప్రారంభించి, ప్రతి ఏడాది ఘనంగా చేయదలిచాము. తెలుగు సినిమా పుట్టుకను రాబోయే తరాలకు కూడా గుర్తుండేలా చేయాలన్నదే మా ప్రయత్నం. తెలుగు సినిమా చరిత్ర రాబోయే తరాలకు తెలియాలనే తెలుగు సినిమా దినోత్సవం జరపుతున్నాము. వచ్చే ఏడాది నుంచి గ్రాండ్‌గా సెలెబ్రేట్ చేయటంతో పాటు.. ఆ ఏడాది ప్రతిభావంతులకు, పద్మ అవార్డ్ గ్రహీతలను సన్మానించే



పరిశీలన చేస్తున్నాము. గద్దర్ అవార్డ్స్‌పై తెలంగాణ ప్రభుత్వం ప్రొ యాక్టివ్‌గా ఉంది. సినిమా ఇండస్ట్రీ గురించి, వ్యక్తుల గురించి తక్కువ చేసి మాట్లాడే వారిని ఎప్పటికప్పుడు ఛాంబర్ కట్టడి చేస్తూనే ఉంది. వివాదాస్పద కామెంట్స్ చేసే వారు తామెంటో కూడా చూసుకోవాలని సూచించారు. 'భక్త ప్రహ్లాద' విడుదలైన ఫిబ్రవరి 6 తెలుగు సినిమా పుట్టిన రోజు. తమిళ వాళ్లు మాది అని చెప్పుకునే 'కాళిదాసు' మన తెలుగు సినిమానే. హిందీ తొలి సినిమా 'ఆలం ఆరా', తెలుగు వారి 'భక్త ప్రహ్లాద', తమిళ వారి 'కాళిదాసు' ఇలా అన్నీ సినిమాల్లో ఎల్ వి ప్రసాద్ యాక్ట్ చేశారు. ఎన్టీఆర్, ఏఎన్నార్ ఇండస్ట్రీకి రెండు కళ్లలా తెలుగు సినిమా పరిశ్రమలో చరిత్ర సృష్టించారు. సినిమా వారంతా గర్వపడే రోజు ఇదని పేర్కొన్నారు. ఫిబ్రవరి 6ను ప్రతి ఏడాది తెలుగు సినిమా దినోత్సవంగా గ్రాండ్‌గా జరపనున్నాం. 1973లో నన్ను అట్లూరి పూర్ణచంద్రరావు పరిచయం చేశారు. వారు సినిమా రిప్రజంటేటివ్‌గా కెరీర్ ప్రారంభించి నిర్మాతగా మారి ఎన్నో గొప్ప సినిమాలు చేశారు. ఎందరో మహానుభావులు అందరికీ వందనాలు అని నటుడు మురళీమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పరుచూరి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అందరూ దయతో ఉండండి

## రష్మిక ఇంట్రెస్టింగ్ పోస్ట్

ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే రష్మిక తాజాగా పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. తన సినిమా విశేషాలు పంచుకునే ఆమె తాజాగా దయగా ఉండండి అంటూ పోస్ట్ పెట్టారు. 'ఈ రోజుల్లో అందరిలో దయ తగ్గిపోతోంది. నేను మాత్రం అందరినీ ఒకేలా చూస్తాను. మీరంతా కూడా అలానే ఉండండి. ఒకరిపై ఒకరు దయతో ఉండండి' అని రాసుకొచ్చారు. తాను ధరించిన టీ షర్ట్ మీద కూడా దయ అనే రాసి ఉంది. దీంతో ఈ పోస్ట్‌పై నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు. తాజాగా రష్మిక, విజయ్ దేవరకొండ జిమ్‌లో కలిసి కనిపించిన వీడియో వైరలైన విషయం తెలిసిందే. అయితే, జిమ్‌లో నుంచి బయటకు వచ్చిన విజయ్ కారులో కూర్చోగా.. రష్మిక కాలికి ఉన్న గాయం కారణంగా ఇబ్బందిపడుతూ కారు ఎక్కారు. ఈ వీడియోపై కొందరు విజయ్‌ను విమర్శిస్తున్నారు. రష్మికకు సాయం చేయొచ్చు కదా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రష్మిక పోస్ట్ వైరల్‌గా మారింది. ఇక సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం రష్మిక నటించిన ఛావా విడుదలకు సిద్ధమైంది. ఛత్రపతి శివాజీ మహరాజ్ కుమారుడు శంభాజీ మహరాజ్ జీవితాధారంగా రూపొందుతున్న చిత్రమే 'ఛావా'. శంభాజీ మహరాజ్‌గా విక్కీ కౌశల్, ఆయన భార్య పాత్రలో రష్మిక నటించారు. ఫిబ్రవరి 14న సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. దీనితో పాటు సల్మాన్ ఖాన్ సరసన 'సికందర్'లో నటిస్తున్నారు. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో ఇది రానుంది. అలాగే వీటితో పాటు 'థామ', 'కుబేర', 'ది గర్ల్‌ఫ్రెండ్', 'రెయిన్ బో' చిత్రాలతోనూ రష్మిక బిజీగా ఉన్నారు.



# సాయిపల్లవి న్యాయం చేయగలదనే నమ్మకం

## అందుకే తండేల్‌లో ఆమెను ఎంపిక చేశా: అల్లు అరవింద్





నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా చందూ మొండేటి తెరకెక్కిస్తున్న చిత్రం 'తండేల్' ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే రిలీజైన ట్రైలర్ కు మంచి స్పందన లభిస్తోంది. దేవి శ్రీ ప్రసాద్ స్వరపరిచిన 'బుజ్జి తల్లి, శివ శక్తి, హైలెస్సో హైలెస్సా' పాటలు మ్యూజిక్ చార్టులలో టాప్ ప్లేస్‌లో, అలాగే యూట్యూబ్‌లో ట్రెండింగ్‌లో నిలిచాయి. ఈ నేపథ్యంలో నిర్మాత అల్లు అరవింద్ హీరోయిన్ సాయి పల్లవి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో అల్లు అరవింద్ మాట్లాడుతూ..'ఈ చిత్రంలో సాయి పల్లవి ఎంపిక నా నిర్ణయమే. ఇది కమర్షియల్ నిర్ణయమని చెప్పాలి. ఈ పాత్ర కోసం నేను ముంబయి వెళ్లి ఎవరినీ తీసుకురాలేదు. ముంబయి నుంచి వచ్చిన వైట్ స్కిన్ అమ్మాయిలు ఈ పాత్రకు జీవం తీసుకు రాలేరనిపించింది. ఇది ఎన్నో భావోద్వేగాలతో కూడిన పాత్ర. ప్రేక్షకులకు చిరకాలం గుర్తుండిపోతుంది. ఇలాంటి గొప్ప పాత్రను నిజాయతీగా చేయాలి. సాయిపల్లవి అయితే వందశాతం న్యాయం చేయగలదని నాకు అనిపించింది. ఆమె అసాధారణమైన నటి. అందుకే ఆమెను ఎంపిక చేశాం. మేము అనుకున్నట్లుగానే సాయిపల్లవి వందశాతం న్యాయం చేసింది' అన్నారు. ఇటీవల సాయిపల్లవికి విశ్రాంతి కావాలని వైద్యులు సూచించారు. ఆమె అనారోగ్యానికి గురయ్యారని దర్శకుడు చందు మొండేటి ముంబయిలో జరిగిన 'తండేల్' ట్రైలర్ విడుదల కార్యక్రమంలో చెప్పాడు. అందుకే ఆమె ఈవెంట్‌కి హాజరు కాలేకపోయారని తెలిపారు. ఆయన మాట్లాడుతూ 'సాయిపల్లవి కొన్ని రోజుల నుంచి జ్వరం, జలుబుతో బాధ పడుతున్నారు. అయినా సినిమాకు సంబంధించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దీంతో ఆమె మరింత నీరసించారు. వైద్యులు ఆమెకు కనీసం రెండు రోజులు బెడ్ రెస్ట్ అవసరమని సూచించారు. అందుకే ఆమె ముంబయి వేదికగా జరిగిన ట్రైలర్ విడుదల కార్యక్రమంలో పాల్గొనలేకపోయారు' అని అన్నారు. కాగా, ఇప్పుడు ఆమె పూర్తిగా కోలుకొని తండేల్ ప్రమోషన్స్ లో జోరుగా పాల్గొంటున్నారు.



# లవ్‌యాపా అంటూ వస్తోన్న ఖుషీ కపూర్

'లవ్‌యాపా' అంటూ యూత్‌ఫుల్ లవ్‌స్టోరీతో పలకరించనున్నారు ఖుషీ కపూర్. ఆమె ప్రధానపాత్రలో నటించిన ఈ చిత్రం ఫిబ్రవరి 7న విడుదల కానుంది. తాజాగా ఈ చిత్రబృందానికి విషెస్ చెప్పిన జాన్వీకపూర్ తన చెల్లి ఖుషీని చూస్తుంటే గర్వంగా ఉందన్నారు. 'ఎంత కష్టమైనప్పటికీ నీకు నచ్చిన దాన్ని చాలా నిజాయితీగా, శ్రద్ధగా చేస్తున్నందుకు నిన్ను చూస్తుంటే ఎంతో గర్వంగా ఉంది ఖుషీ. వినోదం, హాస్యంతో పాటు ఎమోషనల్ సన్నివేశాలతో కూడిన ఈ రొమాంటిక్ కామెడీ చిత్రం 7 నుంచి అన్ని థియేటర్‌లలో సందడి చేస్తుంది. నేను ఈ సినిమా చూసి కచ్చితంగా భావోద్వేగానికి గురవుతాను. ఎందుకంటే ఎమోషనల్ సీన్స్‌లలో నా ఖుషీ ఏడవడం బిగ్‌స్క్రీన్‌పై చూసినప్పుడు తట్టుకోలేను' అని రాసుకొచ్చారు. 'లవ్‌యాపా' స్పెషల్ టీ షర్ట్ వేసుకున్న జాన్వీ.. తన సినిమాల విడుదల తేదీలలో ఖుషీని కూడా తన ఫొటో ఉన్న టీ షర్ట్ ధరించాలని కోరారు. 2023లో 'ది ఆర్చీస్'తో హీరోయిన్‌గా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చారు ఖుషీ కపూర్ . ఆ చిత్రంతో ప్రశంసలు అందుకున్నారు. ఇప్పుడు 'లవ్‌యాపా' అంటూ పలకరించేందుకు సిద్ధమయ్యారు. ప్రదీప్ రంగనాథన్ స్వీయ దర్శకత్వంలో తమిళంలో సూపర్‌హిట్ అందుకున్న చిత్రం 'లవ్ టుడే' . నేటితరం యువతీ యువకుల ప్రేమకథతో దీనిని రూపొందించారు. ఇప్పుడిదే చిత్రానికి రీమేక్‌గా 'లవ్‌యాపా' సిద్ధమైంది. అద్వైత్ చందన్ దర్శకత్వం వహించారు. ప్రదీప్ రంగనాథన్ నిర్మాతగా వ్యవహరించారు.




# బలగం వేణు..ఎల్లమ్మకు సర్వం సిద్ధం

బలగం సినిమాతో దర్శకుడిగా మారి తొలి ప్రయత్నంలోనే సూపర్ హిట్ కొట్టి బలగం వేణుగా గుర్తింపు తెచ్చుకున్నాడు. 2023 లో విడుదలైన ఈ సినిమా ప్రశంసలతో పాటు కాసుల వర్షం కురిపించింది . వేణు ఈ చిత్రానికి గాను జాతీయ అవార్డు సైతం అందుకున్నాడు. ఇదిలా ఉండగా ఈ సినిమా రిలీజ్ అయి చాలా కాలం అవుతున్నా కూడా మరో సినిమాను పట్టాలెక్కించలేదు ఈ దర్శకుడు. బలగం సినిమాను నిర్మించిన దిల్ రాజు బ్యానర్ లోనే తన రెండవ సినిమా చేయాల్సి ఉంది.అయితే ఈ కథ అందరి చుట్టూ తిరిగ్గి ÷నైల్ గా యంగ్ హీరో నితిన్ దగ్గరకు వచ్చి చేరింది. పలు మార్పులతో మొత్తానికి ఈ సినిమా అక్కడ ఓకే అయింది. ఈ కథకు నిర్మాత దిల్ రాజు ఇప్పటికే యల్లమ్మ అనే టైటిల్ ను రిజిస్టర్ చేసి ఉంచారు. ప్రస్తుతం నితిన్ చేస్తున్నరాబిన్ హుడ్, తమ్ముడు సినిమాలు చివరి దశ షూట్ లో ఉన్నాయి. ఇక ఇప్పుడు వేణు దర్శకత్వంలో ఎల్లమ్మ సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్లేందుకు రెడీ అవుతున్నాడు నితిన్. కాగా ఈ సినిమాను ఫిబ్రవరి ఎండింగ్ లేదా మార్చ్ లో ముహూర్తం పూజ ఉండనుందట. ఏప్రిల్ లేదా మే నుండి షూటింగ్ మొదలు కానుంది. నితిన్ ను సరికొత్తగా చూపించేందుకు కొత్త మెకోవర్ ట్రై చేస్తున్నాడు దర్శకుడు వేణు యెల్దండి. దాదాపు రెండేళ్లుగా ఈ కథ మీద కసరత్తులు చేస్తున్న వేణు ఈ సినిమాతో నితిన్ కు ఎంత పెద్ద హిట్ ఇస్తాడో చూడాలి.

# మాలీవుడ్‌లోనూ ఒత్తిడి షరా మామూలే

## మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్



ఈ మధ్యకాలంలో స్టార్ హీరోలు టాలీవుడ్ సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి మంచి గుర్తింపు సంపాదించు కుంటున్నారు. ఇందులో మలయళ స్టార్ హీరో పృధ్వీరాజ్ సుకుమారన్ ఒకరు. 'సలార్' మూవీలో ప్రభాస్‌తో సమానంగా నటించి తెలుగులో తిరుగులేని పాపులారిటి దక్కించుకున్నాడు. తాజాగా స్వీయ దర్శకత్వంలో 'లూసిఫర్2: ఎంపురాన్' మూవీలో నటిస్తున్నాడు పృధ్వీరాజ్. ఇందులో మోహన్‌లాల్ కథానాయకుడిగా నటించాడు. ఈ చిత్రం మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ సినిమా కోసం ప్రమోషన్ భారీగానే చెస్తున్నారు మూవీ టీం. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గోన్న పృధ్వీరాజ్ సుకుమారన్ మలయాళ ఇండస్ట్రీలో ఒత్తిడి గురించి వైరల్ కామెంట్స్ చేశాడు.. చాలా వరకు మిగతా ఇండస్ట్రీలలో ఉన్నంతగా ఓతిడి మాలీవుడ్ లో ఉండదు అంటారు నిజమా? అని ప్రశ్నించడంతో పృధ్వీరాజ్ స్పందిస్తూ.. ' మిగతా ఇండస్ట్రీల లాగే మలయాళంలో కూడా సినిమాకి లాభాలు రావడానికి చాలా ఒత్తిడి ఉంటుంది. అంత ఒత్తిడిలో కూడా మాలీవుడ్ గొప్ప సినిమాలు అందిస్తోంది. కానీ మంచి కథలు కాకపోతే ఫ్లాప్ అవ్వడం కాయం అని ప్రేక్షకులు ఇప్పటికే ఎన్నోసార్లు నిరూపించారు. ఈ విషయంలో వాళ్లకు కృతజ్ఞతలు చెప్పాలి. ఎందుకంటే ఈ కారణంగా గత కొంత కాలంగా నటీనటులు ఎవరు? దర్శకుడు ఎవరు? అనే దానితో సంబంధం లేకుండా మంచి సినిమాలు భారీ కలెక్షన్లను సొంతం చేసుకుంటున్నాయి. మేము విజయం సాధించాం అనడానికి ఇదే నిదర్శనం. కథ బాగుంటే హీరో ఎవరనేదానితో సంబంధం లేకుండా మూవీ హిట్ అవుతాయి. అందుకే మంచి కథను ఎంచుకుంటే ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకంతో ఉన్నాం. మన పనికి మనం కట్టుబడి ఉంటే తర్వాత ఫలితాన్ని ప్రేక్షకులే అందిస్తారు' అని పృధ్వీరాజ్ సుకుమారన్ తెలిపాడు.

# మస్తాన్ సాయిని కస్టడీకి ఇవ్వాలని కోరిన నార్సింగి పోలీసులు

- డ్రగ్ వినియోగం కూపీలాగే ప్రయత్నాలు



**హైదరాబాద్,ఫిబ్రవరి6( వెలుతురు):**
మస్తాన్ సాయి కేసులో పోలీసులు దర్యాప్తులో వేగం పెంచారు. దీనిలో భాగంగా మస్తాన్ సాయిని కస్టడీకి ఇవ్వాలని నార్సింగ్ పోలీసులు కోరారు. ఇందులో లోతైన దర్యాప్తు చేయాలని భావిస్తున్న పోలీసులు.. వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోర్టును ఆశ్రయించారు. ఇప్పటికే మస్తాన్ సాయి హార్డ్ డిస్క్‌లో వందలాది వీడియోస్‌ను గుర్తించిన పోలీసులు.. మొబైల్‌ను సీజ్ చేశారు. మస్తాన్ సాయి స్నేహితుడు కాజాను అరెస్ట్ చేసి 41 నోటీసులు జారీ చేశారు. డ్రగ్స్ టెస్ట్‌లోనూ మస్తాన్ సాయికి పాజిటివ్ రిపోర్ట్ వచ్చింది. మస్తాన్ సాయి మొబైల్‌లో వేలాదిమంది అమ్మాయిల కాంటాక్ట్ లిస్ట్ ఉన్నట్లు తెలుస్తోంది. డ్రగ్స్ ఎక్కడి నుంచి కొనుగోలు చేస్తున్నారని ఆరా పోలీసులు ఆరా తీయనున్నారు. నగ్న వీడియోలు, డ్రగ్స్ వ్యవహారంపై నార్సింగి పోలీసులు విచారణ చేస్తున్నారు. కాగా.. మస్తాన్ సాయి కొంతమంది యువతులను ట్రాప్ చేసి నగ్న వీడియోలు చిత్రీకరించి బ్లాక్‌మెయిల్ పాల్పడ్డాడని అభియోగాలు, ఆరోపణలపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు పోలీసులు. మరోవైపు మస్తాన్ సాయి డ్రగ్స్ వ్యవహారం కూడా బయటపడింది. వీకెండ్స్‌లో తన ఫ్లాట్‌లో డ్రగ్స్ పార్టీలు చేసేవాడని.. దీనికి సంబంధించిన వీడియోలను కూడా పోలీసులు సేకరించారు. డ్రగ్స్, నగ్న వీడియోలకు సంబంధించి పూర్తి స్థాయిలో నార్సింగ్ పోలీసులు విచారణ జరిపే అవకాశం ఉంది. లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసిన పోలీసులు.. మస్తాన్ సాయిని అరెస్ట్ చేసి జ్యూడిషియల్ రిమాండ్‌కు కూడా తరలించారు. అయితే జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించే క్రమంలో మస్తాన్ సాయికి కాజా అనే యువకుడికి డ్రగ్ టెస్ట్ చేయడంతో ఇద్దరికీ పాజిటివ్ వచ్చింది. ఈ క్రమంలో డ్రగ్ కోణాలపై కూడా పూర్తిస్థాయిలో దర్యాప్తు జరపాలని పోలీసులు భావిస్తున్నారు. మస్తాన్ సాయి హార్డ్ డిస్క్, మొబైల్‌ను సీజ్ చేసిన పోలీసులు... వాటిని ఎఫ్ఎస్ఎల్‌కు పంపించారు. వచ్చే వారంలో ఎఫ్ఎస్-ఎల్ రిపోర్టు వచ్చే అవకాశం ఉంది. ఈ రిపోర్టుపై, వారంతరాల్లో డ్రగ్స్ పార్టీలపై మస్తాన్‌ను కస్టడీలోకి తీసుకుని విచారణ జరిపే అవకాశం ఉంది. నార్సింగ్ పోలీసులు వారం రోజుల పాటు కస్టడీకి కోరినప్పటికీ కోర్టు ఎన్నిరోజుల పాటు కస్టడీకి అనుమతిస్తుంది అనేది మరికాసేపట్లో తెలియనుంది.

# వేసవిలో 24 గంటల సరఫరాకు అధికారులు చర్యలు

- తుక్కుగూడ విద్యుత్ ఎడీఈ శంకర్

**హైదరాబాద్,ఫిబ్రవరి6( వెలుతురు):**
వేసవి సీజన్‌లో ప్రజలకు 24 గంటలు నిరంతరంగా నాణ్యమైన కరెంటు సరఫరా చేసేందుకు ముందుస్తుగా పకడ్బందీ, ప్రణాళికాబద్ధంగా చర్యలకు సన్నద్ధమవుతున్నామని తుక్కుగూడ విద్యుత్ ఎడీఈ శంకర్ అన్నారు. ఒక్క క్షణం పాటు విద్యుత్ పంపిణీ లోపాలు, అంతరాయం లేకుండా వినియోగదారులకు అందించడమే లక్ష్యంగా తమ సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇతర సీజన్ల కంటే వేసవిలో ఒక్కసారిగా వాతావరణం మార్పు, ఎండల తీవ్రత పెరగడం, సుమారు 30 శాతం కరెంట్ అధికంగా ప్రజలు వినియోగిస్తారన్నారు. ఇళ్లు, ఆఫీసుల్లో ఫ్యాన్లు, కూలర్లు, ఏసీల ఇతరత్రా వాడకం తీవ్రత పెరుగుతోందన్నారు. వేసవి సీజన్‌లో కరెంట్ పంపిణీకి సంబంధించి ఎలాంటి డోకా ఉండదని తెలిపారు. ఈ దిశగా కరెంట్ డిమాండుకు తగ్గట్టుగా విద్యుత్ పంపిణీ సామర్థ్యాన్ని పెంచేందుకు తన పరిధిలో చర్యలు చేపట్టామన్నారు. తుక్కుగూడ సెక్షన్లలో కరెంట్ తాకిడి తీవ్రతను తట్టుకునేందుకు అదనంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఆయా చోట్ల బిగిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈ మేరకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించగా మంజూరు లభించిందని పేర్కొన్నారు. ప్రాంతాలను గుర్తించామని, త్వరలో వీటిని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వేసవికాలం ముగిసే వరకూ 24 గంటల పాటు తమ సిబ్బంది విధులు నిర్వహిస్తారని పేర్కొన్నారు. సమస్యాత్మక బస్తీలు, కాలనీల్లో కరెంట్ సమస్యల గురించి ఫిర్యాదులు రాగానే సిబ్బంది అక్కడకు వెళ్లి మరమ్మతుల ద్వారా కరెంట్ సరఫరాను పునరుద్ధరిస్తున్నామన్నారు. ఏ వేళలో అయినా కరెంట్ లోపాలు, సమస్యలు వస్తే కందుకూరు, మహేశ్వరం, తుక్కు గూడ, జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని వారు మామిడిపల్లి, మల్లాపూర్, బాలాపూర్, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్‌కు ఫిర్యాదులు చేయవచ్చన్నారు. అంతేకాకుండా కరెంట్ డిమాండు దృష్టిలో పెట్టుకుని అత్యవసర వేళలో ప్రజల సౌకర్యార్థం సంచార ట్రాన్స్‌ఫార్మర్లను అందుబాటులో ఉంచుతామని ఏడీఈ శంకర్ వివరించారు. ఎక్కడైన కరెంట్ సమస్యలు వస్తే వెంటనే 9490153575 ఫోన్ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# ఆర్జే శేఖర్‌బాషాపై మరో కేసు నమోదు


**హైదరాబాద్,ఫిబ్రవరి6( వెలుతురు):**



లావణ్య ఇచ్చిన ఫిర్యాదుతో మస్తాన్ సాయి అరెస్ట్ అయి జ్యూడిషియల్ రిమాండ్‌కు వెళ్లారు. అలాగే బిగ్ బాస్ ఫేమ్,ఆర్జే శేఖర్ భాషాపై కూడా లావణ్య ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా.. శేఖర్ బాషాపై నార్సింగి పోలీస్‌స్టేషన్‌లో మరో కేసు నమోదు అయ్యింది. శేఖర్ బాషాపై కొరియోగ్రాఫర్ షష్టి వర్మ ఫిర్యాదు చేశారు. కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై షష్టి వర్మ గతంలో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. జానీ మాస్టర్ కేసులో విచారణ జరుగుతుండగా తన వ్యక్తిగత కాల్ రికార్డు లీక్ చేశాడని షష్టి వర్మ ఫిర్యాదులో పేర్కొంది. తన పరువుకు భంగం వాటిల్లేలా, కొన్ని యూట్యూబ్ ఛానెల్స్‌లో మాట్లాడుతున్నాడని మహిళా కొరియోగ్రాఫర్ క్లంపైట్ చేశారు. ఉద్దేశపూర్వకంగా, దురుద్దేశంతో ప్రైవేటు కాల్ రికార్డ్‌లు లీక్ చేశాడని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. శేఖర్ బాషా వ్యక్తిగత మొబైల్‌తో పాటు, అతనితో ఉన్న ఇతర ఎలక్ట్రానిక్ డివైజెస్‌లు సీజ్ చేయాలని బాధితురాలు కోరింది. దీంతో శేఖర్ బాషాపై బీఎన్ఎస్ యాక్ట్ సెక్షన్ 79 ,67, ఐటీ యాక్ట్ 72 కింద పోలీసులు కేసు నమోదు చేశారు. మరోవైపు శేఖర్ బాషాపై లావణ్య ఫిర్యాదు చేయడంతో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు పోలీసులు. లావణ్యను ఉద్దేశపూర్వకంగానే డ్రగ్స్ కేసులో ఇరికించాలని ఇటు మస్తాన్ సాయి, శేఖర్ బాషా ప్రయత్నం చేశారంటూ ఓ ఆడియో పోలీసులకు ఇవ్వడంతో శేఖర్ బాషాపై కేసు నమోదు అయ్యింది. ఓవైపు డ్రగ్స్ కేసు, నగ్న వీడియోల విచారణ కొనసాగుతున్న సమయంలో ఆ కేసులో శేఖర్ బాషాను నిందితుడిగా చేర్చారు. మరోవైపు షష్టి వర్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆర్జే పేరు ఎఫ్ఐఆర్‌లో చేర్చారు.

# అక్రమిత కాశ్మీర్‌కు హమాస్

## అప్రమత్తం అయిన భారత్ నిఘా



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5( వెలుతురు):**
ఇజ్రాయెల్ దాడుల్లో తీవ్రంగా దెబ్బతిన్న పాలస్తీనా మిలిటెంట్ సంస్థ హమాస్ ఇప్పుడు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో అడుగుపెట్టబోతోందని ప్రచారం జరుగుతోంది. దీంతో భారత నిఘా వర్గాలు ఒక్కసారిగా అప్రమత్తం అయ్యాయి. కశ్మీర్ సంఘీభావ దినం సందర్భంగా బుధవారం పీవోకేలో 'అల్ అక్సా ఫ్లడ్స్' పేరిట ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో హమాస్‌కు చెందిన సీనియర్ నేత ప్రసంగించనున్నట్లు తెలుస్తోంది. ఈ సభను రావల్‌కోట్‌లోని సబీర్ స్టేడియంలో ఏర్పాటుచేశారు. దీనిలో ఉగ్రసంస్థలైన లష్కరే తోయిబా, జైషే మహమ్మద్, సీనియర్ నాయకులు కూడా పాల్గోనున్నారు. ఈ కార్యక్రమంలో హమాస్ ప్రతినిధి ఖలీద్ కద్దామి ప్రసంగించనున్నట్లు కరపత్రాలు, ఇతర మార్గాల్లో ప్రచారం చేస్తున్నారు. అతడు కశ్మీర్‌లో పోరాటాన్ని పాలస్తీనాతో ముడిపెట్టి మాట్లాడొచ్చని ఇంటెలిజెన్స్ వర్గాలు చెబుతున్నాయి. జిహాదీ సంస్థలు తమ వాదనలకు బలం చేకూర్చేలా వాదనలు సృష్టించేందుకు దీనిని వాడుకోవచ్చు. మసూద్ అజర్ సోదరుడు తల్హాసైఫ్, అస్గర్‌ఖాన్, ఇలియాస్ మసూద్ వంటి ఉగ్రవాదులు సభకు హాజరుకావచ్చని చెబుతున్నారు. ఈ సమయంలో భారత హోం మంత్రి అమిత్ షా మంగళవారం జమ్మూకశ్మీర్‌పై హైలెవల్ మీటింగ్‌ను నిర్వహించారు. అక్కడి భద్రతా పరిస్థితులను, కౌంటర్ టెర్రరిజం ఆపరేషన్ల పరిస్థితిని ఆయన పర్యవేక్షించారు. ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడం, సీమాంతర చొరబాట్లను అడ్డుకోవడం వంటి అంశాలపై దృష్టిపెట్టాలని అధికారులకు సూచించారు. కశ్మీర్‌లో వాహన తనిఖీలను కూడా తీవ్రతరం చేయాలని ఆదేశించారు. గతేడాది ఆగస్టులో హమాస్ నేతలతో లష్కరే ఉగ్రవాది సైఫుల్లా ఖలీద్ భేటీ అయ్యాడు. ఖతార్ రాజధాని దోహా దీనికి వేదికైంది. 2018లో సైఫుల్లాను అమెరికా ఉగ్రజాబితాలో చేర్చింది. లష్కరే వ్యవస్థాపకుడు హఫీజ్ సయీద్‌కు అతడు సన్నిహితుడు.

# టెట్ పరీక్షల్లో 83,711 మంది అభ్యర్థులు అర్హత




**హైదరాబాద్,ఫిబ్రవరి6( వెలుతురు):**
రాష్ట్రంలో జనవరి 2 నుంచి జనవరి 20 వరకు 20 సెషన్స్‌లో టెట్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,75,753 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. పరీక్షలకు 2,05,278 మంది హాజరయ్యారు. వీరిలో రెండు పేపర్లు కలిపి 83,711 (40.78 %) మంది అభ్యర్థులు అర్హత సాధించారు. ఇందులో పేపర్-1లో 69,476 మంది అభ్యర్థులకుగాను 41,327 (59.48 %) మంది క్వాలిఫై అయ్యారు. ఇక పేపర్-2లో మ్యాథ్స్ అండ్ సైన్స్‌లో 69,390 మంది పరీక్షకు హాజరుకాగా.. 23,755 (34.24 %) మంది అభ్యర్థులు అర్హత సాధించారు. సోషల్ స్టడీస్ పేపర్‌లో 66,412 మందికిగాను.. 18,629 (28.205 %) మంది అర్హత సాధించారు. మొత్తానికి పేపర్-1, పేపర్-2 రెండూ కలిపి 2,05,278 మంది పరీక్షలకు హాజరుకాగా.. 83,711 మంది ఉత్తీర్ణత సాధించారు. తెలంగాణలో టెట్ పరీక్షలకు సంబంధించిన ఫలితాలతోపాటు ఫైనల్ ఆన్సర్ కీని విద్యాశాఖ విడుదల చేసింది. పేపర్లు, సబ్జెక్టులవారీగా అధికారిక వెబ్‌సైట్‌లో ఆన్సర్ కీని అందుబాటులో ఉంచింది. ఆన్సర్ కీతోపాటు అభ్యర్థుల రెస్పాన్స్ షీట్లు అందుబాటులో ఉన్నాయి. టెట్ పరీక్షలకు సంబంధించిన ప్రిలిమినరీ ఆన్సర్ కీని పాఠశాల విద్యాశాఖ జనవరి 24న విడుదల చేసిన సంగతి తెలిసిందే. అభ్యర్థుల నుంచి జనవరి 25 నుంచి 27న సాయంత్రం 5 గంటల వరకు అభ్యంతరాలు స్వీకరించింది. టెట్ పరీక్షలకు సంబంధించి 150 మార్కులకు పేపర్-1, 150 మార్కులకు పేపర్-2 నిర్వహించారు. ఒక్కో పేపరులో 150 ప్రశ్నలు ఉంటాయి. పేపర్-1లో 5 విభాగాలు ఉంటాయి. ఒక్కో విభాగంలో 30 ప్రశ్నలు- 30 మార్కులు కేటాయించారు. ఇక పేపర్-1లో 4 విభాగాలు ఉంటాయి. వీటిలో మొదటి మూడు విభాగాల్లో 30 ప్రశ్నలు- 30 మార్కులు, నాలుగో విభాగానికి 60 ప్రశ్నలు - 60 మార్కులు కేటాయించారు. పరీక్షల్లో అర్హత మార్కులను ఓసీలకు 90గా, బీసీలకు 75గా, ఎస్సీ-ఎస్టీ-దివ్యాంగులకు 60గా నిర్ణయించారు. తెలంగాణలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్‌సెట్, పీజీ ఇంజినీరింగ్ కోర్సులో ప్రవేశాలకు సంబంధించిన పరీక్ష తేదీలు ఖరారయ్యాయి. త్వరలోనే దరఖాస్తు చేసుకోవడానికి రిజిస్ట్రేషన్ ఫీజు ఇతర వివరాలతో కూడిన వివరణాత్మక నోటిఫికేషన్లను సంబంధిత సెట్ కన్వీనర్లు ప్రకటించనున్నారు. టీజీ ఎప్‌సెట్-2025 ఫిబ్రవరి 20న, పీజీఈసెట్ నోటిఫికేషన్ మార్చి 12న విడుదల కానుంది.

# 12 నుంచి మినీ మేడారం జాతర

- 4 రోజులపాటు జాతర సంబురాలు
- పటిష్ట ఏర్పాటు చేసిన అధికారులు

**హైదరాబాద్,ఫిబ్రవరి6( వెలుతురు):**
ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క, సారలమ్మ మినీ జాతరకు సమయం ఆసన్నమైంది. మహాజాతర ముగిసిన ఏడాదికి అదే మాదిరిగా మినీ మేడారం జాతర జరుగుతున్న సంగతి తెలిసిందే. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం ఈ నెల 12 నుంచి మినీ మేడారం జాతర ప్రారంభం కానుంది.



ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు 4 రోజుల పాటు మినీ మేడార జాతర జరగనుంది. బుధవారం మినీ మేడారం జాతరకు అంకురార్పణ జరిగింది. అంటే జాతర ప్రారంభానికి సరిగ్గా వారం రోజుల ముందు గుడి మెలిగె, మండ మెలిగె పండుగను నిర్వహిస్తుంటారు. ఈ నెల 12న జాతర ప్రారంభం కానుండటంతో పూజారులు బుధవారం గుడి మెలిగె పండుగకు శ్రీకారం చుట్టారు. బుధవారం మేడారంలో గల సమక్క ఆలయంలో సిద్ధబోయిన వంశస్థులు, కన్నెపల్లిలోని సారలమ్మ ఆలయంలో కాక వంశీయులు గుడి మెలిగె పండుగను నిర్వహించారు. ఈ గుడి మెలిగె పండుగలో భాగంగా పూజారులు గుడిని శుద్ధి చేయడంతో పాటు వారి కుటుంబ సభ్యులతో కలిసి డోలు వాయిద్యాలతో అటవీప్రాంతంలోకి వెళ్లి గుట్టగడ్డిని తీసుకువచ్చారు. గడ్డికి పసుపు, కుంకుమలతో పూజలు చేసిన అనంతరం పూజామందిరాన్ని అలంకరించారు. ఈ మండమెలిగె, గుడి మెలిగె పండుగతో మినీ మేడారం జాతర ప్రారంభమైనట్లేనని పూజారులు వెల్లడించారు. ఇప్పటి నుంచి మినీ జాతర ముగిసే వరకు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. పూజలతో పాటు రాత్రివేళల్లో డోలీలతో కొలుపును నిర్వహిస్తారు. అదే విధంగా కొండాయిలో గోవిందరాజులు, నాగులమ్మ జాతరను పురస్కరించుకుని మండమెలిగె పండుగను నిర్వహించారు. అలాగే పూనుగొండ్లలోని పగిడిద్దరాజు ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేడారంలోని మినీ మేడారం జాతరకు రూ.32 కోట్లతో ఏర్పాట్లు చేస్తోంది. నాలుగు రోజులపాటు జరిగే ఈ జాతరకు దాదాపు 20 లక్షల మందికి పైగా భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులను కూడా మోహరించనున్నారు.

# కీలక నిర్ణయాలకు ఏపీ ప్రభుత్వం ఆమోదం




**అమరావతి,ఫిబ్రవరి6( వెలుతురు):**
ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆసక్తి కర నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. ఈఏపి ప్రాజెక్టులు మినహా ఏపి సీఆర్డీఏ చేపట్టే పనులకు టెండ ర్ల పరిమితి పెంపు కోసం నిభందనల సవరణ కోసం కేబినెట్ లో చర్చించారు. నామినేటెడ్ పదవుల్లో బీసీలకు ఇకపై 34 శాతం రిజర్వేషన్‌కు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో బీసీలకు కీలక పదవులు దక్కే అవకాశం ఉంది. మొత్తం 21 అంశాలు ఏజెండాగా ఏపీ కేబినెట్ సమావేశం కొనసాగుతోంది. ఏపీ మంత్రివర్గ భేటీలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. నామినేటెడ్ పోస్టుల్లో బీసీ ఎస్సి ఎస్టీ, మైనారిటీ లకు 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ 2019 లో చేసిన చట్టాన్ని వెనక్కు తీసుకుంటూ నిర్ణయం తీసుకున్నారు. ఇదే సమయంలో ఆ చట్టంలో లోటుపాట్లు సవరించేలా కొత్తం చట్టం తెచ్చే ప్రతిపాదన పై కేబినెట్ లో చర్చించి ఆమోదం తెలిపారు. టిటిడిలో పోటు లో పని చేసే వర్కర్ లను సూపర్ వైజర్ లుగా అప్గ్రేడ్ చేస్తూ కేబినెట్ లో చర్చించారు. వీరిని సీనియ ర్ అసిస్టెంట్ కేడర్ కు పదోన్నతి కల్పించే ప్రతిపాదనకు ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది. స్టాంపు లు రిజిస్ట్రేషన్ల శాఖ లో డాక్యుమెంట్ ల రిజిస్ట్రేషన్ కు డైనమిక్ క్యూ మేనేజ్మెంట్ సిస్టమ్ ప్రవేశ పెట్టే ప్రతిపాదన పై కేబినెట్ చర్చించింది. తిరుపతి జిల్లా లోని చెన్నై - బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ లో భూములు కోల్పోయిన వారికి పరిహారం గా ఎకరానికి 8 లక్షల చొప్పున ఇచ్చేందుకు కేబినెట్ లో ప్రతిపాదించారు. భారత్ లో తయారైన విదేశీ మద్యం , బీర్, ఎఫ్ ఎల్ స్పిరిట్ ల పై అదనపు రిటైల్ ఎక్సైజ్ టాక్స్ సవరణ కు కేబినెట్ లో ఆమోదం తెలిపినట్లు సమాచారం. విశాఖ గాజువాక రెవెన్యూ గ్రామ పరిధిలో వెయ్యి గజాల వరకు అభ్యంతరం లేని భూముల నిర్మాణానికి క్రమబద్ధీకరణకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. గాజువాకను ప్రత్యేకంగా తీసుకుని ఈ ప్రాంతంలో వెయ్యి గజాల వరకు కూడా సవరణ చేయలని నిర్ణయం తీసుకున్నారు. కొంత కాలంగా చర్చగా ఉన్న పట్టాదారు పుస్తకం విషయంలో కూడా చట్టసవరణకు వచ్చిన ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోద ముద్ర వేసింది. ఏపీ నాలెడ్జ్ సొసైటీ, కెపాసిటీ బిల్డింగ్ 2025కు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎమ్ఎస్ఏఈ పాలసీని గతంలోనే రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. ఎస్సీ, ఎస్టీ మహిళా పారిశ్రామికవేత్తలకు సంబంధించి వారికి మరిన్ని ప్రోత్సహకాలు అందించే విధంగా కేబినెట్‌లో కీలక నిర్ణయం తీసుకు న్నారు. పరిశ్రమలను రాష్ట్రానికి రప్పించడంతో పాటు.. రాష్ట్రంలోని మహిళా పారిశ్రామికవేత్త లను ప్రోత్సహించాలని నిర్ణయించారు. మరోవైపు పోలవరం నిర్వాసితులకు పునరావాసం కల్పించే అంశం పైన కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించారు. సంక్షేమ పథకాల అమలు.. ఎమ్మెల్సీ ఎన్నికల తో పాటుగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణ పైన మంత్రివర్గంలో చర్చించినట్లు తెలుస్తోంది.

# తెలంగాణకు గుడ్‌న్యూస్ చెప్పిన కేంద్రం

- రూ. 176.5 కోట్ల విడుదలకు ఆమోదం

**హైదరాబాద్,ఫిబ్రవరి6( వెలుతురు)**
: జాతీయ రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ "రాష్ట్రాలకు ప్రత్యేక ఆర్థిక పెట్టుబడి పథకం "కింద తెలంగాణకు రూ.176.5 కోట్ల విడుదలకు ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద నిర్దేశించిన మైలురాయిని సాధించినందుకు రాష్ట్రాలు ప్రోత్సాహక మొత్తాన్ని పొందేందుకు అర్హులు. తెలంగాణ రాష్ట్రానికి జాతీయ రోడ్డు రవాణా శాఖ అదనపు ప్రోత్సాహక సహాయం అందించింది. తెలంగాణ ఈ పథకం ద్వారా మైల్ స్టోన్ 1లో రూ.51.5 కోట్లు , మైల్ స్టోన్ 2లో రూ.125 కోట్లకు అర్హత పొందింది. అంతే కాకుండా.. మోటార్ వెహికల్ ట్యాక్స్ కన్సెషన్ పథకం కింద తెలంగాణ రూ.50 కోట్లు అర్హత సాధించింది. మైల్ స్టోన్ -2 కింద రాష్ట్ర ప్రభుత్వం 15 సంవత్సరాలు పైబడిన రవాణా వాహనాలను తొలగించేందుకు స్క్రాపింగ్ ప్రణాళికను పంపించింది. ఈ స్క్రాపింగ్ పథకంతో మరో రూ.75 కోట్లు అర్హత సాధించింది. రాష్ట్రంలోని మొత్తం జిల్లాలలో 21 జిల్లాలు ప్రాధాన్యతగా తీసుకుని పని చేయడం ద్వారా తెలంగాణ రూ.31.5 కోట్లు అర్హత పొందింది. ప్రాధాన్యత లేని జిల్లాలకు రూ.20 కోట్లు పొందేందుకు అర్హత పొందింది. ఈ మైలురాయి కింద మొత్తం అర్హత కలిగిన ప్రోత్సాహకం రూ.51.5 కోట్లు. ఈ ఆర్థిక సాయం రాష్ట్రంలో రవాణా రంగం అభివృద్ధికి ఉపయోగపడనుంది. ఇంతలో హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రానికి అనుసంధానించే లింక్ రోడ్డు, జిల్లా కేంద్రం నుంచి రాష్ట్ర రాజధానితో అనుసంధానించే రోడ్లు, ప్రస్తుత రహదారి మౌలిక సదుపాయాల అప్ గ్రేడ్ అనే మూడు విభాగాలుగా వర్గీకరించబడిన పనులను చేపట్టడంలో నియమాలను పాటించాలని మంత్రి అధికారులను కోరారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద రోడ్లకు సంబంధించిన వివరణాత్మక ప్రాజెక్టు నివేదికలను సిద్ధం చేయడానికి కన్సల్టెంట్లను గుర్తించాలని ఆదేశించారు. అధ్వాన్నంగా ఉన్న రోడ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద చేపట్టిన రోడ్ల పురోగతిని సమీక్షించడానికి సీనియర్ ఆర్ అండ్ బీ అధికారులతో సమావేశమైన మంత్రి.. ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com